## షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు



14లో.. జిల్లా అధికారులతో సమీక్షించిన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీషన్ చైర్మన్


# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శనివారం 5, ఏప్రిల్ 2025 | 16 పేజీలు






## రాములోరి కళ్యాణానికి..
# ముస్తాబైన అపర అయోధ్య

### ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు..

ఈ చైత్రశుద్ధ నవమి నాడు అందరూ పరమ పవిత్రమైన దినంగా భావించి సీతరాముల కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా పట్టణాలలో, పల్లెల్లో, వాడ వాడల్లోను కన్నుల పండగగా జరుపుకోవడం ఓ సంప్రదాయం. శ్రీరాముడు తన వనవాస జీవితం ఇక్కడే గడపడమే ఈ పుణ్యక్షేత్రం యొక్క వైశిష్టం. " శ్రీరామ " నామము సకల పాపాలను పొగొడుతుందని సకల శాస్త్రాలు చెబుతున్నాయి. 2లో..



**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** విశ్వంలో చిన్న, పెద్ద తేడాలు లేకుండా భగవంతుడిని నమ్మే ప్రతి ఒక్క భక్తుడికి అత్యంత ముఖ్యమైన పండుగ శ్రీరామనవమి, ఈ పండుగను అత్యంత భక్తిశ్రద్దలతో జరుపుకుంటారు. శ్రీ రాముడు వసంత ఋతువులో చైత్ర శుద్ధ నవమి, పునర్వసు నక్షత్రపు కర్కాటక లగ్నంలో సరిగ్గా అభిజిత్ ముహుర్తంలో త్రేతాయుగంలో జన్మించాడని, పురాణాలు శాస్త్రాలు చెబుతున్నాయి. ఆయన జన్మదినమును ప్రజలు పండుగగా జరుపుకోవడమే శ్రీరామనవమి విశిష్టత. 14సంవత్సరాల అరణ్యవాసం, రావణ సంహారం అనంతరం శ్రీరాముడు సీతాసమేతంగా అయోధ్యలో పట్టాభిషుక్తుడయ్యాడు. ఈ శుభ సంఘటన కూడా చైత్ర శుద్ధ నవమి నాడే జరిగిందని ప్రతీతి. సీతారాముల కళ్యాణం కూడా ఈ రోజునే జరిగిందని పురాణాలు చెబుతున్నాయి.



## మిడ్ మానేరు నిర్వాసితుల కథ..
# ఎన్నటికి తీరని వ్యధ..



2లో..

### ఊరు తేలింది కన్నీరు మిగిలింది..

**బోయినిపల్లి, ప్రభాత వార్త:** మహాభారత కాలంలో శ్రీకృష్ణుడి ద్వారకా నగరం సముద్ర గర్భంలో మునిగిపోయినట్టు.. నేటి కలియుగంలో జననివాసాలు మిడ్ మానేరులో మునిగిపోయాయి. మిడ్ మానేరు నిర్వాసితుల కథ.. ఎన్నటికి తీరని వ్యధలాగా మారింది. నీటిలో మునిగిపోయిన తమ గ్రామాలను, జ్ఞాపకాలను తలుచుకుంటూ రోదిస్తున్నారు ఆ గ్రామస్తులు.. ఉన్న ఊరు కన్నతల్లి లాంటిదని పెద్దలు చెబుతుంటారు. ఏ కష్టం వచ్చినా అయినవారు లేకపోయినా ఉన్న ఊరు అంతో ఇంతో సాయం చేస్తారని.... అందుకే ఉన్న ఊరు కన్నతల్లి లాంటిదని అంటారని పెద్దల మాట..

## ఆరు సంవత్సరాల లోపు పిల్లలను
# అంగన్వాడీల్లో చేర్పించాలి



16లో..

**మహిళలందరికీ వైద్య పరీక్షలు పూర్తి చేయాలి**

**-కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:** ఆరు సంవత్సరాలలోపు పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తల్లిదండ్రులకు సూచించారు.

# ఆగి ఉన్న లారీని ఢీ కొట్టిన కారు

### అక్కడికక్కడే ఇద్దరు యువకులు మృతి

**సుల్తానాబాద్ ప్రభాతవార్త:** ఆగి ఉన్న లారీని అర్ధరాత్రి కారు ఢీ కొన్న ఘటనలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన పట్టణంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే పోలీసుల కథనం ప్రకారం హైదరాబాద్ నుండి రామగుండం కు కారులో ఇమ్రాన్, గౌస్ ఇద్దరు బయలుదేరి వస్తుండగా మార్గమధ్యంలోని రాజీవ్ రహదారి పైన సుల్తానాబాద్ పట్టణం లోని శాస్త్రి నగర్ లో ఆగి ఉన్న లారీని ఢీకొనడంతో ఇమ్రాన్, గౌసులు ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. 2లో..

# రాములోరి కళ్యాణానికి.. ముస్తాబైన అపర అయోధ్య





### మొదటి పేజి తరువాయి..

భక్తరామదాసు చెరసాలలో ఉండిపోవడంతో పూర్వ సీతరాముల కళ్యాణము మార్గశిర శుద్ధ పంచమినాడు జరిగినట్లుగా తెలుస్తోంది. తాను చెరసాల నుంచి తిరిగి వచ్చాక చైత్రశుద్ధ నవమినాడు శ్రీరామ చంద్రుని పుట్టినరోజు వేడుకలు, కళ్యాణ వేడుకలు ఒకేసారి జరిపించారు. సీతరామ కళ్యాణం, రాముడు రావణున్ని సంహరించి అయోద్యకు తిరిగి వచ్చింది. శ్రీరామనవమి నాడే. ఆ మరునాడు దశమి శ్రీరామ పట్టాభిషేకం జరిగిందని శాస్త్రాలలో చెబుతున్నారు. కొదండ రామ కళ్యాణాన్ని చూసేందుకు మనమే కాదు.. సకల లోకాల దేవతలు దివి నుంచి భువికి దిగివస్తారంటా.. శ్రీరాముని దివ్య దర్శనం మహానీయంగా నేత్రపరవంగా పట్టాభిషేక సమయాన తిలకించి, పులకితులవుతారు. శ్రీరాముడు సత్యపాలకుడు ధర్మాచరణ తప్పనివాడు. ఏకపత్ని వ్రతుడు, పితృ, మాతృ, భాతృ, సదాచారం, నిగ్రహం, సర్వ సద్గుణాలు మూర్తీవించిన దయార్త హృదయుడు.. శ్రీరామ నవమి రోజున సీతరాముని, లక్ష్మణ, భరత, శతృఘ్న, ఆంజనేయ సమేతంగా ఆరాధించి, వడపప్పు పానకము నైవేద్యంగా సమరి ్పంకుంటారు. శ్రీ రాముని క్షేత్రాలలో అత్యంత వైశిష్ట ప్రాధాన్యత ప్రాశస్త్యము గల క్షేత్రం అపరఅయోద్యగా పిలువబడుతున్న కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట సీతరామచంద్రస్వామి దివ్యక్షేత్రం శ్రీరామనవమి వేడుకలకు ప్రభుత్వం, అధికార యంత్రాంగం సర్వంగా సుందరంగా తీర్చిదిద్దారు. ఈ నెల 6వ తేది ఆదివారం నాడు రాములోరి కళ్యాణానికి కరీంనగర్, పెద్దపల్లి, హన్మకొండ, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల నుండి అధిక సంఖ్యలో రాములవారి భక్తులు తరలిరానున్నారు. ఆశేశంగా తరలివచ్చే భక్తుల కోసం ప్రభుత్వం సకల విధాల ఏర్పాట్లు చేసారు. 4వ తేది శుక్రవారం మొదలుకుని ఈ నెల 16వ తేది బుధవారం వరకు ఆలయంలో నిత్యం ఉత్సవాలు నిర్వహించడానికి ఏర్పాట్లు జరిగిపోయాయి. 6వ తేది ఆదివారం సీతరాముల కళ్యాణ మహోత్సవం, 7వ తేది

సోమవారం సీతరాముల పట్టాభిషేకం, 12వ తేదిన సూర్య రథోత్సవం (చిన్నరథం), 13 ఆదివారం చంద్ర రతోత్సవం (పెద్ద రథం) ప్రారంభమై 14 సోమవారం ముగుస్తుంది. 15వ మంగళవారం శ్రీ పుష్పయాగం (నాకబలి) కార్యక్రమాలు జరుగుతాయని, 16వ తేది బుధవారం ఏకాంతసేవ ఉత్సవాలు ముగుస్తాయని ఆలయ ప్రధాన అర్చకులు శేషం రామాచార్యులు, శేషం వంశీధర చార్యులు పేర్కొన్నారు.

### బస్ సౌకర్యం.. మహాఅన్నదానం.. వైద్య సౌకర్యాలు.. ఏర్పాట్లు పూర్తి.

ఇల్లందకుంట సీతరామచంద్రస్వామి కళ్యాణోత్సవాలలో భాగంగా హుజురాబాద్, పర్కాల, పెద్దపల్లి, కరీంనగర్, హన్మకొండ ప్రాంతాల నుండి ఆర్టిసీ బస్సు సౌకర్యం ఆలయం వరకు అధికారులు ఏర్పాట్లు చేసారు. ఇది ఇలా ఉండగా.. కళ్యాణానికి వచ్చి భక్తుల కోసం సుమారు 50వేల మందికి, మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించడానికి జమ్మికుంట రైస్ మిల్లర్స్ అసోసియేషన్, కాటన్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతియేట నిర్వహించినట్లుగానే అన్నదాన కార్యక్రమం ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. దాతలు వేసవితాపాన్ని తట్టుకునేందుకు మజ్జిగ పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.

### పట్టు వస్త్రాలు.. ముత్యాల తలంబ్రాలు..

ఉత్తర తెలంగాణలోనే అపర అయోద్యగా పిలువబడుతున్న ఇల్లందకుంట సీతారామచం ద్రస్వామి ఆలయంలో ఆదివారం జరుగనున్న రాములోరి కళ్యాణ మహోత్సవానికి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరుపున రాష్ట్ర బిసి సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, ప్రభుత్వం తరుపున పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించనున్నట్లు ఆలయ ఈవో సుధాకర్ తెలిపారు.

### గట్టి పోలీస్ బందోబస్తు..

కరీంనగర్ జిల్లాలోనే అతిపెద్ద పుణ్యక్షేత్రమైన ఇల్లందకుంట సీతరామచంద్రస్వామి దేవస్థానానికి జరిగే కళ్యాణ మహోత్సవం ఆదివారం రోజు ఎక్కడ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ అలం సుమారు 300 మంది పోలీసులు, ఒక డిఎస్పి, ఇద్దరు ఎసిపిలు, ఐదుగురు సిఐలు, 10మంది ఎస్సైలతో గట్టి భద్రత ఏర్పాట్లుచేసి, ట్రాఫిక్ నిబంధనలు అమలు జరిగే విధంగా గట్టి భద్రత ఏర్పాట్లు చేస్తున్నట్లు పోలీస్ అధికారులు తెలిపారు. ఆలయ ప్రాంగణంలో చుట్టుపక్కల సీసీ రోడ్ల ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పార్కింగ్ సమస్యలు తలెత్తకుండా చుట్టు పక్కల ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

### శుక్రవారం ప్రారంభమైన ఉత్సవాలు..

రాములోరి కళ్యాణోత్సవాలలో భాగంగా శుక్రవారం ఆలయ ప్రధాన పూజరులు శేషం వంశీధరచార్యులు, శేషం రామాచార్యుల ఆధ్వర్యంలో ఆలయ ఈవో కె సుధాకర్ సమక్షంలో కళ్యాణ వేడుకలకు అంకుర్పారణ పూజలు నిర్వహించారు. రాములోరి కళ్యాణోత్సవ తలంబ్రాలు కలిపేందుకు అనేక ప్రాంతాల నుండి మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి, ముత్యాల తలంబ్రాలను వేద బ్రాహ్మణుల మంత్రోశ్చరణల మధ్య కలిపి స్వామివారికి స్వచ్ఛమైన పసుపు కొమ్ములతో దంచి పొడిని తయారుచేసారు.

## ఆగి ఉన్న లారీని ఢీ కొట్టిన కారు





### మొదటి పేజి తరువాయి..


మృతదేహాలను సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. మృతుల బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు.

# మిడ్ మానేరు నిర్వాసితుల కథ.. ఎన్నటికి తీరని వ్యధ..

చాలా మంది పుట్టి పెరిగిన ఊరు నుండి ఏదో ఒక పని నిమిత్తం బయటకు వెళితేనే ఇంటికి వచ్చే వరకు మనశ్శాంతి అనిపించదు.. అలాంటిది గ్రామాలు మొత్తం శాశ్వతంగా నీటిలో మునిగిపోయి తాము నివసించిన నివాసాలు కళ్ళముందే శిథిలాలు అవుతుంటే అవి చూసి గుండెలవిసేలా రోదించడం ఆ గ్రామస్తులకు అలవాటుగా మారింది. పుట్టి పెరిగిన ఊరు శిధిలాల మాదిరిగా... స్మశానం మాదిరిగా మారితే ఆ శిథిలాలను చూస్తూ తమ జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఆ గ్రామస్తులు కన్నీటి పర్యంతమవుతున్నారు.. పచ్చదనంతో.. చుట్టూ పంట పొలాలతో.. వందల కొద్ది కుటుంబాలతో గుడి, బడి చేను, చెలక అహ్లాదపరిచే వాతావరణంతో ఒకప్పుడు సుందరంగా ఉండేవి ఆ గ్రామాలు. మిడ్ మానేరు ముంపుతో ఇప్పుడు ఆ గ్రామాలు స్మశానాన్ని తలపిస్తున్నాయి. ప్రాజెక్టు నీటితో మునిగిపోయిన గ్రామాల ప్రజలు రెక్కలు తెగిన పక్షుల్లా తలో దిక్కుకు వెళ్ళిపోయారు. ఇప్పుడు ఆ శిథిలమైన ప్రాంతాలను చూస్తే గుండె బరువెక్కుతూ... కన్నీటి పర్యంతం అవడం ఆ గ్రామస్తుల కన్నీటి వ్యధను గుర్తుచేస్తుంది. మిడ్ మానేరు ముంపు గ్రామాల కథ ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.. తెలంగాణ రాష్ట్రంలోని రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలంలో మిడ్ మానేరు ప్రాజెక్టును 27.55 టీఎంసీల సామర్థంతో నిర్మించారు. 2019లో ఈ ప్రాజెక్టులోకి పూర్తిస్థాయిలో 25 టీఎంసీల నీరు చేరడంతో నిర్వాసితులను పునరావాస కాలనీలకు ప్రభుత్వం తరలించింది. మిడ్ మానేరు ప్రాజెక్టు కారణంగా తంగేళ్లపల్లి, వేములవాడ, బోయినిపల్లికి చెందిన 15 గ్రామాలు ముంపుకు గురయ్యాయి.

బోయినిపల్లి మండలం మాన్వాడ గ్రామం వద్ద మానేరు నది మీదుగా 25 రేడియల్ గేటులతో 25.87 టీఎంసీల సామర్థ్యాన్ని ప్రాజెక్టు కలిగి ఉంది. ప్రతిష్టాత్మకమైన కాళేశ్వరం ప్రాజెక్టులో మిడ్ మానేరు కూడా భాగమే. రెండు లక్షల ఎకరాలకు నీరు అందించే సామర్థంతో ఈ ప్రాజెక్టును 2018 ఏప్రిల్ లో తెలంగాణ ప్రభుత్వం పూర్తి చేసింది. 1991 లో మాజీ ప్రధాని పివి నరసింహా రావు మొట్టమొదటిసారిగా శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. ఈ సాగర్ ద్వారా నీరు దిగువ మానేరు డ్యామ్ లోకి నీటిని విడుదల చేసేవారు. ఆ తర్వాత జల యజ్ఞంలో భాగంగా 2004 - 2005 సంవత్సరం మధ్యలో మిడ్ మానేరు నదిపై ఆనకట్ట నిర్మాణాన్ని ప్రారంభించారు. అయితే అనేక రాజకీయ కారణాల వల్ల ఈ ప్రాజెక్టు నిర్మాణం ఆలస్యమైంది. అంతకు ముందు 50 శాతం పనిని మాత్రమే పూర్తి చేయగలిగారు. అయితే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారం చేపట్టిన కేవలం పది నెలల్లోనే ఈ ప్రాజెక్టును పూర్తి చేశారు. రూ. 2050 కోట్లతో ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేశారు. మిడ్ మానేరు నిర్మాణం పూర్తయిన వెంటనే 12 గ్రామాలు నీటిలో మునిగిపోయాయి. మిడ్ మానేరు ప్రాజెక్టు వలన బోయినిపల్లి మండలంలోని కొదురుపాక, మన్వడా, నీలోజిపల్లి, వరదవెల్లి, సుభాష్ పల్లి, వేములవాడ మండలంలోని అనుపురం, రుద్రవరం, సంకెపెల్లి, ఆరెపల్లి, కొడుముంజ, తంగేళ్లపల్లి మండలంలోని చీరలవంచ, చింతలటాన, ఇల్లంతకుంట మండలంలోని గుర్రంవానిపల్లి, కందికట్కూర్, ఓబులాపురం గ్రామాలు ముంపునకు గురయ్యాయి. అయితే ప్రాజెక్టు పూర్తయ్యాక నిర్వాసితులకు ప్రభుత్వ ప్రకారంగా వచ్చే ప్యాకేజీలు అందాయని అధికారులు చెబుతున్నారు. అయితే తమకు పరిహారం అందలేదని చాలామంది నిర్వాసితులు వాపోయి

శిథిలాలను చూసి గుండెలవిసే రోదన చేస్తున్నారు. ఇటీవల వేసవి తీవ్రత అధికమవడంతో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని జలాశయాల్లో నీరు అడుగంటి పోయింది. శ్రీరాంసాగర్ దిగువ మానేరులకు నీటి ప్రవాహం తగ్గడంతో ముంపుకు గురైన 15 గ్రామాల శిధిలాలు బయటపడ్డాయి. పూర్తిస్థాయిలో శిధిలాలు బయటపడడంతో తాము తిరిగినటువంటి ఊరు, ప్రదేశాలను చూడడానికి ఆ గ్రామాల నిర్వాసితులు ఆ ప్రాంతానికి చేరుకున్నారు. తాము అక్కడ గడిపిన జ్ఞాపకాలను ఒక్కొక్కటిగా నెమరు వేసుకుంటూ కన్నీటి పర్యంతమయ్యారు. ఒకప్పుడు ఎందరో ఉపాధి కోసం తమ గ్రామాలకు వచ్చేవారని, ఇప్పుడు తామే వేరే గ్రామాలకు ఉపాధి వెతుక్కుంటూ వెళ్తున్నామని రోదించారు. రైతులుగా ఎకరాల భూములను పంట పండించి వ్యవసాయం చేసుకొని కూలీలకు ఉపాధి కల్పించే తాము వేరే రైతుల వద్దకు కూలీలుగా వెళ్లాల్సి వస్తుందని తమ బాధను చెప్పుకుంటూ రోదించారు. తాము చదువుకున్న పాఠశాలలు, సరదాగా ముచ్చట్లాడిన ప్రదేశాలు, సమావేశాలు ఏర్పాటు చేసుకునే రచ్చబండలను చూసి ఒక్కొక్క జ్ఞాపకాన్ని తలుచుకుంటూ కుమిలిపోయారు. కొదురుపాక గ్రామంలో ఉన్నటువంటి ప్రాచీన శివాలయం నీరు అడుగంటడంతో బయటపడడంతో నిత్య పూజలు అందుకునే భగవంతుడికి కూడా ఈ కష్టం వచ్చిందంటూ ఏడ్చిన తీరు గుండెలను బరువెక్కిస్తుంది. నిత్యం ఒకరినొకరు పలకరించుకుంటూ పెరిగిన ఊరు ప్రజలంతా తలో దిక్కుకు వెళ్ళిపోయారని, తాము ఒంటరి వారమైపోయామనే బాధ తమను తీవ్ర ఆవేదనకు గురి చేస్తుందంటూ నిర్వాసితులు తమ బాధను దిగమింగుకున్నారు. ప్రతి వేసవి కాలంలో నీరు అడుగంటిన తర్వాత తమ జ్ఞాపకాలను చూడడం కోసం ప్రతి సంవత్సరం ఈ ప్రాంతానికి తరలివస్తామని వారు చెప్పుకొచ్చారు. ఈ శిధిలాలే తమకు జ్ఞాపకాలు అంటూ తాము మరణించే వరకు ఈ జ్ఞాపకాలను మరిచిపోమంటూ ఆ నిర్వాసితులు భావోద్వేగానికి గురైన తీరు ప్రతి ఒక్కరిని కలచివేస్తోంది. ఇప్పటికీ కొందరికి ప్రభుత్వం నుండి ఎటువంటి పరిహారం అందలేదని, తాము ఇంటి నివాసంతో పాటు ఎన్నో ఎకరాల భూమిని కోల్పోయామంటూ ప్రభుత్వాలు మారినా తమ తల రాతలు మారటం లేదు అని ముంపు గ్రామాల నిర్వాసితులు గుండెలు బాదుకుంటూ రోదించారు. ఏది ఏమైనప్పటికీ మిడ్ మానేరు నిర్వాసితుల వ్యధ ఎవరు తీర్చలేనిది.



# విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలలో రాణించాలి

### -ఐపీఎస్ చైర్మన్, కరస్పాండెంట్ మాటేటి సంజీవ్ కృష్ణప్రియ -ఘనంగా ఐపీఎస్ వార్షికోత్సవ తేజస్ వేడుకలు

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



విద్యార్థులు ఇష్టముతో కష్టపడి చదవాలని, చదువుతోపాటు అన్ని రంగాలలో రాణించాలని ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్, కరస్పాండెంట్ మాటేటి సంజీవ్ కృష్ణప్రియ అన్నారు. ఐపీఎస్ 7 వ వార్షికోత్సవ తేజస్ వేడుకలు పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. విద్యార్థులు సమాజంపై అవగాహన పెంచుకొని ముందుకు సాగాలని అందివచ్చిన అవకాశాలను వినియోగించుకోవాలని అన్నారు. మారుమూల గ్రామాలలోని పేద ప్రజల విద్యార్థులకు సైతం తక్కువ ఖర్చుతో కార్పోరేట్ విద్యను అందిస్తున్నామని అన్నారు. అంతకు ముందు పాఠశాల వ్యవస్థాపక అధ్యక్షులు మాటేటి గట్టయ్య మృతికి మోనం పాటించి ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చిన్నారులు, విద్యార్థిని ,విద్యార్థులు జోరుగా హుషారుగా నృత్యాలు చేస్తూ ఆట పాటలతో ఉల్లాసంగా ఉత్సాహంగా వార్షికోత్సవ వేడుకలలో పాల్గొన్నారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. వివిధ పోటీలో జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయురాళ్ళు ,విద్యార్థినీ, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వైద్య బృందానికి అభినందనలు తెలిపిన కలెక్టర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

ట్విన్స్ డెలీవరి ఆపరేషన్ వంటి అరుదైన శస్త్ర చికిత్సను విజయవంతంగా జిల్లా ఆసుపత్రిలో నిర్వహించినందుకు గాను వైద్య బృందాన్ని జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అభినందిస్తూ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో గల మాతా శిశు సంరక్షణ కేంద్రం(ఎంసిహెచ్)లో వరుసగా అరుదైన శస్త్ర చికిత్సలు కొనసాగుతున్నాయని, రెండు రోజుల క్రితం క్రిటికల్ కేర్ ఆపరేషన్ చేయగా, తాజాగా గురువారం రాత్రి మరో ట్విన్స్ డెలివరీ ఆపరేషన్ ను వైద్య బృందం విజయవంతంగా పూర్తి చేసిందని అన్నారు. పెద్దపల్లి మండలం బొంపల్లి గ్రామానికి చెందిన అరికిళ్ల మేఘన గర్భిణిగా ఎం సి హెచ్ లో ఆరోగ్య పరీక్షలు పూర్తి చేసుకుని మొదటి కాన్పు కోసం బుధవారం పెద్దపల్లి ఎంసిహెచ్ లో చేరిందని, గర్భంలో ట్విన్స్ ఉండటంతో వైద్యులు పాపల ఊపిరితిత్తుల పరిణతి కోసం చికిత్సను అందించారు. గురువారం సాయంత్రం నుంచి మేఘనకు పెయిన్స్ రావడంతో అప్రమత్తమైన వైద్య బృందం ఆమె డెలివరీ కోసం ఏర్పాట్లు చేశారు. గర్భంలో ట్విన్స్ ఉండటంతో రక్తస్రావం ఎక్కువ జరిగే అవకాశం ఉండటంతో ప్రత్యేక జాగ్రత్తలతో ఆమెకు ప్రసవం చేశారు. దీంతో మేఘనకు సుఖ ప్రసవం జరిగి ఒక మగ పాప ,ఆడ పాప కు జన్మనిచ్చింది. చిన్నారులకు పిల్లల డాక్టర్ వైద్య పరీక్షలు నిర్వహించి తల్లి ఒడిలోకి చేర్చారు. ఎలాంటి ఇబ్బందులు కలగకుండా క్రిటికల్ కేర్ వైద్య సేవలు అందించిన వైద్యులు డాక్టర్ ప్రియాంక, డాక్టర్ కృష్ణవేణి, డాక్టర్ సంధ్యలను పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, డిసిహెచ్ఎస్ కొండ శ్రీధర్‌లు ప్రత్యేకంగా



అభినందించారు. జిల్లా ప్రజలు హై రిస్క్ క్రిటికల్ సేవలను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని డిసిహెచ్ఎస్ శ్రీధర్ కోరారు. జిల్లా ఆసుపత్రిలో, ఎంసిహెచ్‌లో ఆధునిక వైద్యం అందుబాటులోకి వచ్చిందన్నారు. ప్రతి గర్భిణీకి 2డి ఈకోతోపాటుగా ప్రతి ఆర్గాన్‌ని పరీక్షి ంచే టిఫా స్కాన్లను అందుబాటులో కి తీసుకు వచ్చామని, అవసరమైన ప్రజలు వినియోగించుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

# పేదల కడుపు నింపేందుకే సన్న బియ్యం పథకం

### రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్

గోదావరిఖని, ప్రభాతవార్త:

పేదల కడుపు నింపేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పథకం అమలు చేసిందని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. పాలకుర్తి మండలంలోని బసంతనగర్‌లో శుక్రవారం రేషన్



కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటైన ప్రజా ప్రభుత్వం ప్రజలంతా మంచి భోజనం చేయాలనే సంకల్పంతో సన్న బియ్యం సరఫరా ప్రారంభించడం జరిగిందని, ఒక వ్యక్తికి 6 కిలోల సన్న బియ్యం ఉచితంగా సరఫరా చేస్తున్నామని అన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ వంటి అనేక పథకాలను ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. నూతన రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి త్వరలోనే మంజూరు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. ప్రజలు ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

# గ్రామాల అభివృద్ధి బిజెపితోనే సాధ్యం

### - వేములవాడ రూరల్ బిజెపి అధ్యక్షులు పరమేష్
### -వేములవాడ రూరల్ మండలంలోని పలు గ్రామాలలో జరిగిన సీసీ రోడ్ల భూమి పూజ

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:

వేములవాడ రూరల్ మండలంలోని నమిలి గుండుపల్లి, వెంకటంపల్లి ,బాల్ రాజ్ పల్లి గ్రామాలలో కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ నిధుల నుండి మంజూరైన అభివృద్ధి పనులకు శుక్రవారం జరిగిన భూమి పూజ కార్యక్రమంలో వేముల వాడ రూరల్ బిజెపి మండలధ్యక్షులు బూరుగు పల్లి పరమేష్ పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ఆర్ఈజీ ఈఎస్ ద్వారా వేములవాడ రూరల్ మండలానికి ఒక కోటి నాలుగు లక్షల రూపాయలను మంజూరు చేసిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి





సంజయ్ కుమార్ కు నిధుల మంజూరు కి సహకరించిన నియోజకవర్గ ఇన్చార్జ్ చెన్నమనేని వికాస్ రావు , రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బండ మల్లేశం యాదవ్, మాజీ మండల ధ్యక్షులు జక్కుల తిరుపతి, మండల ప్రధాన కార్యదర్శి గోపు ప్రవీణ్, మండల ఉపా ధ్యక్షులు నారాయణ, రాజు, తిరుపతి, మండల కార్యదర్శి వంశీ ,బూత్ అధ్యక్షులు మహేష్, తిరుపతి, గోపాల్ ,జలంధర్, కిషోర్, సంజీవ్ ,గంగారెడ్డి, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## నేరాలు-దారుణాలు

# అజాగ్రత్తగా వాహనం నడిపిన కేసులో నిందితుడికి I సంవత్సరం జైలు శిక్ష

### - 5000 రూపాయల జరిమానా
### - బాదితుడికి I,00,000 రూపాయల పరిహారం

సారంగాపూర్ ప్రభాత వార్త:

సారంగాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కోనాపూర్ గ్రామానికి చెందిన కసాడి చంద్రయ్య అనే వ్యక్తి గొర్రెలు కాస్తూ జీవనం సాగిస్తూ ఉండేవాడు తేదీ 14 02 2017 రోజున ఉదయం గొర్రెలను మేపుకొని సాయంత్రం 7 గంటల సమయం లో తిరిగి ఇంటికి వస్తున్న క్రమంలో కోనాపూర్ గ్రామ శివారులో గల ఎల్లమ్మ దేవాలయం వద్దకు వచ్చేసరికి సారంగాపూర్ వైపు నుండి వస్తున్న లీబీ 12దిరీ 4931 అనే క్వాలిస్ వాహన డ్రైవర్ సంతోష్ వయస్సు( 33) అదిలాబాద్ జిల్లా కి చెందిన వ్యక్తి అతివేగంగా అజాగ్రత్తగా నడిపి ముందు నుండి వెళ్తున్న గొర్రెలను డీకొట్టగా సంఘటన స్థలంలో 12 గొర్రెలు మరణించగా మరికొన్ని గొర్రెలకు తీవ్రంగా గాయాలు అయినాయి.ఇట్టి విషయం గురించి కసాది చంద్రయ్య సారంగాపూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా అప్పటి మండలా ఎస్.ఐ రణధీర్ నిందితుడి పై కేసు నమోదు చేసి విచారణ జరిపి ఛార్జ్ షీటు దాఖలు చేశారు.కోర్టు కానిస్టేబుల్ సురేష్ సాక్షులను ప్రవేశపెట్టగా అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ లీ.రజని తమ వాదనలు వినిపించగా సాక్షులను విచారించిన న్యాయ మూర్తి శ్రీ వినీల్ కుమార్ సెకండ్ అడిషనల్ రినీదిలీ నిందితుడికి 1 సంవత్సరం జైలు శిక్ష,5000/ వేల రూపాయల జరిమాన విధిస్తూ, 1,00,000/ వేల రూపాయల పరిహారం ఇవ్వాలని తీర్పునిచ్చారు.

# బలవంతపూర్‌లో వివాహిత ఆత్మహత్య

మల్యాల, ప్రభాతవార్త:

మల్యాల మండలం బలవంతపురం గ్రామంలో కాశీ నగర్ కాలనీకి చెందిన షేక్ బర్కత్ బి (23) అనే వివాహిత అదే గ్రామానికి చెందిన హుస్సేన్ అలియాస్ ఖాయుం అనే వ్యక్తి తన వ్యక్తిగత సమాచారాన్ని వైరల్ చేశాడని సూసైడ్ నోట్ రాసి గురువారం అర్ధరాత్రి సమయంలో తన ఇంట్లోని ఇంటి పైకప్పు రాడుకు చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు, మృతురాలి భర్త అబ్దుల్ గత రెండు సంవత్సరాల క్రితం ఉపాధి నిమిత్తం గల్ఫ్ వెళ్ళాడని, ఆమెకు కుమారుడు అలిన్ కుమార్తె జయరాబి ఉండగా , ఆమె మరణానికి హుస్సేన్ కారణమని మృతురాలి సోదరుడు సయ్యద్ అలీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# బంగారం అక్రమ రవాణాపై కొనసాగుతున్న విచారణ

### - పోలీసులు అదుపులో ఇద్దరు జోగాపూర్ యువకులు
### - పరారీలో ఎన్గల్ యువకుడు

చందుర్తి ఏప్రిల్ 4 ప్రభాతవార్త:

సౌదీ అరేబియా నుండి ఏ లాంటి అనుమతులు లేకుండా కిలో బంగారాన్ని అక్రమంగా నిజామాబాద్ జిల్లాకు చెందిన ఓ వ్యక్తి రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం జోగాపూర్ గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తుల ద్వారా ఇండియాకు వారం రోజుల క్రితం పంపియగా బంగారం తీసుకొచ్చిన వ్యక్తుల సెల్ ఫోన్ లు కలవకపోవడంతో అట్టి వ్యక్తుల ఆచూకీ లభ్యం కాకపోవడంతో నిజామాబాద్ జిల్లాకు చెందిన వ్యక్తి వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు ఈ ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న జోగాపూర్ గ్రామానికి చెందిన బీరయ్య, అనిల్ అనే యువకులను వేములవాడ పోలీసులు అదుపులోకి తీసుకొని విచారణ చేపడుతున్నారు, వీరి విచారణలో ఎన్గల్ గ్రామానికి చెందిన నాని అనే యువకుడి వద్ద బంగారం ఉందని తేలడంతో నాని కోసం గాలింపు చర్యలు చేపడుతున్నారు, సౌదీ నుండి వచ్చిన బీరయ్యను ఎయిర్ పోర్టు నుండి తీసుకువచ్చిన టాక్సీ కార్ డ్రైవర్లు రమేష్, శేఖర్ ను కూడా అదుపులోకి తీసుకొని విచారించారు, సౌదీ నుండి అక్రమ బంగారం ఎయిర్ పోర్టు నుండి ఎలా బయటకు వచ్చింది అనే కోణం నుండి విచారణ జరుగుతుంది. జిల్లా పోలీస్ యంత్రాంగం అక్రమ బంగారం వ్యవహారంపై పూర్తిస్థాయిల విచారిస్తున్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజురాబాద్ మండలం సింగాపూర్ గ్రామ శివారులో వరంగల్ – కరీంనగర్ ప్రధాన రహదారిపై శుక్రవారం తెల్లవారుజామున గుర్తు తెలియని వాహనం ఢీకొన్న సంఘటనలో వ్యక్తి మృతి చెందాడు. కరీంనగర్ నుండి హుజురాబాద్ కు వస్తున్న ద్విచక్ర వాహనంను గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టింది. ఈ సంఘటనలో ద్విచక్ర వాహనంపై ప్రయాణించే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి వివరాలు తెలియాల్సి ఉంది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# పేదవారి కళ్ళలో ఆనందం చూడటమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

### పోరుమల్ల లో ఉచిత సన్నం పంపిణి ప్రారంభం

**భీమారం, ప్రభాతవార్త** పేదవారి కళ్ళలో ఆనందం చూడడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.. శుక్రవారం మేడిపల్లి మండలం పోరుమల్ల గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా పేద ప్రజలకు పంపిణీ చేస్తున్న ఉచిత సన్న బియ్యం పథకాన్ని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పోరుమల్ల,గుండ్లపల్లి,తొంబ్రావుపేట్ గ్రామాల్లో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ పాల్గొన్నారు. అనంతరం ప్రభుత్వ విప్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజలకు అందించే దొడ్డు బియ్యానికి బదులు సన్నబియ్యం అందించాలని ఒక దృఢ సంకల్పంతో రాష్ట్రంలో మేనిఫెస్టోలో చెప్పకుండా ఈ పథకాన్ని అమలు చేయడం జరిగిందని తెలిపారు.. గతంలో దొడ్డు బియ్యం మెత్తగా ఉంటుందని మధ్య దళారులకు అమ్మితే వారు దానిని రీసైక్లింగ్ చేసి మళ్లీ మనకు అమ్మే పరిస్థితి ఉండేది అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ పరిస్థితులన్నీ చూసి పేద ప్రజలందరికీ ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు పై దేశంలోనే మొట్టమొదటిసారిగా తెలంగాణ రాష్ట్రంలో ఆరు కిలోల సన్నంబియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.దేశంలో పేద ప్రజలకు ఉపయోగపడే ప్రతి ఒక్క పథకాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రారంభం చేసిందని, ఉపాధి హామీ పథకాన్ని, గరీబి హటావో, ఇందిరమ్మ ఇల్లు, భూములేని వారికి పోడు భూములు, బ్యాంకుల జాతీయకరణ లాంటి అనేక సంక్షేమ పథకాలను పేదవారి కోసం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేసిందన్నారు. పేదలకు ఉపయోగపడే కార్యక్రమాలు తీసుకున్న వాటన్నింటినీ కేవలం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ మాత్రమే ప్రారంభించిందని



అన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ 10 లక్షల పెంపు, ఇందిరమ్మ ఇల్లు, రైతు రుణమాఫీ, 500 కి సిలిండర్, గల్ఫ్ లో మరణించిన కార్మికులకు ఐదు లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వడం జరుగుతుందన్నారు.ఈ పాదయాత్రలో దేశంలో ఉన్న ప్రజలను విడగొట్టాలని బిజెపి చేస్తున్న ప్రయత్నాలను ఎండ కడుతూ ప్రజలకు వివరించడం జరుగుతుందన్నారు...రాష్ట్ర ప్రభుత్వం ఒక సాహసోపేతమైన నిర్ణయం తీసుకొని బీసీ కులగణన చేసి బీసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం జరిగిందని అలాగే 30 సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న ఎస్సీ వర్గీకరణ చేయడం జరిగిందని ఈ రెండు చారిత్రాత్మక బిల్లులో భాగస్వామ్యం కావడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు వరం

### కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు



**కోరుట్ల, ప్రభాతవార్త** అనారోగ్య సమస్య వల్ల ఆర్థిక ఇబ్బందుల పాలవుతున్న పేద మధ్యతరగతి ప్రజలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా ఆదుకుంటుందని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు. ఆదివారం కోరుట్ల పట్టణ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గంలోనీ కోరుట్ల పట్టణ, మండలానికి సంబంధించిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ ని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ జువ్వాడి నర్సింగరావు రూ.14లక్షల 61వేల విలువ గల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి తో కలిసి పంపిణీ చేశారు. అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేద మధ్య తరగతి ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. అందులో భాగంగానే ప్రజలకు అనారోగ్య సమస్య వల్ల బాధపడుతున్న వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు ఆసుపత్రిలో చికిత్స కోసం ఖర్చైనా వైద్య ఖర్చులను ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా అందజేయడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్, ఎం ఏ నయిం,కృష్ణారెడ్డి, లచ్చున్న, పసుల కృష్ణ ప్రసాద్, ముల్కప్రసాద్, కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పుప్పాల ప్రభాకర్, ఎంబేరి నాగభూషణం, చిటిమెల్లి రంజిత్ గుప్తా, ఎలిశెట్టి భూమారెడ్డి, నాగునూరి గంగాధర్, సరికెల్ల నరేష్, తెడ్డు విజయ్, పోతుగంటి శంకర్ గౌడ్, సోగ్రాభి, ముక్కెరలింబాద్రి, గుగ్గిళ్ల సురేష్ గౌడ్, సరికెల్ల నరేష్, ధోడా రంజిత్ రెడ్డి, మరిపెల్లి జనార్దన్, పల్లపు అశోక్, అయూబ్, అయిండ్ల గణేష్, ఏనుగు రాకేష్ రెడ్డి, రాంచందర్రావు, నవీన్ రెడ్డి, రాజకుమార్, యూట్యూబ్ రాజు తదితరులు పాల్గొన్నారు

# కార్యదర్శులతో సమీక్ష సమావేశం



**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త** పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం ఎంపీడీవో వోదెల రామకృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో నీటి ఎద్దడి తలత్తకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఉపాధి హామీ కూలీలకు పని ప్రదేశంలో పందిరి, మెడికల్ కిట్, నీటి వసతి కల్పించి వడదెబ్బ తగలకుండా తగు ఏర్పాటు చేసుకోవాలన్నారు. పనికి వేతనంగా రూ. 300 వచ్చే విధంగా పని తీసుకోవాలని, లిళిళీ గడువు ప్రభుత్వం ఈ నెల 30 వరకు పొడిగించి నందున రాయితీ 25!! సద్వినియోగం చేసుకొనే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ మిషన్ భగీరథ సాయి, ఎంపీఓ కృపాకర్, ఏపీఓ మమత టీఏలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహంకు రంగు లేయాలంటూ వినతి

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త** ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని స్థానిక బస్టాండ్ ప్రాంతంలో గల అంబేద్కర్ విగ్రహానికి రంగులు ఏర్పాటు చేయాలని కోరుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మాల యువజన సంఘం ఆధ్వర్యంలో కమిషనర్ మారుతి ప్రసాద్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి సందర్భంగా విగ్రహం చుట్టూ ఉన్న సర్కిల్ పై కలర్స్ మరమ్మత్తులు ప్రతి సంవత్సరం మున్సిపల్ ఆధ్వర్యంలో చేపట్టడం జరుగుతుందని, మునిసిపల్ పాలకవర్గం లేనందున ఇట్టి కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని కమిషనర్ను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బలిజ రాజిరెడ్డి, ఉయ్యాల నరసయ్య, పొట్ట లక్ష్మణ్, గోరుమంతల సత్తయ్య, బలిజ సంతోష్, సామల వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.



# కోరుట్ల వార్త



## తెలుగు విశ్వ వాసు సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

భీమారం, ప్రభాతవార్త



మేడిపల్లి మండలంలోని పోరుమల్ల గ్రామంలో జిర్డ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో తెలుగు ఉగాది విశ్వ వాసు నమ సంవత్సర క్యాలెండరు వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ చేతుల మీదిగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిర్డ్స్ స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షులు అంగడి ఆనంద్చేస్తున్న పలు సామజిక సేవ కార్యక్రమలను అభినదించారు.మున్ముందు కూడా ఇలాంటి సామజిక కార్యక్రమలు ఇంకా ఎన్నో చేయాలనీ కొనియాడారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ మ్యాదం వినోద్ యాదవ్, మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డి, భీమారం మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, యూత్ అధ్యక్షులు ఉమ్మడి రవి, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు,మాజీ జడ్పీటీసీ కుందారపు జలందర్, మాజీ సర్పంచులు బొంగోని రాజగౌడ్, తెలు నరేష్, కొండ్ర గంగాధర్, ఊర్మట్ల నర్సయ్య, మారుతీ గౌడ్, ఎస్సి సెల్ అధ్యక్షులు మ్యాదరి లాజర్, రావు శ్రీనివాస్, సల్మాన్, బక్కూరి నరేష్, ఊర్మట్ల లక్ష్మణ్, బొమ్మేనా ప్రశాంత్, అజయ్గౌడ్, సయ్యద్, చారి, తదితరులు మండల నాయకులు పాల్గొన్నారు

## అవార్డు అందుకున్న మున్సిపల్ కమిషనర్ కు సన్మానం



**కోరుట్ల, ప్రభాతవార్త** ఆస్తిపన్ను వసూళ్లలో కోరుట్ల మున్సిపాలిటీ 2024 25 ఆర్థిక సంవత్సరమునకు గాను 89.82 శాతం ఆస్తి పన్ను వసూలు చేసి రాష్ట్రంలో 6 వ స్థానము, జిల్లాలో మొదటి స్థానం సంపాదించి నందుకుగాను ఈ గురువారం హైదరాబాద్లో సిడిఎమ్ఎ చేతుల మీదుగా గౌరవ మున్సిపల్ కమిషనర్ ఎ. మారుతి ప్రసాద్ ప్రశంస పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ మేనేజర్ క్రాంతి కుమార్, రెవెన్యూ సిబ్బంది గౌరవ కమిషనర్ ను కలిసి అభినందనలు తెలిపి, సన్మానించారు.

## సన్నబియ్యం పథకం ప్రారంభం

**భీమారం, ప్రభాతవార్త** మండలం లోని రంగాపూర్ గ్రామంలో రేషన్ షాప్ లో సన్న బియ్యం పంపిణి ని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదోడి కంచం లో సన్న బియ్యం ఉండాలని ప్రభుత్వం తీసుక వచ్చిన పథకం



నిరుపేదలకు వరంగా మారిందని అన్నారు. సన్న బియ్యం పంపిణీ కి కృషి చేస్తున్నవేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నిజమొద్దిన్, సీనియర్ నాయకులు పెద్ది రాజాం, ప్రమోద్ రావు తదితరులు పాల్గొన్నారు

# జగిత్యాల వార్త

## ధన్వంతరి దేవాలయం లో కుంకుమ పూజలు లలితా సహస్ర నామాల స్థోత్ర పారాయణం

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం శ్రీజ లక్ష్మి ్మ సేవా సమితి వారి ఆధ్వర్యంలో మొదటి శుక్రవారం రోజున తేది శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం నందు వెలసిన మాతా ధన లక్ష్మి ్మదేవి సేవలో కుంకుమార్చన లలితా సహస్ర నామాల స్థోత్ర పారాయణం చేశారు మాతలు అధిక సంఖ్య లో పాల్గొని అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వారా ఒకర్ని సెలెక్ట్ చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రంతో ఆలయ పూజారి అధ్వర్యంలో ఆశీర్వచనములతో సత్కరించడము జరిగింది ప్రతి శుక్రవారం అమ్మవారి ప్రసాధంగా మాతలకు ప్రసాదిస్తామని ఈ విధంగా ప్రతి శుక్రవారం రోజు సూర్య ధన్వంతరి దేవాలయములో కుంకుమ పూజలు జరుగుతాయని దీనికి ఎలాంటి రుసుము లేదని కావలసిన పూజ సామాగ్రి దేవస్థానం వారు సమకూర్చడం జరుగుతుందని రవాణా సౌకర్యం కూడా కల్పిస్తున్నారు అధిక సంఖ్యలో భక్తులు మహిళా మణులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయగలరు అని దేవాలయ ఆర్గనైజింగ్ సెక్రెటరీ తెలిపారు ఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్.



డాక్టర్.వడ్లగట్ట రాజఆర్గనైజింగ్ సెక్రెటరి వొడ్నాల శ్రీనివాస్ ఆలయ అర్చకులు చిలుకముక్కు నాగరాజు మహిళా సమితి సభ్యులు వొడ్నాల లత వడ్ల గట్ట స్వాతి భారతల గీత అన్నపూర్ణ విజయ భారతి తదితరులు పాల్గొన్నారు

## విద్య హక్కు చట్టాన్ని అమలు చేయాలి

### మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



విద్యా హక్కు చట్టాన్ని వెంటనే అమలు చేయాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారుజగిత్యాల జిల్లా కేంద్రానికి వచ్చిన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బి వెంకటయ్య తో పాటు కమిషన్ సభ్యులను మాజీ మంత్రివర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి కలిసి పుష్పగుచ్చం అందజేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లో శుక్రవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొని మాజీ మంత్రివర్యులు జీవన్ రెడ్డి మాట్లాడారు. కమిషన్ చైర్మన్ వెంకటయ్య, సభ్యులకు వినతి పత్రం సమర్పించి, పలు అంశాలను కమిషన్ సభ్యుల దృష్టికి తీసుకెళ్లారు.అనంతరం మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూఅన్ని వర్గాల ప్రజలకు విద్యానందించాలనే సంకల్పంతో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ ఆర్ అంబేడ్కర్ రచించిన రాజ్యాంగంలో పేర్కొన్న విద్య హక్కును యూపీఏ హయాంలో చైర్ పర్సన్ సోనియా గాంధీ సారద్యంలో ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ 2009లో విద్యాహక్కు చట్టాన్ని ప్రవేశపెట్టి, విద్యను అందుబాటులోకి తీసుకువచ్చారు.తెలంగాణ రాష్ట్రంలోని ప్రైవేట్ పాఠశాలల్లో 25 శాతం సీట్లు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ పిల్లలకు కేటాయించి, అమలు చేసేలా తగు చర్యలు చేపట్టాలని కోరారు.భారత రాజ్యాంగంలో పేర్కొన్నట్లు బీసీలకు 25 శాతం మైనార్టీలకు నాలుగు శాతం ఎస్సీలకు 15 శాతం ఎస్టిలకు 10 శాతం సీట్లు జనాభా ప్రాతిపదికన ప్రైవేట్ పాఠశాలలో సీట్లు కేటాయించాలని, నిరుపేదలకు విద్యను మరింత చేరువ చేయాలని కోరారు. అన్ని అర్హతలు ఉన్నప్పటికీ నిరుపేద దళితులకు తమ హక్కుల సాధనలో న్యాయం జరగడం లేదని జీవన్ రెడ్డి వాపోయారు.రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామానికి చెందిన దళిత యువతి కంటే సునీత నూతన జిల్లాల ఏర్పాటుకు పూర్వం ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో తన విద్యాభ్యాసం కొనసాగించిందని, అనంతరం ఐఈఆర్పి రాత పరీక్ష రాసి ఉత్తమ ర్యాంకు సాధించినప్పటికీ నాన్ లోకల్ అంటూ ఉద్యోగం ఇవ్వడానికి నిరాకరించడంతో బాధితురాలు హైకోర్టును ఆశ్రయించగా హైకోర్టు సైతం సునీతకు ఉద్యోగం ఇవ్వాలని తీర్పు చెప్పినప్పటికీ కూడా నేటికీ హైకోర్టు ఉత్తర్వులు సైతం అమలుకు నోచుకోలేదు. ఈ అంశంపై ప్రత్యేక చొరవ తీసుకొని బాధితురాలికి న్యాయం చేయాలని ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ తో పాటు సభ్యులను కోరారు.

## పలు రూరల్ గ్రామాలలో విద్యుత్ అంతరాయం

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం పలు రూరల్ గ్రామాలలో శనివారం రోజున ఉదయం 08.00 గంటల నుండి మధ్యాహ్నాం 12.30 గంటల వరకు 11 కే వి పోరండ్ల ఎక్స్ప్రెస్ ఫీడర్ కన్నపూర్ ఫీడర్ ల లో చెట్ల కొమ్మలు తొలగించే కార్యక్రమం ఉన్నందున పోరండ్ల ఇండస్ట్రియల్ ఫీడర్లో కన్నపూర్ గ్రామములో విద్యుత్ సరఫరా నిలిపి నిలిపివేయబడుతుందని బి సుందర్ ఎఎఇ ఒపి పొలాస తెలిపారు కావున వినియోగదారులు సహకరించగలరు అని వారు కోరారు

## ఆయుర్వేదిక్ మందుల కంపెనీ యజమానికి పదిహేనువేలు జరిమానా

### ఒక నెల జైలు శిక్ష జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్ ఉపేందర్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

గత సంవత్సరం మే నెలలో జిల్లా డ్రగ్స్ ఇన్స్పెక్టర్ వి.ఉపేందర్ తనిఖీల్లో భాగంగా "స్టోన్ లాక్ సిరప్" అనే ఆయుర్వేదిక్ మందు యొక్క లేబుల్ పై తప్పుదోవ పట్టించే ఆరోగ్య వాదనలు ఉండడంతో హర్యానా రాష్ట్రం కు చెందిన లెవీబ్ హెల్త్ కేర్ అనే కంపెనీపై డ్రగ్స్ , మ్యాజిక్ రెమెడీస్ చట్టం 1954 ప్రకారం కేసు నమోదు చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయడం జరిగిందనీ జిల్లా డ్రగ్స్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ తెలిపారు. ఈ కేసులో వాదనలు విన్న మొదటి అదనపు న్యాయమూర్తి టీ జితేందర్ కంపెనీ యజమానికి పదిహేను వేల రూపాయలు జరిమానా చెల్లింపు లేదా నెల రోజులు జైలు శిక్ష విధించినట్లు జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్ తెలిపారు.

## మాజీ మంత్రి జీవన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షులు బుచ్చిరెడ్డి


జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణంలోని జీవన్ రెడ్డి నివాసం ఇందిరా భవన్ లో శుక్రవారం రాష్ట్ర రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షుడు లచ్చిరెడ్డి మాజీ మంత్రి జీవన్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

## విద్యార్థినులను హెడ్ మాస్టర్ లైంగికంగా వేధిస్తున్నారని ఫిర్యాదు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ కల్లెడ గ్రామంలోని ఓ ప్రభుత్వ హై స్కూల్ హెచ్ఎం లైంగిక వేధింపుల వచ్చేస్తున్నారని పాఠశాల విద్యార్థినిలు ఆరోపిస్తూ స్టూడెంట్స్ కులాలు అడుగుతూ మానసికంగా వేధించడమే కాకుండా టచ్ చేస్తూ లైంగికంగా వేధిస్తున్నాడంటూ స్కూల్ స్టూడెంట్స్ పేరెంట్స్ కలిసి శుక్రవారం రోజున కలెక్టరేట్ కు వెళ్లి డిఈవో రాము కు



ఫిర్యాదు చేశారుశాఖ పరమైన చర్యలు తీసుకుంటామంటూ స్టూడెంట్స్ కి డీఈవో హామీ ఇచ్చారు అనంతరం జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్లో విద్యార్థినీలు వారి పేరెంట్స్ ఫిర్యాదు చేశారు.

## బిజెపి పెద్దపల్లి జిల్లా స్థాయి సమావేశం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

గోదావరిఖని శారదా నగర్లోని శ్రీ సరస్వతి శిశు మందిర్లో బిజెపి పెద్దపల్లి జిల్లా స్థాయి సమావేశం శుక్రవారం జరిగింది. ముఖ్య అతిథిగా అల్లాపురం శ్రీనివాస్, బిజెపి జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణా రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు వెర్రవెల్లి రఘునాథ్ రావు, బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి పాల్గొని మాట్లాడారు. ఈ నెల 6న పార్టీ ఆవిర్భావ దినోత్సవం, 14న భారత రత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమాల నిర్వహణపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు బల్మూరి వనిత, చల్లా నారాయణ రెడ్డి, కన్నం ఎంకన్న, కోమల మహేష్ తదితరులున్నారు.

## అంగన్వాడిల ఆధ్వర్యంలో శ్రీమంతాల వేడుకలు

బీర్పూర్ ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లోని సెక్టార్ పరిధిలో కొల్వాయి గ్రామంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ ఆధ్వర్యంలో గ్రామంలోని గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాల వేడుక నిర్వహించడం జరిగిందని ఐసిడిఎస్ సూపర్వైజర్ శైలజ తెలిపారు.గర్భిణీ బాలింతలు ప్రతిరోజు అంగన్వాడి కేంద్రంలో ఇచ్చేటువంటి ఒక పూట సంపూర్ణ భోజనాన్ని తీసుకోవాలని ప్రతినెల వారి యొక్క మరియు పిల్లల యొక్క ఎత్తులు బరువులు తీసి వారి యొక్క పోషణ స్థితిని తెలుసుకోవాలని వివరించడం జరిగిందిని అంగన్వాడీలలో లభించే పౌష్టిక ఆహారం తీసుకోవడం ద్వారా బలమైన ఆరోగ్యమైన పిల్లలకు జన్మనివ్వడానికి దోహదపడుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి రాహుల్ , ఏ.ఎన్.ఎం ఆశ మరియు అంగన్వాడీ టీచర్స్ లింగమ్మ ప్రబలత ,యశోద, లక్ష్మి ్మ, ఆయాలు తల్లులు పిల్లలు పాల్గొనడం జరిగింది.

## వృద్ధుల ఫిర్యాదులపై విచారణలు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త :



వయో వృద్ధులను నిరాదరిస్తున్న కుమారులపై వయోవృద్ధుల సంరక్షణ చట్టం కింద చర్యలు తీసుకోవాలని జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ కు వివిధ గ్రామాల వృద్ధులు ఫిర్యాదులు చేశారు. ఈ మేరకు ఆర్డీవో అదేశాల మేరకు శుక్రవారం ఆర్డీవో కార్యాలయంలో ఏ.ఓ.తఫజుల్ హుస్సేన్ విచారణలు నిర్వహించారు.మల్యాల మండలం పోతారం గ్రామానికి చెందిన నిమ్మ నర్సయ్య, ఎండపల్లి మండలం అంబారిపేట్ గ్రామానికి చెందిన జిల్లెల మల్లమ్మ ,గొల్లపల్లి మండల కేంద్రానికి ఈడగోటి రాజయ్య , సారంగాపూర్ మండల కేంద్రానికి ఏలూరి మల్లవ్వల తదితర,వివిధ మండలాల గ్రామాల ఫిర్యాదు దారుల కుమారులను, కూతుర్లను,కోడళ్లను,అల్లుళ్ళను, మనుమలను,మనుమ రాళ్లను విచారించారు. విచారణలకు ముందుగా వృద్ధులైన తల్లిదండ్రులను పోషించకుండా నిరక్ష ్యం చేస్తున్న వారి కుమారులకు,కోడళ్లకు,కూతుర్లకు,అల్లుళ్ళకు 2007 సంరక్షణ చట్టం,నియమావళి 2011 , సెక్షన్ 24 పై సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ కౌన్సిలింగ్ చేశారు.ఆ తల్లిదండ్రుల పక్షాన సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ వాదనలు వినిపిస్తూ వారికి వృద్ధుల సంరక్షణ చట్టం కింద న్యాయం చేయాలని కోరారు. జగిత్యాల మండలం ధర్మారం గ్రామానికి చెందిన దండిగే లక్ష్మీ అనే వృద్ధ తల్లిని,తండ్రి బాలమల్లు ను పోషించకుండా కొడుతూ,చంపుతనని బెదిరింపులకి గురిచేస్తున్న వారి పెద్ద కొడుకు పై జగిత్యాల రూరల్ పోలీసు స్టేషన్లో సెక్షన్ 24 ప్రకారము ఎఫ్.ఐ.ఆర్.నెంబర్.340/2024 తేదీ.2972024 ద్వారా క్రిమినల్ కేసు నమోదు అయిందని,అలాగే జగిత్యాల డివిజన్ లో ఒక కుమారునికి 6 మాసాల జైలు శిక్షతో పాటు జరిమాన ఆర్డీవో విధించిన విషయాన్ని వివరిస్తూ హరి ఆశోక్ కుమార్ ఆ కొడుకులకు, కోడళ్లకు, కూతుర్లకు,మనుమలకు కౌన్సి లింగ్ నిర్వహించారు. విచారణకు హాజరు కాని వారిపై చట్టపర చర్యలు ఉంటాయని ఏ.ఓ.తఫజుల్ హుస్సేన్ హెచ్చరించారు. .ఈ విచారణలో తెలంగాణ అల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, కౌన్సెలింగ్ అసిస్టెంట్స్ వెల్ముల ప్రకాష్ రావు, గౌరిశెట్టి విశ్వనాథం,ఎఫ్.ఆర్.ఓ.కొండయ్య ,వృద్ధుల సంరక్షణ విభాగం సహాయకురాలు పద్మజ ,తదితరులున్నారు.

# మున్సిపల్ కమిషనర్ మోహన్‌కు ఘన సన్మానం

మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలో ఆస్తి పన్నుల వసూల్లో రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన మొదటి పది మున్సిపాలిటీలలో మెట్ పల్లి మున్సిపాలిటీకి అవార్డు, ప్రశంసా పత్రం లభించింది. ఇందుకుగాను కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు ఆదేశాల మేరకు మెట్ పల్లి టౌన్ యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జెట్టి లక్ష్మణ్ మెట్ పల్లి మున్సిపల్ కమిషనర్ మోహన్ ను ఆస్తి పన్నుల విషయంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి నందుకు వారిని శుక్రవారం ఘనంగా సన్మానిం చడం జరిగింది. ఇక ముందు కూడా మెట్ పల్లి మున్సిపాలిటీ అన్ని రంగాలలో ఇటు రాష్ట్రంలో మరియు అటు కేంద్రంలో కూడా వివిధ కార్యక్రమాలలో ముందుంచే విధంగా కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలు ఉంటాయని జెట్టి లక్ష్మణ్ తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల యువజన అధ్యక్షులు పుల్లూరి వెంకటేష్, సేవదల్ జిల్లా అధ్యక్షులు నాయిని సురేష్, సాయిరెడ్డి, రమేష్, మహేష్, మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

**మున్సిపల్ కార్మికుల ఆధ్వర్యంలో....**

శుక్రవారం ఆస్తి పన్ను వసూళ్లలో రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మొదటి పది మున్సిపాలిటీల్లో మెట్పల్లి మున్సిపాలిటీ అవార్డు అందుకున్న సందర్భంగా మున్సిపల్ కార్మికుల ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ టి మోహన్ ఘనంగా శాలువలతో సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆర్ఐ అక్షయ్ కార్మిక సంఘం అధ్యక్షుడు బర్ల లక్ష్మణ్ లంక శ్రీకాంత్ లోకిని మహేష్ కుమార్ సుమన్ ముజీబ్ నిజాం అశోక్ పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు

# మెట్‌పల్లి వార్త




## భక్తులకు అసౌకర్యాలు కలగకుండా చూడాలి

**కమీషనర్ మోహన్**

మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త:



ఆదివారం శ్రీరామనవమి పండుగ పురస్కరించుకొని ఎస్సారెస్పీ క్యాంప్ లో గల శ్రీ కోదండ రామాలయం లోపల బయట పరిసరాల్లో పారిశుద్ధ్య పనులను మున్సిపల్ కమిషనర్ టి మోహన్ పర్యవేక్షి ంచినారు కమిషనర్ మాట్లాడుతూ ఆలయ పరిసరాల్లో పరిశుభ్రంగా ఉంచాలని బ్లీచింగ్ పౌడర్ చల్లాలని ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని సిబ్బందికి ఆదేశించడం జరిగిందని తెలిపినారు పట్టణంలో గల మిగతా ఆలయాల్లోనూ పారిశుద్ధ పనులు చేపట్టాలని తెలిపినారు ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు ముజీబ్ నిజాం అశోక్ వీ నరేష్ పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్‌కు సిబ్బంది ఘన సన్మానం

మెట్‌పల్లి, ప్రభాతవార్త:

ఆస్తి పన్ను వసూల్లలో మెట్ పల్లి మున్సిపాలిటీకి అవార్డ్ వచ్చినందుకు గాను కమిషనర్ మోహన్ ను శుక్రవారం మున్సిపల్ కార్యాలయం సిబ్బంది ఘన సన్మానం చేశారు. 202425 ఆర్థిక సంవత్సరం యొక్క ఆస్తి పన్ను వసూలు లో 88.83 శాతం ఆస్తి పన్ను వసూలు చేసి, కమిషనర్, డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శ్రీదేవి చేతుల మీదుగా అవార్డ్ అందుకోవడం గర్వించదగ్గ విషయమని సిబ్బంది పేర్కొన్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ మోహన్, రెవెన్యూ, కలెక్షన్ టీం మెంబెర్స్ ని అభినందిస్తూ.. పట్టణ ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించడం వలన మన మెట్ పల్లి మున్సిపాలిటీకి అవార్డు లభించిందని, అలాగే బిల్ కలెక్టర్లు పన్నులు వసూలు చేసి రాష్ట్ర స్థాయిలో మన మెట్ పల్లి మున్సిపాలిటీ ప్రత్యేకత చాటారని సిబ్బందిని కొనియాడారు. రాబోవు రోజుల్లో ఇలాగే పనిచేసి ముందంజలో ఉండాలని తెలిపారు. ఈకార్యక్రమంలో మేనేజర్ వెంకట లక్ష్మి, రెవెన్యూ ఆఫీసర్ మీర్జా అజ్మతుల్లా బెగ్, ఆర్.ఐ లు అక్షయ్, రాజేందర్, జెఏఓ



రమేష్, శానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, సీనియర్ అసిస్టెంట్ లు, బిల్ కలెక్టర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడీలో గర్భిణీలకు శ్రీమంతం

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



పట్టణంలోని 12వ వార్డు అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు శుక్రవారం శ్రీమంత కార్యక్రమం నిర్వహించగా.. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మహ్మద్ షాఖీర్ సిద్ధికి పాల్గొని గర్భిణీలకు ఫలహారాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం గర్భిణీల ఆరోగ్యం కోసం అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టిక ఆహారాన్ని అందిస్తుందని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ ప్రతిభ, టీచర్ గంగలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## బర్రెలకు.. బాలామృతం

**పిల్లలకు చేరాల్సిన అంగన్వాడీ బాలామృతం పక్కదారి.**

మెట్ పల్లి, ప్రభాతవార్త:



అంగన్వాడీ కేంద్రాల ద్వారా సరఫరా చేసే బాలామృతం బర్రె(గేదె)లకు చేరుతుందనడానికి నిదర్శనం పై చిత్రం. వివరాల్లోకి వెళితే.. అంగన్వాడీ కేంద్రాల్లో 7 నెలల నుండి 3 సంవత్సరాల పిల్లలకు అందించే బాలామృతం ప్యాకెట్లలో మెరుగైన పోషకాహారం ఉండటంతో పాటు, ఇది గోధుమ, శనగపప్పు, పాలపొడి, నూనె, చక్కరతో తయారు చేయబడుతుంది. ఇట్టి ఆహారం పిల్లలకు వయసును బట్టి ఆహార మోతాదు నిర్ణయిస్తారు. కాగా ఇంత మంచి బలవర్ధక పోషకాహారం అయిన బాలామృతం పట్టణంలోని ఓ బర్ల కేంద్రంవద్ద బర్లకు దాణా గా ఉపయోగిస్తున్నారు. ఇట్టి ప్యాకెట్ లు పక్కదారి పట్టడానికి కారణం సంబంధిత అధికారుల నిరక్ష్య ధోరణికి నిదర్శనమే అని పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు.



## కనగర్తిలో సన్న బియ్యం పంపిణీ

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండలంలోని కనగర్తి గ్రామంలో శుక్రవారం సన్న బియ్యం పంపిణీ చేశారు ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ పేద ప్రజలను దృష్టిలో పెట్టుకోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వములోని తెలంగాణా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్నబియ్యం పంపిణీ ప్రారంభోత్సవంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి ఆదేశానుసారం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొని రేషన్ డీలర్ షాపు వద్ద కార్డు హోల్డర్ కు సన్న బియ్యం పంపిణీ చేయడం జరిగిందని వారన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చొప్పరి రాజయ్య కసిరెడ్డి మహేందర్రెడ్డి ఊడిగే సదయ్య పరుపాటి రమణారెడ్డి తాళ్లపల్లి శ్రీనివాస్ తో పాటు గౌడ సంఘం నాయకులు వివిధ పార్టీల నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయంలో సమీక్ష సమావేశం

ప్రభాతవార్త ఎలిగేడు:



గ్రామాల్లో సమస్యల పరిష్కారం కోసం తీసుకోవాల్సిన చర్యలపై శుక్రవారం ఎలిగేడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో భాస్కరరావు పంచాయతీ కార్యదర్శులు అధికారులతో సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు రాజీవ్ యువ వికాస ఇందిరమ్మ ఇల్లు పెన్షన్ల వివరాలు ఇంటి పన్నుల వసూళ్లపై ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు గ్రామాల్లో ఉపాధి హామీ పనులు నర్సరీల నిర్వహణ వేసవిలో మంచి నీటి ఎద్దడి రాకుండా తీసుకోవలసిన చర్యలపై సమీక్షి ంచారు గ్రామాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు ఈ సమీక్ష సమావేశంలో ఎంపీ ఓ కిరణ్ ఏఈ జగదీశ్వర్లతో పాటు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు

## పేరుకే సన్నబియ్యం పంపిణి

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



పేరుకే సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తున్నారని బిజెపి మండల అధ్యక్షుడు బాయిలింగా రెడ్డి ఆరోపించారు. మండల కేంద్రం లో శుక్రవారం బీజేపీ మండల అధ్యక్షులు బాయి లింగారెడ్డి మాట్లాడుతూ పేదలకు రేషన్ దుకాణాల ధ్వారా సన్నబియ్యం పంపిణి కార్యక్రమం అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం తుతు మంత్రంగా పంపిణి చేసిందని అన్నారు. సగానికి పైగా లబ్ధిదారులకు పంపిణి జరగలేదని కాంగ్రెస్ నాయకులు ఫోటోలకోసమే చేసినట్లు ఉందని, పూర్తి స్థాయి లో సన్నబియ్యని ప్రతి లబ్దిదారుని అందిచలని పేదల కడుపు నింపాలని అన్నారు. ప్రధాన మంత్రి అన్న యోజన ద్యారా గత 6 సంవత్సరలుగా పేదలకు ఉచ్నితగా రేషన్ బియ్యంని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కరోనా కష్టం కాలం నుంచి ఉచ్నితగా పంపిణి చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఏ ఒక హామీ కూడా నెరవేర్చలేదని అన్ని పథకాలు సగం సగం చేస్తుందని రైతు ఋణ మాఫీ, ఇందిరమ్మ ఇల్లు, రైతు బందు, రేషన్ కార్డు, ప్రతి మహిళా కు 2500 ఇస్తామని ఇవ్వకుండా ఇలా ప్రతి హామీ అమలు చేయకుండా పబ్బ కడుతు వున్నారని, రానున్న స్థానిక ఎన్నికల మీ ప్రభుత్వంనికి తగిన గుణపాఠం ప్రజలు చెప్తారని అన్నారు.

## వ్యవసాయ విస్తీర్ణ అధికారికి సన్మానం

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



ఇబ్రహీంపట్నం మండలంలోని డబ్బా గ్రామానికి నూతనంగా వచ్చిన వ్యవసాయ విస్తీర్ణ అధికారి సాయికృపాను డబ్బా గ్రామ రైతులు ఘనంగా స్వాగతించి సన్మానాన్ని చేశారు. నూతనంగా వ్యవసాయ విస్తీర్ణ అధికారిగా డబ్బా గ్రామానికి శుక్రవారం రావడంతో రైతులు మర్యాదపూర్వకంగా స్వాగతించి ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయిల్ ఫామ్ పంట సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. వ్యవసాయ విస్తీర్ణ అధికారులు వినోద్, సాగర్ లు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు పుప్పాల నర్సయ్య, లింగంపల్లి గంగాధర్, భూస రాజేశ్వర్, గ్రామఅభివృద్ధి కమిటీ చైర్మన్ జానశంకర్, కోటి అరుణ్, గోపి రాజేందర్, రాడే అశోక్, ఒల్లాడపు దేవన్న, తదితరులు పాల్గొన్నారు.

# అసమర్ధత కాంగ్రెస్ సర్కార్ పై ఇక పోరాటమే

## స్థానిక సమస్యలపై ప్రజా ఉద్యమాలు నిర్మించాలి

## బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్వీ సుభాష్

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త



ప్రజా వ్యతిరేఖ విధానాలను అనుసరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై పోరాటం చేయాలని బీజేపీ అధికార ప్రతినిధి ఎన్వీ సుభాష్ పిలుపునిచ్చారు. శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి అధ్యక్షతన, బిజెపి జిల్లా స్థాయి పదాధికారుల సమావేశానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి సుభాష్ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి చెన్నమనేని వికాస్ రావు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేలా ఉద్యమ కార్యచరణ రూపొందించి ముందుకు వెళ్లాలని బిజెపి నిర్ణయించి ందని , రైతు వ్యవసాయ కూలీలు, మహిళలు, నిరుద్యోగ, యువత ఇలా అన్ని వర్గాల ప్రజల సమస్యలపై పోరాడాలని తీర్మానించిదన్నారు. రాబోవు రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అడుగడుగున నిలదీసి ఒత్తిడి తీసుకువచ్చేలా ఆయా అంశాలపై ఆందోళన నిరసనలకు సిద్ధం కావాలని తీర్మానించిందన్నారు కోట్లాది మంది భారతీయుల ఆకాంక్షలను నెరవేరుస్తూ, అనుక్షణం విలువలతో కూడిన రాజకీయాలు చేస్తూ.. ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా అవతరించిన బీజేపీ పార్టీ అని గుర్తుకు చేస్తూ...రాబోయే రోజుల్లో ఏప్రిల్ 6 తేదీన బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం మరియు సంస్థాగతంగా చేయవలసిన కార్యక్రమాలపై, భారత రాజకీయాల్లో బిజెపి తీసుకొచ్చిన సంస్కరణలు, ప్రధానమంత్రి నరేంద్రమోదీ గారి నేతృత్వంలో గత 10 సంవత్సరాల కాలంలో వికసిత్ భారత్ దిశగా ప్రయనిస్తున్నా విధానాన్ని వివరించారు రాబోయి కార్యక్రమాలు పైఈ నెల 6 న బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం,11న జ్యోతిరావు పూలే జయంతి,14 న భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా విగ్రహాల వద్ద స్వచ్ఛతా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మండలాల, డివిజనుల వారిగా క్రియాశీలక కార్యకర్తల సమావేశాలు, గావ్ చలో, బస్తి చలో అభియాన్ వంటి కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జిల్లా అధ్యక్షులు గోపి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు అల్లాడి రమేష్ , బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుమ్మరి శంకర్ ,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మ్యాన రాంప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శిలు రేగుల మల్లికార్జున్ ,కరీంనగర్ పార్లమెంటు కో కన్వీనర్ రవీందర్ మరియు దశరథం బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు రాగుల రాజిరెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలు పల్లం అన్నపూర్ణ , ఎస్సీ మోర్చా అధ్యక్షుడు చంటి మహేష్ , ఎస్టి మోర్చా అధ్యక్షుడు కోనేటి సాయిలు కన్వీనర్లు సిరికొండ శ్రీనివాసు కో కన్వీనర్ రేగుల సంతోష్, మల్లారెడ్డి ఉపాధ్యక్షుడు శీలం రాజు సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్ మాజీ మహిళా మోర్చా అధ్యక్షురాలు బరకం లక్ష్మీ మ్ర వివిధ మండలాల అధ్యక్షులు మండల కన్వీనర్లు కో కన్వీనర్లు మరియు బిజెపి సీనియర్ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## శాంతినగర్ టు గర్జనపల్లి పాదయాత్ర విజయవంతం

వీర్నపల్లి ప్రభతా వార్త //



కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూత శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజు కాంగ్రెస్ పార్టీ భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం చేపట్టి జై బాపు, జై భీం, జై సం విధాన్ కార్యక్రమంలో భాగంగా మండలంలో ని శాంతినగర్ గ్రామం నుండి వన్పల్లి,సీతారాం నాయక్ తండా, జవహర్ లాల్ నాయక్ తండా గర్జనపల్లి వరకు ప్రధాన రహదారి గుండా పాదయాత్ర నిర్వహించడం జరిగింది ఇట్టి పాదయాత్ర సందర్భంగా ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేసి అంబేద్కర్, మహాత్మ గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ప్రతి కార్యకర్త కాంగ్రెస్ పార్టీ జండాతో అలాగే మహాత్మ గాంధీ, అంబేద్కర్ చిత్రపటాలతో పాదయాత్ర నిర్వహించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు భవిష్యత్తు తరాలకు రాజ్యాంగ ఫలాలు అందాలంటే మతోన్మాద భాజపా పార్టీ నుండి రాజ్యాంగన్ని రాక్షంచాలని అన్నారు, కార్యక్రమంలో రాములు నాయక్,బొంగు తిరుపతి, భూక్య సంతోష్ నాయక్,బానోత్ రాజు నాయక్ భూక్య మదన్,భూక్య సంతోష్, నందగిరి శ్రీనివాస్, రాకేష్, ప్రకాష్ నాయక్,ఏ ఎం సి సంతోష్ నాయక్, రవీందర్, నక్క శ్రీను, కన్నం దేవరాజు, దార్ల తిరుపతి, లచ్చయ్య, జోగుల కాంతయ్య, దేశారాజు కుమార్, జ్యోగినిపెల్లి మల్లేశం, బాబు, అన్ని గ్రామాల గ్రామాశాఖ అధ్యక్షులు వివిధ హోదాల్లో ఉన్న నాయకులు కార్యకర్తలు మహిళలు అధికా సంఖ్యలో పాదయాత్రలో పాల్గొన్నారు

## నాల్గవ రోజుకు చేరిన పవర్లూమ్ వార్పిన్ వైపని కార్మికుల సమ్మె

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



ప్రభుత్వం ఉత్పత్తి చేస్తున్న మహిళా సంఘాల చీరలు కార్మికుల కూలి వేతనం పెంచాలని చేస్తున్న సమ్మె శుక్రవారం నాలుగో రోజు చేరిందని సిఐటియు నాయకులు రమేష్ అన్నారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ కార్మికుల ఉపాధి కోసమా,యజమానుల జేబులు నింపడం కోసమా ప్రభుత్వం ఆర్డర్లు ఇవ్వడం ఎవరికోసం అన్నారు.యజమానులకు బట్ట ధర ప్రభుత్వం నిర్ణయించి. కార్మికుల కూలి నిర్ణయం యజమానులపై వదిలేయడం ఎంతవరకు సమంజసం అన్నారు. నాలుగు రోజుల నుండి కార్మికులు కూలి కొరకు పెద్ద ఎత్తున సమ్మె చేస్తుంటే ప్రజాప్రతినిధులు అధికారులు నుండి ఎలాంటి స్పందన లేదన్నారు. యజమానులకు ఏదైనా సమస్య ఉంటే వెంటనే అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించింది పరిష్కారం చేయడం జరుగుతుందన్నారు. యజమానులు పాలిస్టర్ కూలి తగ్గించి కార్మికులను శ్రమదో పని చేస్తున్న మహిళా సంఘాలకు సంబంధించిన చీరల కూలీ నిర్ణయించక పోయినా కూడా ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేదన్నారు. ప్రభుత్వం నేత కార్మికుల కోసం ఆదుకుంటామని వారికి మెరుగైన వేతనం వచ్చే విధంగా ఉపాధి కల్పిస్తామని చీరలు ఉత్పత్తి చేస్తున్నామని పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నారు కానీ ఆచరణ లేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కోడం రమణ ఎల్లారెడ్డి అన్నదాత గణేష్ సిరిమల సత్యం. కుమ్మరి కుంట కిషన్. నక్క దేవదాస్.వెలిగేటి శ్రీను ఒగ్గు గణేష్ జగదీష్. గుండు రమేష్ బెజిగాం. సురేష్ భాష.శ్రీధర్ ఉడుత రవి మచ్చ వేణు ప్రవీణ్ సబ్బని చంద్రకాంత్ సబ్బరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

పట్టణంలోని నారాయణ పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే ప్రిన్సిపాల్ జిమోల్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులతో పాటు ఈ చామ్స్ విద్యార్థులు ఉన్నారు . ప్రతి విద్యార్థికి కాన్వకేషన్ సర్టిఫికెట్స్ ముఖ్యఅతిథిలా జి ఎం గోపాల్ రెడ్డిచేతుల మీదుగా అందించారు . అనంతరం విద్యార్థులు ఆటపాటలతో పాటు నృత్యాలు చేశారు .ఈ కార్యక్రమంలో డీజీఎం వెంకటరమణారెడ్డి ఏజిఎం చైతన్య రావు ఆర్ఐ సత్యం రావు , కోఆర్డినేటర్స్ శ్రావణి , రవళి , ప్రియ , అకాడమిక్ డీన్ మహేష్ ఏవో రాజేశం , వైస్ ప్రిన్సిపల్ రజిత , చైతన్య , ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు







## ఘనంగా సీతారాముల నూతన విగ్రహాలు ఊరేగింపు

.తంగళ్ళపల్లి ప్రభాతవార్త.



.తంగళ్ళపల్లి మండలం రామన్న పల్లె గ్రామంలో నూతన సీతారాముల విగ్రహాలను హనుమాన్ భక్తులు అంగరంగ వైభవంగా ఊరేగించారు.సీతారాముల విగ్రహాలను ట్రాక్టర్ లో ఉంచి గ్రామంలోని పురవీధుల గుండా ప్రత్యేక పూజలు, భజనలతో ఊరేగింపు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హనుమాన్ భక్తులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

## మాస్టర్ మైండ్ విద్యార్థులకు ఎక్స్ ఫ్లోరా అవార్డ్స్

సిరిసిల్ల టౌన్ప్రభతా వార్త //




త్త పట్టణంలోని మాస్టర్ మైండ్ పాఠశాల విద్యార్థులకు ఎక్స్ ఫ్లోరా అవార్డ్స్ శుక్రవారం హైదరాబాదులో రవీంద్ర భారతి లో ఎక్స్ ఫ్లోర్ అవార్డ్స్ కార్యక్రమం అందుకున్నారు. ముఖ్య అతిథులుగా జెడి లక్ష్మీ మ్రనారాయణ ది మాస్టర్ మైండ్స్, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ చైర్మన్ రాజు సంగాని , కల్నల్ శ్రీనివాస రావు , ప్రొఫెసర్ విశ్వం చేతుల మీదుగా విద్యార్థులు అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ పిల్లల యొక్క ప్రతిభను కొనియాడారు. విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీసి సృజనాత్మకత ఆలోచనలకు పదును పెట్టేందుకు పాఠశాలలో మరిన్ని ఖిజిజ్ఞాసఖి పోటీలు నిర్వహిస్తూ వారి అభివృద్ధికి మరింత కృషి చేయాలని అన్నారు.

## ప్రభుత్వ అధికారులు సహకరించాలి

వీర్నపల్లి ప్రభాత వార్త //



రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీషన్ చైర్మన్ ను శుక్రవారం రోజు కలిసిన మాజీ నక్సలైట్రాజన్న సిరిసిల్ల జిల్లా మారుమూల వీర్నపల్లి మండలం గర్జనపల్లి గ్రామానికి చెందిన గుంటుకు రవి (అలియాస్) అశోక్ తండ్రి ఎల్లయ్య, ఎస్సీ(మాదిగ) కులానికి చెందిన రవి అలియాస్ అశోక్ 1998 నుండి 2003 వరకు పీపుల్స్ వార్ దళం (ఎల్ జిఎఫ్) ఏరియా మద్దిమల్ల సిఓగా వివిధ హోద లల్లో పనిచేశాడాని 2003 సంవత్సరంలో జనజీవన స్రవంతిలో కలిసి లొంగిపోయారు మాజీ నక్సలైట్లకు అప్పటి ప్రభుత్వం పునరావాసం కింద 5 ఎకరాల భూమి, 3 లక్షల నగదు ఇస్తామని రివర్డ్ ప్రకటించడం జరిగిందాని ఇట్టి ప్రకటనకు ఆకర్షితుడై తేది: 09012003 రోజున అప్పటి వరంగల్ ఐజి సమక్షంలో లొంగిపోవడం జరిగింది ప్రభుత్వం ప్రకటించిన రివర్డ్ను పోలీస్ శాఖ వారు అనుమతించారు కానీ అప్పటి నుండి నేటి వరకు జిల్లా కలెక్టర్ కార్యాలము ప్రభుత్వ అధికారుల చుట్టు తిరిగిన 5 ఎకరాల భూమి, 3 లక్షల నగదు ఇవ్వలేదని తనకు ఎలాంటి భూమి, ఇల్లు లేక చాల దీనమైన పరిస్థితులల్లో జీవస్తున్నానాని అన్నారు తన ఫైల్ను పరిశీలించి ప్రకటించినటువంటి రివర్డ్ ను ఇప్పించాలని అధికారులను కోరుతున్నారు

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉచిత కంప్యూటర్ శిక్షణ

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**

జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో తేది 07.04.2024 సోమవారం ఉదయం 10 గంటల నుండి " కంప్యూటర్ ఫన్డమెంటల్స్"" లో వేసవి ఉచిత శిక్షణ తరగతులు ప్రారంభమవుతాయని కళాశాల ప్రిన్సిపాల్ డా.బి. రమేష్ తెలిపారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న విద్యార్థిని, విద్యార్థులతో పాటుగా ఉత్సాహవంతులైన ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలకు హాజరైనా విద్యార్థిని, విద్యార్థులు 7 వ తేదిన కళాశాలలో కంప్యూటర్ విభాగ శాఖాధిపతి వి. కిరణ్ కుమార్, డా. సుష్మా, డా. రవి ప్రకాశ్ రావు, ఎస్. రమేష్ లను సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకొని తరగతులకు హాజరు కావాలని కోరారు. ఈ అవకాశాన్ని జమ్మికుంట మండల ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలకు హాజరైన విద్యార్థులు వినియోగించుకోవాలని ప్రిన్సిపాల్ డా. రమేష్ తెలిపారు.

## స్నేహ సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

**కమలాపూర్, ప్రభాత వార్త:**

కమలాపూర్ మండలం కానిపర్తి గ్రామంలో బస్టాండ్ కూడలి వద్ద స్నేహ సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలి వేంద్రాన్ని ప్రారంభించారు. దివంగత మాదిరెడ్డి లక్ష్మారెడ్డి, మాదిరెడ్డి ప్రమీల ల జ్ఞాపకార్థం ఈ చలివేంద్రాన్ని




ఏర్పాటు చేశారు. చలివేంద్రం వేడి వేసవి నెలలో ప్రయాణికులకు, స్థానికులకు ఉపశమనం కలిగించాలనే లక్ష్యంతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. సమాజానికి సేవ చేయడానికి, నివాసితుల జీవన నాణ్యతను మెరుగుపరచడానికి స్నేహ సేవ ఫౌండేషన్ యొక్క నిబద్ధతకు ఇది ఒక నిదర్శనం. ఈ కార్యక్రమంలో వర్కింగ్ అధ్యక్షులు జనగాని సుమన్ గౌడ్, సీతారాం రెడ్డి, అశోక్, రామ్ మోహన్, హనుమయ్య, బాలరాజ చేరాలు, అనిత, ఎల్లస్వామి, మొగిలయ్య, సంపత్, శ్రీను, స్వరూప, శ్రీను, రాజలింగు, మొగిలి, సదానందం, ధనంజయ్, ప్రభాకర్, రాజు, తిరుపతి, దినేష్, శ్రీకాంత్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శీతల పానీయాల ఏజెన్సీని తనిఖీ చేసిన పోలీసులు

**-- గడువు ముగిసిన శీతల పానీయాలు**

**-- సీజ్.... కేసు నమోదు**

**కమలాపూర్, ప్రభాత వార్త:**

కమలాపూర్ మండలంలోని శీతల పానీయాల ఏజెన్సీస్ నందు గడువు ముగిసిన శీతల పానీయాలను గ్రామాలలోని షాపులకు సప్లై చేస్తున్నాడని నమ్మదగిన సమాచారం మేరకు శుక్రవారం కమలాపూర్ పోలీసులు మండలంలోని హేమలత శీతల పానీయాల ఏజెన్సీస్ ను తనిఖీ చేశారు. ఏజెన్సీస్ లో తనిఖీ చేయగా సుమారు 15,483 రూపాయల విలువ గల వివిధ రకాల గడువు ముగిసిన శీతల పానీయాలు, స్ప్రైట్, థంప్స్ అప్, లిమ్కా, కోక కోలా, పల్పి ఆరెంజ్, మజా, మినిట్ మేడ్ ఆపిల్ జ్యూస్ వంటి శీతల పానీయాలు దొరికాయి. పోలీసులు వాటిని స్వాధీనం చేసుకొని సీజ్ చేశారు. శీతల పానీయాల ఏజెన్సీస్ ప్రొప్రైటర్ మోటం ప్రకాష్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వీరభద్ర రావు తెలిపారు.



# సీతారాముల కళ్యాణానికి పట్టు వస్త్రాలు...


**- భద్రాద్రి సీతమ్మకు బంగారు పట్టు చీర**

**- ప్రత్యేకంగా రూపొందించిన చేనేత కళాకారుడు వెల్ది హరిప్రసాద్**

**సిరిసిల్ల బ్యూరో, ఏప్రిల్ 04, ప్రభాతవార్త :**

శ్రీ రామనవమి పండుగను పురస్కరించుకుని ఓ యువ నేత కళాకారుడు పది రోజుల పాటు శ్రమించి సీతమ్మకు పట్టు చీరను నేశాడు. సిరిసిల్ల పట్టణానికి చెందిన చేనేత కళాకారుడు వెల్ది హరిప్రసాద్ శ్రీ రామనవమి సందర్భంగా సీతారాములకు పట్టు వస్త్రాలతో పాటు ప్రత్యేకంగా సీతమ్మ కోసం బంగారు పట్టు చీరను రూపొందించాడు. చేనేత మగ్గం పై నేసిన వెల్ది హరిప్రసాద్ చీర నేయడానికి 10 రోజుల పాటు శ్రమించి చీర కొంగులో భద్రాద్రి ఆలయ మూలవిరాట్ దేవతామూర్తులను వచ్చే విధంగా తీర్చిదిద్దాడు. మరియు చీర కింది బార్డర్లో శంకు చక్ర నామాలు, హనుమంతుడు, గరత్మంతుడు వచ్చే విధంగా పొందుపర్చాడు. అలాగే చీర మొత్తం కూడా శ్రీరామ రామ రామేతి రమే రామే మనోరమే సహస్రనామ తత్తుల్యం రామనామ వరాననే అనే శ్లోకం 51 సారి వచ్చే విధంగా నేయడం విశేషం. చీరలో వన్ గ్రామ్ గోల్డ్ జరి పట్టు దారం ఉపయోగించి ఏడు గజాల చీర ఎనిమిది వందల గ్రాములు ఉండేవిధంగా తయారు చేశాడు. ఇలా దేవతామూర్తులకు అరుదైన చీరలు నేస్తూ పలువురు ప్రశంసలు అందుకుంటున్నాడు హరిప్రసాద్. ఈ అరుదైన చీరలను ప్రభుత్వము కొనుగోలు చేసి దేవాదాయ శాఖకు అందించాలని మా చేనేత కలను ప్రోత్సహించాలని మరియు ప్రతి సంవత్సరం సీతారాముల కళ్యాణానికి మా సిరిసిల్ల నేతన్నకు పట్టు వస్త్రాలు నేసే అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రిని ప్రత్యేకంగా హరిప్రసాద్ కోరాడు. గత మూడు సంవత్సరాలుగా సీతారాముల కళ్యాణానికి ప్రత్యేకమైన చీరలు నేస్తున్న హరి ప్రసాదును పలువురు అబినందిస్తున్నారు.







# పేద ప్రజల కడుపు నింపడమే!!

**ప్రజా ప్రభుత్వ లక్ష్యం దేశంలోనే సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ**

**ప్రజా ప్రభుత్వంలో అర్హులైన వారికి సంక్షేమ పథకాలు**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.**

పేద ప్రజల కడుపు నింపటంతో పాటు ప్రజల కళ్ళలో ఆనందం చూడడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, దేశంలోనే ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని, ప్రజా ప్రభుత్వంలో అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందజేస్తామని, త్వరలోనే మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తామని తెలంగాణ ఐటీ,పరిశ్రమల,!! శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. శుక్రవారం మంథని పట్టణం నృసింహ శివ కిరణ్ గార్డెన్ లో ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నిరుపేదలకు ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేసే కార్యక్రమాన్ని తెలంగాణ ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో!! మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ....!! ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నిరుపేదలకు ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేయడం!! చారిత్రాత్మకమని ఆయన అన్నారు. నిరుపేదలకు సన్నబియ్యం పంపిణీ చేయాలని చొరవ తీసుకున్న దేశంలోనే మొదటి రాష్ట్రం మన తెలంగాణ అని తెలిపారు. గొప్ప మానవీయ పథకాన్ని ప్రారంభించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.!! రాష్ట్రం అంతటా!! పిడిఎస్ లో సన్నబియ్యం పంపిణీ ప్రారంభమయ్యిందని తెలిపారు. గతంలో వినియోగదారుల ప్రాధాన్యత తక్కువ ఉన్న దొడ్డుబియ్యం పంపిణీ ఫలితంగా పునఃవిక్రయం మళ్లింపు చర్యలు జరిగేవని దాని వల్ల కోట్లాది రూపాయలు ప్రజాధనం దుర్వినియోగం జరిగిందని తెలిపారు. ప్రజలు!! ఎక్కువగా సన్నబియ్యం ఇష్టపడుతారని, వినియోగం కూడా ఎక్కువగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. సన్నబియ్యం వినియోగాన్ని పెంచడానికి,!! దొడ్డు బియ్యం రీ సైక్లింగ్ ను అరికట్టడానికి చౌక దుకాణాల ద్వారా!! సన్నబియ్యం పంపిణీని ప్రభుత్వం ప్రారంభించినట్లు తెలిపారు. 3.10 కోట్ల మంది లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ కోసం రాష్ట్ర ప్రభుత్వంపై అదనపు ఆర్థిక భారం దాదాపు రూ.2858 కోట్లు అవుతుందని అయిన నిరుపేదలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వంలో!! రేషన్ డీలర్లు భాగస్వాములని, ప్రభుత్వానికి ఎలాంటి ఇబ్బంది రాకుండా సక్రమంగా పంపిణీ చేయాలని, మీ సమస్యలను సానుకూలంగా!! పరిష్కారిస్తామని,!! లబ్ధిదారులకు క్రమం తప్పకుండా సన్న బియ్యం ఇవ్వాలని సూచించారు. నిరుపేదలకు సన్నబియ్యం ఇచ్చేందుకు!! సన్నరకం ధాన్యానికి 2 వేల కోట్ల రూపాయలు బోనస్ ఇచ్చి రైతులకు అండగా నిలిచామని తెలిపారు.!! ప్రతి వ్యక్తికి 6 కిలోలు చొప్పున పంపిణీ చేస్తున్నామని నలుగురున్న కుటుంబానికి నెలకు దాదాపు 1400 రూపాయలు ఆదా జరుగుతున్నట్లు తెలిపారు. మంథని నియోజకవర్గంలో 41,045 మంది కార్డుదారులున్నారని ఈ పథకం అమలుతో 1,17,069 మంది లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరనుందని తెలిపారు. నియోజకవర్గంలో ఇల్లు లేని నిరుపేదలకు 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు. రానున్న 15 రోజుల్లో ఇల్లు లేని నిరుపేదల జాబితా తయారు చేయాలని, అధికారులు అర్హులైన వారికి మంజూరు చేయాలని అన్నారు. నిలువ నీడలేని నిరుపేదలనే ఎంపిక చేయాలని, ఎలాంటి పైరవీలకు తావులేకుండా నిష్పక్షపాతంగా లబ్ధిదారుల ఎంపిక జరగాలని!! అన్నారు. రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా నిరుద్యోగ యువతీ యువకులు స్వయం ఉపాధి కల్పించనున్నట్లు తెలిపారు. ఈ పథకానికి దరఖాస్తు చేయడానికి ఈ!! నెల 14 చివరి తేదీ అని తెలిపారు. మంజూరు ఉత్తర్వులు జారీ తదుపరి యూనిట్లు సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకుని ఆదాయ వనరులు సమకూర్చుటకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దెబ్బతిందని అయినప్పటికి ఇచ్చిన మాట ప్రకారం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో!! జాయింట్ కలెక్టర్ వేణు ఆర్డీవో సురేష్ ఇన్చార్జి తాసిల్దార్ గిరి సింగిల్ విండో చైర్మన్లు కొత్త శ్రీనివాస్ భాస్కరరావు, ఆర్టీఏ మెంబర్ మంథని సురేష్, మున్సిపల్ కమిషనర్ మనోహర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఐలి ప్రసాద్, కాచే శశిభూషణ్, ఒడ్నాల శ్రీనివాస్, పెంద్రు రమ,!! గుండా రాజు లతోపాటు తదితరులు పాల్గొన్నారు



# పదిహేడు నెలలకే పట్టుబట్టి బదిలీ చేశారు

**మండలంలో పాలన విషయంలో చెరగని ముద్ర**

**లా అండ్ ఆర్డర్ కాపాడటంలో వణుకు పుట్టించిన నైజం**

చిగురుమామిడి, ప్రభాతవార్త

కరీంనగర్ జిల్లాలో కేవలం ఒక్క చిగురుమామిడి మండల పోలీస్ స్టేషన్ నుండి ఎస్సై బండి రాజేష్‌ను మాత్రమే బదిలీ చేయించారు. మిగిలిన పోలీస్ స్టేషన్లలో మామూలుగానే ఉంచారు. చిగురుమామిడి ఎస్సై మాత్రమే బదిలీ కావడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. గత పదిహేడు నెలల కిందట చిగురుమామిడి మండలానికి బదిలీపై వచ్చిన ఎస్సై బండి రాజేష్ తనదైన శైలిలో లాఅండ్ ఆర్డర్, శాంతి భద్రతల పరిరక్షణలో ముద్ర వేసి నిత్యం సిబ్బంది సహాయంతో మండలంలో నేరాల నమోదు కట్టడి చేయటంలో సఫలీకృతులైనట్లు తెలిసిందే. వీరి పాలన సమయంలో సుమారు వివిధ రకాలైన దాదాపు 1500 వరకు పిటీషన్లు రాగా వాటిలో కేవలం 300 పైచిలుకు మాత్రమే కేసులు నమోదు అయినట్లు తెలుస్తోంది. తన ఉద్యోగ బాధ్యతలో భాగంగా ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో సమర్ధవంతంగా విధులు నిర్వహించి ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు చేసిన వీరి కృషి అభినందనీయం. ఇక పోలీస్‌స్టేషన్ కు వచ్చిన బాధితులతో నేరుగా మాట్లాడి సత్వర న్యాయం అందించడంలో తనదైన ముద్ర వేశారు. స్టేషన్‌కు వివిధ సమస్యలతో, కారణాలతో వచ్చే బాధితుల సంఖ్య చూస్తే నిత్యం జాతర తలపించే విధంగా స్టేషన్ వాతావరణం కనిపించేది. మిస్సింగ్ కేసులు, దొంగతనంలో దొంగలను పట్టుకోవడంలో వీరి కృషి అభినందనీయం. తెలిసీ తెలియక క్షణికావేశంలో దాడులు చేసుకొని గాయాలతో వచ్చిన వారిలో సైతం నేరానికి విధింపబడే శిక్ష గురించి చెప్పి వారిలో మార్పుకు శ్రీకారం చుట్టి మరొక సారి వారు తిరిగి నేరం చేయకుండా రియలైజ్ చేయించడంలో బండి రాజేష్ స్టైల్ ఆదర్శంగా ఉండటం విశేషం. డీజే చప్పుడు వలన కలిగే అనర్థాలను గురించి ముందే డీజే నిర్వాహకులకు అవగాహన కలిగించి డీజే కట్టడి చేయించడంలో సిబ్బంది సహాయంతో చిగురుమామిడి మండలంలో మార్పు తీసుకురాగలిగారు.

**ఇసుక దందాపై మొదటి నుంచే కఠిన ఆంక్షలు**

చిగురుమామిడి మండలంలో ఎస్సై బండి రాజేష్ హయాంలో నిబంధనలకు విరుద్ధంగా ఇసుక వ్యాపారం సహించేవారు కాదు. వీరి హయాంలో ఇసుక దంపింగ్‌లకు చోటు ఉండేది కాదు. కేవలం ప్రభుత్వ అనుమతులతో మాత్రమే ఇసుక రవాణాకు అవకాశం ఇచ్చేవారు. అక్రమ ఇసుక తరలింపు దారులను పట్టుకొని తగిన చట్టపర చర్యలు తీసుకునే వారు.

**పదిహేడు నెలల కాలానికే బదిలీపై సర్వత్రా విమర్శలు**

చిగురుమామిడి మండలంలో బదిలీల విషయంలో ఏ శాఖలో వేలుపెట్టకుండా కేవలం పోలీస్ శాఖలో మాత్రమే యథేచ్ఛగా బదిలీలు చేయిస్తున్నారు. లాఅండ్ ఆర్డర్‌ను కంట్రోల్ పెట్టడానికా ? లేదా పోలీస్ శాఖను చేతిలో పెట్టుకోవటానికా ఈ బదిలీలు అని మండల ప్రజలు బహిరంగంగానే చర్చలు చేస్తున్నారు. తమ మాట వినడం లేదని, తాము చెప్పినట్టు అధికారి నడుచుకోవడం లేదనే హక్కుసుతో మాత్రమే చిగురుమామిడి మండలంలో బదిలీల పర్వం కొనసాగుతుందా అని గొణుగుతున్నారు.

**సంవత్సరాల నుండి వేలాడుతున్న వారికి బదిలీ ఏదీ ?**

చిగురుమామిడి మండల పోలీస్ స్టేషన్‌లో పది సంవత్సరాల పైబడి విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి బదిలీలేవి ? ఏండ్ల నుండి స్టేషన్ పట్టుకొని వేలాడుతున్న వారిని ఎందుకు బదిలీ చేయడం లేదని మండల ప్రజలు ప్రశ్నించడం గమనార్హం. అంటే అనుకూలంగా ఉంటే ఒక రకం, వ్యతిరేకంగా పనిచేస్తే మరొక రకం అన్నమాట. ఇందులో మాత్రం బలై పోయేది మాత్రం చిగురుమామిడి మండల ప్రజలే.



## అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సీతారామచంద్ర స్వామి ఎదుర్కోలు మహోత్సవం

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

రాముడు ధర్మానికి ప్రతీకని, చక్కటి పరిపాలనకు నాంది స్వామివారి పూజా కార్యక్రమాలు చేసిన గాని, చూసినా గాని, విన్నా గానీ, ప్రచారం చేసినా గాని అన్ని రంగాలలో విజయం సాధ్యమవుతుందని చెప్పడంలో



ఎటువంటి సందేహం లేదని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కరీంనగర్ క్రిస్టియన్ కాలనీలోని వారి స్వగృహంలో సప్తగిరి కాలనీలోని కోదండరామస్వామి దేవాలయంలో శ్రీరామనవమి ఉత్సవాల పురస్కరించుకొని నిర్వహింపబడుతున్న వసంతోత్సవాలలో భాగంగా ఎదుర్కోలు మహోత్సవంలో పాల్గొని మాట్లాడారు. లోక కళ్యాణార్థమై శ్రీరాముడు ఉద్భవించాడని, ప్రజల రక్షణకై ఎల్లప్పుడూ ఉంటాడన్నారు. స్వామివారి పూజా కార్యక్రమాలు చేసిన వారికి సకల శుభాలతో పాటు అష్టైశ్వర్యాలు కూడా సిద్ధిస్తాయని చెప్పారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా స్వామివారి ఎదుర్కోలు మహోత్సవాన్ని చాలా చక్కగా, ఘనంగా, శోభయమానంగా వేద మంత్రోచ్ఛారణల మధ్య శాస్త్రోక్తంగా నిర్వహించడం జరిగిందని చెప్పారు. శ్రీరామనవమి సందర్భంగా ప్రతి ఒక్కరూ రామ నామాన్ని జపించాలని, ధర్మాన్ని పాటించి అభివృద్ధికి పాటుపడాలని సూచిస్తూ ప్రజలందరూ ఆరోగ్యంగా, సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,బంధువులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి బాధితులకు న్యూట్రిషన్ కిట్లు పంపిణీ

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

కరీంనగర్ జిల్లా క్షయ నియంత్రణ సంస్థ, జమ్మికుంట టిబి యూనిట్ ఆధ్వర్యంలో వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గ్రామాలలో టిబి మందులు వాడుతున్న వారికి శుక్రవారం జమ్మికుంట పట్టణంలోని ఆరోగ్య ఉపకేంద్రం 1లో నిక్షయ్ పోషణ యోజన పథకంలో భాగంగా వారికి ఈనెల న్యూట్రిషన్ కిట్ నిత్యావసర సరుకులు డాక్టర్ మొలుగు



చందన అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ చందన మాట్లాడుతూ వారికి పోషకాహారం నిమిత్తం నెలకు రూ. 1000 అందించడం జరుగుతుందని, అలాగే వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించి టిబి మందులు పూర్తిగా 6 నెలల కోర్సు వాడితే టిబి వ్యాధి పూర్తిగా నయం అవుతుందని, టిబి వ్యాధి పట్ల ఎవరు అజాగ్రత్తగా ఉండరాదని, అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వం అందించే ఉచిత మందులతో పాటు నెలకు రూ. 1000, న్యూట్రిషన్ కిట్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మొలుగు చందన, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, సూపర్వైజర్ రత్న కుమారి, టిబి సూపర్వైజర్ దేవేందర్ రెడ్డి, ఆరోగ్యశాఖ సిబ్బంది సరళ, మంజుల, సాజిదా, రజిత, రాధ, నరేందర్, ఎస్టీవో తిరుపతి, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటి ఎన్నిక

కమలాపూర్, ప్రభాత వార్త:

శుక్రవారం కమలాపూర్ అంబేద్కర్ భవనంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ యువజన సంఘం హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్ల వినోద్ కుమార్, కమలాపూర్ మండల అధ్యక్షులు పుల్ల హేమంత్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవ



కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇట్టి జయంతి ఉత్సవ కమిటీ అధ్యకుడిగా పుల్ల కొమురయ్య, గౌరవ అధ్యక్షుడుగా మాట్ల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి కొయ్యడ అశోక్, ఉపాధ్యక్షులు శనిగరపు వంశీ, పుల్ల రామస్వామి, మాట్ల రాజు, దేవరాజు కుమార్, కార్యదర్శి ఇసంపల్లి ప్రేమ్ సాగర్, కోశాధికారిగా పుల్ల ఐలయ్య, ప్రచార కార్యదర్శి పుల్ల శ్రీకాంత్, గౌరవ సలహాదారు పుల్ల శ్రీనివాస్, శనిగరపు జనార్ధన్, పుల్ల శోభన్ బాబు, పుల్ల రామస్వామి, పలువురు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు పుల్ల కొమురయ్య మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన అందరికి కృతజ్ఞతలు తెలుపుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు.

## చిగురుమామిడి ఎస్సైగా సందెబోయిన శ్రీనివాస్

చిగురుమామిడి, ప్రభాత వార్త:

చిగురుమామిడి మండల నూతన ఎస్సైగా కరీంనగర్ నుండి బదిలీపై సందబోయిన శ్రీనివాస్ శుక్రవారం రోజున విధుల్లో చేరి ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన బండి రాజేష్ బదిలీపై కరీంనగర్ వెళ్లారు.

## రోగుల సేవలో నర్సుల పాత్ర కీలకం కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

ఆస్పత్రుల్లో రోగులకు సేవ చేయడంలో నర్సుల పాత్ర కీలకమైనదని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కరీంనగర్ ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో చదవబోతున్న మొదటి సంవత్సరం విద్యార్థుల ప్రతిజ్ఞ కార్యక్రమం గణేష్ నగర్ లోని ఫంక్షన్ హాల్ లో శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేశారు. విద్యార్థుల ప్రతిజ్ఞలో పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ రోగి కోలుకోవడంలో నర్సుల పాత్ర ముఖ్యమైనదన్నారు. మానవతా దృక్పథంతో వారు సేవలందించాలని సూచించారు. నర్సింగ్ విద్యను పట్టుదలతో అభ్యసించి భవిష్యత్తులో వివిధ హోదాల్లో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఆర్.ఎం.ఓ నవీనా, నర్సింగ్ సూపరింటెండెంట్ నిర్మల,



# మైనర్లు డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు తప్పవు.. ఎసిపి శ్రీనివాస్‌జీ

## బిడ్డలపై.. తల్లిదండ్రులు దృష్టి సారించాలి..

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:*

మైనర్లు, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారు డ్రైవింగ్ చేస్తే చట్టపరంగా చర్యలు తప్పవని కరీంనగర్ జిల్లా హుజురాబాద్ సబ్ డివిజన్ పోలీస్ కమీషనర్ సిహెచ్ శ్రీనివాస్‌జీ తల్లిదండ్రులకు, మైనర్లలైన పిల్లలకు హితబోదచేసారు. శుక్రవారం హుజురాబాద్ సబ్ డివిజన్ పరిధిలో నెంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు నడుపుతున్న వారిని, మైనర్లను ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, గుర్తించి వాహనాలతో పాటు వారిని ఠాణాలకు తీసుకువచ్చి, వారి తల్లిదండ్రులను పిలిపించి, జరగబోయే అనర్థాలపై ఎసిపి శ్రీనివాస్ జీ వారికి వివరించారు. ప్రతి వాహనానికి మోటార్ వాహనచట్ట నిబంధనల ప్రకారంగా అన్ని సరైన పత్రాలు ఉండాలని, ద్విచక్ర వాహనం నడుపుతున్న మేజర్ అయి ఉండాలని, హెల్మెట్ ధరించాలని ఎసిపి అదేశించారు. వాహనాలు నడిపేవారు నిబంధనలు ఉల్లఘించేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని శ్రీనివాస్‌జీ హెచ్చరించారు. కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ అలం ఆధేశాల మేరకు సబ్ డివిజన్ పరిధిలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, నెంబర్ ప్లేట్ లేని వాహనాలు, మైనర్ పిల్లల డ్రైవింగ్‌పై దృష్టి సారించినట్లు తెలిపారు. పోలీసులు తనిఖీలు చేయగా, 16మంది మైనర్‌లు డ్రైవింగ్ చేస్తూ పట్టుబడినట్లు, మరికొందరు వాహనాలకు నెంబర్ ప్లేట్లు లేని 67 వాహనాలను గుర్తించి సీజ్ చేసినట్లు ఎసిపి శ్రీనివాస్‌జీ తెలిపారు. తల్లిదండ్రులను మైనర్లలైన వారి పిల్లలకు సుమారు గంట పాటు చట్టం, దాని విధులు పడే శిక్షలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. వాహనలు నడిపేటప్పుడు తప్పనిసరిగా వారి వెంట వాహనానికి సంబంధించిన అన్ని దృవపత్రాలు ఉండాలన్నారు. వాహనానికి నెంబర్ ప్లేట్ సరిగ్గా లేకున్న నెంబర్ ప్లేట్లపై పిచ్చి పిచ్చి రాతలు రాసిన వాహనాన్ని సీజ్ చేస్తామని ఎసిపి హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారమే నెంబర్ ప్లేట్ ఉండాలని డ్రైవింగ్ చేసేటప్పుడు విధిగా హెల్మెట్ ధరించాలని ఎసిపి సూచించారు. డ్రైవింగ్‌లో హెల్మెట్ ధరించడం వల్ల దురదృష్టవశాత్తు ఎప్పుడైన ప్రమాదం సంబవిస్తే, ప్రమాదాల నుండి ప్రాణాలను కాపాడుకోవచ్చని ఆయన అన్నారు. అలాగే మైనర్‌లకు డ్రైవింగ్‌కు వాహనం ఇస్తే వాహనాన్ని సీజ్ చేసి, చర్యలు తీసుకుంటామని శ్రీనివాస్‌జీ హెచ్చరించారు. డ్రంక్ ఆండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయడంతో పాటు మద్యం తాగిన వారి లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందని ఎసిపి తెలిపారు. తల్లిదండ్రులు తమ బిడ్డలపై ప్రత్యేక నిఘా పెట్టి, వారు ఎక్కడ వెళ్తున్నారు..? ఏం చేస్తున్నారు..? అన్న అంశంపై దృష్టి సారించాలని ఎసిపి శ్రీనివాస్‌జీ తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ సిఐ తిరుమల్‌గౌడ్, రూరల్ సిఐ పులి వెంకట్ గౌడ్, జమ్మికుంట టౌన్ సిఐ వరంగంటి రవి, ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

### రోడ్లపై ధాన్యం పోయకుండా రైతులు సహకరించాలి.. సిఐ

హుజురాబాద్ మండల పరిధిలోని ప్రభుత్వ తారు రోడ్లపై రైతులు ప్రస్తుతం వేసంగి వరి కోతలు మొదలు పెట్టారని వరిధాన్యాన్ని రోడ్లపై ఆరబెట్టకుండా ఇతరత్ర వేరే ప్రదేశాలలో ఆరబెట్టుకోవాలని రోడ్లపై పోయడం వల్ల ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోతున్నాయని, సమస్యను గుర్తించి, రైతులెవ్వరు రోడ్లపై వరి ధాన్యాన్ని పోయకుండా సహకరించాలని హుజురాబాద్ పట్టణ సిఐ తిరుమల్‌గౌడ్ రైతులకు విజ్ఞప్తి చేసారు. శుక్రవారం హుజురాబాద్ మండలంలోని రైతులను ఉద్దేశించి తన కార్యాలయంలో రైతులకు, రైతు సంఘాల నేతలకు విజ్ఞప్తి చేసారు. రోడ్లపై వరిధాన్యాన్ని ఎండబెట్టడం వల్ల వచ్చి, పోయే వాహనాలకు, ప్రజలకు ధాన్యం కనిపించకపోవడంతో, రాత్రిపూట ప్రమాదాలు జరుగుతున్నాయని, గతంలో అనేక మంది మృత్యువాత పడ్డారని సిఐ తిరుమల్ గుర్తు చేసారు. రైతులు పెద్ద మనస్సుతో సహకరించాలని కోరారు.



# హుజూరాబాద్ వార్త

## బాధిత కుటుంబానికి లక్ష ప్రమాద భీమా చెక్కు అందజేసిన సిఐ రవి

*జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:*

గాయత్రి బ్యాంక్ జమ్మికుంట శాఖ యందు శుక్రవారం నిర్వహించిన ఒక కార్యక్రమంలో గాయత్రి బ్యాంకు యొక్క ఖాతాదారుడు తనుగుల గ్రామ నివాసి పైడిపల్లి సురేష్ ప్రమాదవశాత్తు మృతి చెందగా మృతుడికి ది



గాయత్రి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ యందు గల గాయత్రి నిర్భయ సేవింగ్ ఖాతా పై గల ప్రమాద భీమా సౌకర్యం ద్వారా నామిని మృతుని తండ్రి పైడిపల్లి సమ్మయ్య కు ఒక లక్ష రూపాయల ప్రమాద భీమా చెక్కును జమ్మికుంట సిఐ వరంగంటి రవి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా సిఐ రవి మాట్లాడుతూ మధ్యతరగతి వ్యాపార, ఉద్యోగ వర్గ ప్రజలకు గాయత్రి బ్యాంక్ వారు ఋణాలు ఇస్తున్నారని నామమాత్రపు చార్జీలతో ఒక లక్ష రూపాయల ప్రమాద భీమా ద్వారా ఖాతాదారుల కుటుంబాలకు తమ వంతు బాధ్యతని నిర్వర్తించగలుగుతున్నారని అన్నారు. వినియోగదారులకు 24 గంటలు ఏటీఎంలలో నగదు అందుబాటులో ఉంచడం ద్వారా జమ్మికుంట పరిసర ప్రాంత ప్రజల నగదు అవసరాలను తీరుస్తున్నారని తెలిపారు.

## రాష్ట్రస్థాయి అచీవర్ అవార్డు పొందిన హుజూరాబాద్ మున్సిపల్ కమిషనర్

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలో ఆస్తి పన్ను వసూలులో అత్యుత్తమ పనితనం చూపి రాష్ట్రంలో మొదటి స్థానం నిలిచిన హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్యకు హైదరాబాద్ లో అచీవర్ అవార్డు లభించింది. గురువారం రాత్రి హైదరాబాద్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో రాష్ట్రస్థాయిలో ఆస్తి పన్ను వసూలు విషయంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి 100 శాతం ఆస్తి పన్ను వసూలు చేసినందుకుగాను మున్సిపల్ కమిషనర్ సమ్మయ్యకు సిడిఎంఏ శ్రీదేవి ప్రశంసా పత్రాన్ని, అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ సమ్మయ్య మాట్లాడుతూ హుజురాబాద్ మున్సిపాలిటి ఆస్తిపన్ను వసూలులో మొదటి స్థానం పొందేందుకు సహకరించిన మున్సిపల్ ఉద్యోగులు, సిబ్బంది, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఇదే ఉత్సాహంతో హుజురాబాద్ ను మొదటి స్థానంలో నిలిపే కార్యక్రమాలకు మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. కమిషనర్ కు అచీవర్ అవార్డు రావడం పట్ల ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, కాంగ్రెస్ ఇంచార్జీ ప్రణవ్ బాబు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, మేనేజర్ భూపాల్ రెడ్డి, సిబ్బంది, మాజీ కౌన్సిలర్లు హర్షం వ్యక్తం చేశారు.




## జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ పాదయాత్ర

*జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:*

ఏఐసిసి, టిపిసిసి పిలుపు మేరకు శుక్రవారం హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ దిశా నిర్దేశంతో జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ధర్మారం 1వ వార్డు, 2వ వార్డులో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర చేపట్టారు. రాజ్యాంగాన్ని రక్షించే పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని ఈ సందర్భంగా పలువురు నాయకులు అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేశిని కోటి, పొనగంటి మల్లయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు బొంగోని వీరన్న, మారేపల్లి బిక్షపతి తో పాటు మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బుడిగ శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాత సత్యం, ఎండి. సలీం, పోతుల శ్రీనివాస్, ఎండి. సజ్జు, పాతకాల అనిల్, పంజాల అజయ్, దొడ్డే నవీన్, రాజ్ కుమార్, మైస మహేందర్, మేడి మహేందర్, విజయ్, మారేపల్లి ఆంజనేయులు, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.



## హుజూరాబాద్ డిపో ముందు రిటైర్డ్ కార్మికుల ధర్నా

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:*

సుమారు 40 ఏళ్ల పాటు ఉద్యోగులుగా సంస్థకు సేవ చేస్తే, రిటైర్ తర్వాత మా సేవకు గుర్తింపు ఏది అంటూ శుక్రవారం హుజురాబాద్ ఆర్టీసీ బస్ డిపో గేట్ ముందు రిటైర్డ్ కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... 2017 లో సవరించిన రెండు పే స్కేలు ఏరియర్స్, డిఏ ఏరియర్స్ ఇంకా రాలేదని అన్నారు. 2022 నుంచి అందవలసిన లీవ్ ఇన్క్యాస్మెంటు బకాయిలు రావాల్సి ఉందన్నారు. సూపర్ లగ్జరీలలో వృద్ధులైన భార్యా, భర్తలకు ఉచిత ప్రయాణం కల్పించాలని, రిటైర్ మెంట్ కార్మికులు మరణిస్తే దహన సంస్కారాలకు అదే రోజు 30 వేల రూపాయలు అందించాలని, 40 ఏళ్ల ప్రజలకు సేవలందించిన రిటైర్ అయిన వృద్ధ కార్మికులను అనారోగ్యంకు గురైతే వారిని ఇబ్బందులకు గురి చేయకూడదని అన్నారు. ఈ సందర్భంగా ఆర్టీసి ఎండి. సజ్జనార్ కు, ఆర్టీసీ యాజమాన్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ ధర్నాలో ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగులు కార్మికులు వివిఆర్ రెడ్డి, ఎల్. సారయ్య, శుభ వర్ధన్, ప్రభాకర్ రెడ్డి, మార్త రవీందర్, వేల్పుల ప్రభాకర్, పిఎల్ రావు, వీడిరెడ్డి, పిఎస్ రెడ్డి, ఈవిఆర్ నర్సయ్య, జిఎం రెడ్డి, వెంకటస్వామి, అప్పని నారాయణ తదితరులు పాల్గొన్నారు.





# డిస్పెన్సరీలో మందులు సమకూర్చి, మెరుగైన వైద్య సౌకర్యం కల్పించాలి

**రామగుండం ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి గీట్ల లక్ష్మారెడ్డి, నాంసాని శంకర్**

గోదావరిఖని, ప్రభాతవార్త:



ఎన్టీపీసీ ఈఎస్ఐ డిస్పెన్సరీలో కార్మికులకు, వారి కుటుంబాలకు అవసరమైన మందులు సమకూర్చి, మెరుగైన వైద్య సౌకర్యం కల్పించాలని సిఐటియు అనుబంధ రామగుండం ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి గీట్ల లక్ష్మారెడ్డి, నాంసాని శంకర్ డిమాండ్ చేశారు. ఎన్టీపీసీ ఈఎస్ఐ డిస్పెన్సరీని యూనియన్ కమిటీ బృందం శుక్రవారం సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ ల్యాబ్‌లో పేషెంట్స్ కు వ్యాధి నిర్ధారణకు ఉపయోగించే కిట్స్ లేవని, ఫార్మసీలో మందులు లేవని, ముఖ్యంగా ఐదు నెలల నుండి బిపి, షుగర్‌కు రెగ్యులర్‌గా వాడే మందులు లేక పేషెంట్స్ చాలా ఇబ్బందులకు గురవుతున్నారని, వేలాది రూపాయలు వెచ్చించి బయట కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిరదన్నారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఎన్టీపీసీ, ఆర్ఎఫ్‌సిఎల్, రైల్వే, కేశరాం సిమెంట్ కర్మాగారం, మున్సిపల్, వివిధ పరిశ్రమలలో పని చేస్తున్న కార్మికులు 39 వేల ఐపి, వారి యొక్క కంట్రిబ్యూషన్ ప్రతినెల లక్షలాది రూపాయలు చెల్లిస్తున్నారని, కానీ డిస్పెన్సరీలో ప్రభుత్వం మందులు సప్లై చేయకుండా కార్మిక కుటుంబాలను ఇబ్బందులకు గురిచేస్తుందని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే డిస్పెన్సరీలకు మందులను సమకూర్చి, కార్మికుల కుటుంబాలకు మెరుగైన వైద్య సౌకర్యం కల్పించాలని, బిపి, షుగర్ పేషెంట్లకు క్రమం తప్పకుండా ప్రతి నెల మందులు సమకూర్చాలని, దానికి అనుగుణంగా గవర్నమెంట్ మూడు నెలల ముందుగానే ఇండెంట్ పెట్టి డిస్పెన్సరీలకు క్రమం తప్పకుండా మందులు సప్లై చేయాలని డిమాండ్ చేశారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక శాసనసభ్యులు, ప్రజా ప్రతినిధులు ఈఎస్ఐ డిస్పెన్సరీని హాస్పిటల్‌గా మార్చి, కార్మిక కుటుంబాలకు మెరుగైన వైద్య సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. లేనియెడల యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులందరినీ సమకూర్చి పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎం.రామాచారి, దండ రాఘవరెడ్డి, టి.రవీందర్, జి.నాగభూషణం, బి.దేవేందర్, లక్ష్మణ మూర్తి, సిహెచ్.కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 14 వరకు రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల గడువు పొడగింపు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



ఈ నెల 14 వరకు రాజీవ్ యువ వికాసం పథకం కింద దరఖాస్తు చేసుకునేందుకు గడువు పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకం కింద దరఖాస్తులను ఆఫ్ లైన్‌లో సంబంధిత మండల పరిషత్ కార్యాలయం లేదా మున్సిపల్ కార్యాలయంలో సమర్పించాలని, ఈ కార్యాలయాల్లో ప్రజాపాలన కౌంటర్ నందు దరఖాస్తులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. నిరుద్యోగ యువతపై పెద్ద మొత్తంలో ప్రభుత్వం నిధులు ఖర్చు చేస్తూ రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశ పెట్టిందని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనారిటీ యువకులకు సంబంధిత కార్పొరేషన్ల ద్వారా 100 శాతం సబ్సిడీపై 50 వేల యూనిట్, 90 శాతం సబ్సిడీపై లక్ష రూపాయల యూనిట్, 80 శాతం సబ్సిడీతో 2 లక్షల రూపాయల యూనిట్, 70 శాతం సబ్సిడీతో 4 లక్షల వరకు యూనిట్ యువకులు ఏర్పాటు చేసుకునేందుకు ప్రభుత్వ సహకారం అందిస్తుందని అన్నారు. చిన్న నీటిపారుదల రంగంలో యూనిట్ ఏర్పాటు చేసుకునే వారికి 100 సబ్సిడీ, దుర్బల సమూహాలకు లక్ష రూపాయల వరకు 90 చదువు సబ్సిడీ ప్రత్యేకంగా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకం పొందేందుకు గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయ పరిమితి 1,50,000 రూపాయల లోపు, పట్టణ ప్రాంతాలలో రెండు లక్షల రూపాయల లోపు ఉండాలని, తెల్ల రేషన్ కార్డులో దరఖాస్తుదారుని పేరు లేని పక్షంలో మాత్రమే ఆదాయం సర్టిఫికెట్ సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. రాజీవ్ యువ వికాస పథకానికి అభ్యర్థుల వయసు 21 నుంచి 55 మధ్యలో ఉండాలని, వ్యవసాయ అనుబంధ రంగాల యూనిట్ల ఏర్పాటు దారులకు 60 సంవత్సరాల వరకు సడలింపు ఇవ్వడం జరిగిందని తెలిపారు. 5 సంవత్సరాలకు కుటుంబం నుంచి ఒకరికి మాత్రమే ఉపాధి పథకం మంజూరు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ ఆధార్ కార్డు, రేషన్ కార్డు లేదా ఆదాయ ధ్రువీకరణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రం, రవాణా రంగ పథకాలకు శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్, వ్యవసాయ పథకాలకు పట్టాదారు పాస్ పుస్తకం, దివ్యాంగులు సైతం సర్టిఫికెట్లు, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోతోపాటు ఆన్ లైన్ పోర్టల్ లో లేదా ఆఫ్ లైన్ లో దరఖాస్తు చేయాలని అన్నారు. లబ్ధిదారులను ఎంపిక చేసిన తర్వాత వారికి మంజూరు పత్రాలు దారి చేయడంతోపాటు యూనిట్ గ్రౌండిరగ్, వ్యాపార నిర్వహణలో పాటించాల్సిన సూత్రాలపై శిక్షణ కూడా అందిస్తామని, ఆసక్తి గల యువకులు నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## లింగాపూర్‌లో మెడికల్ క్యాంప్

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి వైద్య ఆరోగ్య శాఖ ఏరియా ఆసుపత్రి విభాగం ఆధ్వర్యంలో సింగరేణి ప్రభావిత గ్రామం లింగాపూర్‌లో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కారం పద్మ శుక్రవారం మెడికల్ క్యాంపు నిర్వహించారు. సాధారణ జబ్బులు, మధుమేహం, బిపి లక్షణాలు, దుష్ప్రభావాలు, నివారణ చర్యల గురించి పలు సూచనలు, సలహాలు ఇచ్చి, అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బందితో కలిసి గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూ జిఎం గోపాల్ సింగ్, ఎన్విరాన్‌మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్, మెనేజర్ మల్లికార్జున్ యాదవ్ తదితరులున్నారు.

## ఇద్దరు సింగరేణి ఉద్యోగులకు సన్మానం

గోదావరిఖని, ప్రభాతవార్త:



గోదావరిఖనిలోని వివేకానంద కాన్సెప్ట్ హైస్కూల్ వార్షికోత్సవ కార్యక్రమంలో సింగరేణి ఆర్జీ 1 ఏరియా సివిల్ డిపార్ట్‌మెంట్ వాల్ ఆపరేటర్‌గా పని చేస్తున్న కుందూరు బుచ్చయ్య (రోవర్ స్కాట్ లీడర్), ఎం.గట్టుమల్లు (సీనియర్ రోవర్ స్కాట్ లీడర్)లను ఘనంగా సన్మానించారు. కోవిడ్ సమయంలో రెడ్ జోన్ ఏరియాలో సింగరేణి ద్వారా ఉద్యోగుల క్వార్టర్‌లకు నిత్యావసర సరుకులను సరఫరా చేశారు. సింగరేణి రెస్క్యూలలో క్లిష్టమైన పరిస్థితుల్లో వారి అమూల్యమైన సేవలు అందించినందుకు గాను అభినందిస్తూ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

## ఘన సన్మానం

గోదావరిఖని, ప్రభాతవార్త:

గోదావరిఖని శారదానగర్‌లోని శిశు మందిర్‌లో బిజెపి జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షుడ కర్ర సంజీవ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుజ్జుల రామకృష్ణ రెడ్డిలను బిజెపి పెద్దపల్లి పార్లమెంట్ కో కన్వీనర్ గుండబోయిన లక్ష్మణ్ యాదవ్, సీనియర్ నాయకులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మెరుగు హనుమంత్ గౌడ్ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గోగుల రవీందర్ రెడ్డి, కార్పొరేషన్ మాజీ ప్రధాన కార్యదర్శి పల్లికొండ నర్సింగ్, మాజీ బీసీ కార్పొరేషన్ అధ్యక్షులు చుక్కల రాముల యాదవ్, మాజీ జిల్లా కార్యదర్శి బోడకుంట జనార్ధన్, మాజీ కార్పొరేషన్ ఉపాధ్యక్షులు జనగామ సాగర్ తదితరులున్నారు.



# పెద్దపల్లి వార్త

## కాటమయ్యకు తాటి ముంజలతో అభిషేకం

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



మండలంలోని నారాయణరావుపల్లి లో గౌడ సంఘం గొల్లపల్లి సొసైటీ ఆధ్వర్యంలో కాటమయ్య స్వామి కి తాటి ముంజలతో అభిషేకం నిర్వహించారు. గౌడ కులస్తులందరూ కాటమయ్య స్వామిని కొలిచి నైవేద్యం సమర్పించారు. అనంతరం శ్రీ రేణుక ఎల్లమ్మ దీవెనలతో ఘనంగా కొలిచి గౌడులను, గ్రామాలను అభివృద్ధి పరిచి చల్లని చూపు గ్రామ ప్రజలపై ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మొలుగురి వెంకటలక్ష్మి ్మ అంజయ్య గౌడ్ , పొన్నం నారాయణ, మొలుగూరి సత్తయ్య, మొలుగూరి శ్రీనివాస్, బాలసాని పరశురాములు, సత్తయ్య , బొమ్మ తిరుపతి, శ్రీనివాస్ , ఎల్లయ్య, రాములు అంజయ్య ,మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలపై స్పందించిన జిఎంకు కృతజ్ఞతలు

గోదావరిఖని, ప్రభాతవార్త:



సిఐటియు బస్తిబాటతో సింగరేణి యాజమాన్యం కదిలిందని, సమస్యలపై స్పందించిన ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార్‌కు, అధికారులకు సిఐటియు అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. గంగానగర్ మిలినియం క్వార్టర్స్‌లో నివసిస్తున్న కార్మిక కుటుంబాలు అనేక సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మార్చి 23న సిఐటియు బస్తిబాట నిర్వహించిందని, తాను యజమాన్యంతో మాట్లాడి ఈ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరడంతో ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార్‌తోపాటు ఏరియా వర్క్ షాప్, సివిల్ డిపార్ట్మెంట్ అధికారులు మిలీనియం క్వాటర్స్‌లో నివసిస్తున్న కార్మిక కుటుంబాలతో జిఎం చర్చించారని, వెంటనే స్పందించిన ఆర్జీ 1 అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మేదరి సారయ్య, ఆర్జీ 1 అధ్యక్షులు ఆరేపల్లి రాజమొళి, తోట నరహరిరావు, పెరుమల్ల శ్రీనివాస్, సమ్మయ్య తదితరులున్నారు.

## కొత్తగూడెం హెచ్‌ఆర్‌డి నూతన జిఎంకు సన్మానం

గోదావరిఖని, ప్రభాతవార్త:



కొత్తగూడెం హెచ్‌ఆర్‌డి నూతన జిఎంగా పదవీ బాధ్యతలు చేపట్టిన జి.రఘుపతి ఆర్జీ 1 జిఎం కార్యాలయాన్ని సందర్శించగా, జిఎం డి.లలిత్ కుమార్, అధికారులు ఘనంగా శాలువాతో సన్మానించారు. కీలకమైన హెచ్‌ఆర్‌డి నూతన జిఎంగా పదవి బాధ్యతలు చేపట్టడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూ జిఎం గోపాల్ సింగ్, డిజిఎం పర్సనల్ కిరణ్ బాబు, ఏరియా ఇంజనీర్ దాసరి వెంకటేశ్వర్ రావు, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, డిజిఎం ఫైనాన్స్ ధన లక్ష్మీ ్మబాయి, జివిటీసీ మేనేజర్ డినేల్ కుమార్, శ్రావణ్ కుమార్, దాసరి శ్రీనివాస్, వీరా రెడ్డి తదితరులున్నారు.

# అధికారులు సమన్వయంతో హనుమాన్ జయంతిని విజయవంతం చేయాలి

....చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**మల్యాల, ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో ఈనెల 11 నుండి13 వరకు జరిగే చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాలను అధికారులు సమన్వయంతో కలిసి విజయవంతం చేయాలని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు,, శుక్రవారం కొండగట్టు లో జయంతి ఉత్సవాల ఏర్పాట్ల ను అడిషనల్ కలెక్టర్ లతా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తో కలిసి పరిశీలించిన అనంతరం అధికారులతో సమీక్ష జరిపారు,, కొండగట్టు లో జరిగే జయంతికి రాష్ట్ర నలుమూలల నుండి కాకుండా ఇతర రాష్ట్రాల నుండి కూడా వేల సంఖ్యలో హనుమాన్ దీక్ష పరులు తరలి వస్తారని, దీక్షల విరమణకు ఆలయంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అధికారులు సమన్వయంతో ఏర్పాట్లను చేసి,, మూడు రోజులపాటు జరిగే ఉత్సవాలను వైభవంగా నిర్వహించాలన్నారు, క్యూలైన్లు, కళ్యాణ కట్ట, మాల విరమణ, వద్ద పటిష్టమైన బార్కెట్లు ఏర్పాటు చేసి భక్తులకు అందుబాటులో విరివిగా ప్రసాదం కౌంటర్లు ఏర్పాట్లు చేయాలన్నారు, భక్తుల రద్దీకి అనుగుణంగా ఆర్టీసీ బస్సులు నడుపు ఎందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు, ముఖ్యంగా కొండపైన



వాహనాలపార్కింగ్, భక్తులకునీటి సమస్య తలెత్తకుండా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని, నిరంతర విద్యుత్, వైద్య సిబ్బంది సేవలు అందించాలని, ఆలయ పరిసరాల్లో పారిశుద్ధం, లోపించకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలన్నారు, కార్యక్రమంలో జగిత్యాల డీఎస్పి రఘు చందర్, మల్యాల సిఐ నీలం రవి ,ఎస్ఐ నరేష్ కుమార్, ఆలయ ఈవో శ్రీకాంత్ రావు తోపాటు కాంగ్రెస్ నాయకులు దారం ఆది రెడ్డి, బత్తిని శ్రీనివాస్, ముత్యం శంకర్,నేరెళ్ల సతీష్ రెడ్డి, శనిగరపు తిరుపతి, సంజీవ్ గౌడ్, పాల్గొన్నారు

చొప్పదండి వార్త

## కొండగట్టులో తప్పిపోయిన బాలికను అప్పగించిన పోలీసులు

మల్యాల, ప్రభాతవార్త



కొండగట్టు ఆంజనేయస్వామి వారి ఆలయానికి శుక్రవారం దర్శనానికి వచ్చిన కరీంనగర్ జిల్లా బెజ్జంకి మండల కేంద్రానికి చెందిన లింగాల లక్ష్మి దంపతులతో కలిసి వచ్చిన తన మనమరాలు ఆకాంక్ష తప్పిపోగా, వారు ఆలయంలోని అవుట్ పోస్ట్ పోలీసులకు సమాచారం అందించారు, ఈ మేరకు ఏ ఎస్ఐ చిలుక శ్రీనివాస్ ఆధ్వర్యంలో తప్పిపోయిన బాలిక ఆకాంక్ష ను ఆచూకీ కనుక్కొని పూర్తి విచారణ జరిపిన అనంతరం లక్ష్మి దంపతులకు అప్పగించినట్లు ఏ ఎస్ ఐ శ్రీనివాస్ తెలిపారు

# రుక్మాపూర్ పాఠశాలలో ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి మండలం లోని జడ్పీహెచ్ఎస్ రుక్మాపూర్ పాఠశాలలో ఏక్ బారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పసుపు నూరి శ్రీధర్ మాట్లాడుతూ జాతీయ సమైక్యతను పెంపొందించుటకు భారతదేశంలోని ప్రజలందరూ ఒకటేనని అందరూ ఐకమత్యంతో ఉండుటకు కులమత ప్రాంత భేదాలు వదిలి ప్రజలందరూ సామరస్యంగా ఉండుటకు ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తుందని తెలిపారు ఏక్ బారత్ శ్రేష్ఠభారత్ కార్యక్రమ కన్వీనర్ సుంకే ఉమాదేవి మాట్లాడుతూ భారతదేశంలో భిన్నత్వంలో ఏకత్వం పాటించుటకు ఒక రాష్ట్రం యొక్క భాష సంస్కృతి సాంప్రదాయాలను ఆచార వ్యవహారాలను ఇంకొక రాష్ట్రం గౌరవిస్తూ ఆచరించాలని రాష్ట్రాల మధ్యల సమన్వయం పరస్పర సహకారం కొనసాగించుటకు ఇట్టి కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం సర్దార్ వల్లభాయ్ పటేల్ 140 వ జయంతి సందర్భంగా అక్టోబర్ 31 2015 నుండి ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమాన్ని పాఠశాలల్లో నిర్వహిస్తుందని తెలిపారు మన తెలంగాణ ప్రభుత్వం ను హర్యానా ప్రభుత్వంతో జతచేయడమైనదని దీని ద్వారా హర్యానా రాష్ట్రంలోని భాష సంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలను తెలంగాణ రాష్ట్ర ప్రజలు గౌరవించాలని ఆచరించాలని తెలంగాణ రాష్ట్రం లోని భాష సంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలు హర్యానా రాష్ట్ర ప్రజలు గౌరవించాలని ఆచారాలను అలవర్చుకోవాలని తెలిపారు దీని ద్వారా వివిధ రాష్ట్రాల మధ్య సమన్వయం పరస్పర సహకారం ఏర్పడుతుందని తెలిపారు ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పసుపు నూరి శ్రీధర్ గట్టు శ్రీవాణి మాధవరపు శారద సముద్రాల అంజయ్య సంగనభట్ల సురేందర్ సుంకే ఉమాదేవి బండపల్లి మల్లికార్జున్ సి ఆర్ పి లు సురేందర్ రమేష్ జూనియర్ అసిస్టెంట్ ఉదయ్ కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు

## అంగన్వాడి సెంటర్లో సీమంతం. అన్న ప్రాసన

గంగాధర.. ప్రభాత వార్త



గంగాధర మండలంలోని గర్శకుర్తి గ్రామంలో అంగన్వాడి సెంటర్లో శుక్రవారం రోజున గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం మరియు అన్నప్రాసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో గర్భిణీలు స్త్రీలు. బాలింతలు పోషకాహారం స్థానికంగా దొరికే ఆకుకూరలు కూరగాయలు పాలు పండ్లు అలాగే చిరుధాన్యాలు పౌష్టిక ఆహారం తీసుకోవాలని తెలియజేశారు. గర్భిణీ నుండి రెండు సంవత్సరాల పిల్లల వరకు జాగ్రత్తలు తీసుకోవాలని. షుగర్ బోర్డు కూల్డ్రింక్స్ వీటిలో షుగర్ ఎక్కువ శాతం ఉంటుంది.కావున ఆరోగ్యానికి మంచిది కాదని అవగాహన కల్పించడం జరిగింది . ఈ కార్య క్రమంలో ఎమ్మార్వో అనుపమ రావు.డాక్టర్ సుమన్.ఏఎన్ఎం లత. ఆశా వర్కర్ భారతి. అంగన్వాడి టీచర్ పద్మ.ఎల్లమ్మ. లక్ష్మి ఉదయశ్రీ.మహిళలు పాల్గొన్నారు

## సాంబయ్య పల్లెలో రాజ్యాంగ పరిరక్షణ యాత్ర

చొప్పదండి ప్రభాతవార్త,

మండలంలోని సాంబయ్యపల్లె గ్రామంలో "జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ " పాదయాత్ర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న డి సి సివర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్నప్పటికీ, ఇప్పుడు రాజ్యాంగంపై బిజెపి నాయకులు చేస్తున్న దాడిని ఖండిస్తూ అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు పాదయాత్ర నిర్వహిస్తున్నరన్నారు. రాబోవు రోజుల్లో బిజెపి పార్టీని గద్దె దించాలని లేకుంటే ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు పురం రాజేశం, నాయకులు ముద్దసాని రంగన్న, మునిగాల సుధాకర్ గౌడ్, పెరుమాండ్ల గంగయ్య గౌడ్, ముద్దం తిరుపతి, వల్లాల



కృష్ణహరి, మునిగాల చందు, తాళ్ళపెల్లి శ్రీనివాస్ గౌడ్, గుర్రం రాజేందర్ రెడ్డి, గుర్రం రమేష్ గౌడ్, కడారి శంకర్, మావురపు రాములు, కట్టెకోల లక్ష్మణ్, కొత్తపల్లి నవీన్, పెరుక శ్రీనివాస్, లింగంపల్లి మల్లయ్య, చుప్ప శ్రీనివాస్, గన్ను సంతోష్ రెడ్డి, పత్తిపాక నరేష్, మారం శ్రీనివాస్ యాదవ్, జక్కుల అనిల్ కుమార్, గడమల్ల గంగారాం, ఈర్ల స్వామి, కూకట్ల రాజేష్, నల్లాల అఖిల్, లింగంపల్లి మల్లయ్య, కొత్తపల్లి కరుణాకర్, మాచర్ల జగన్, లింగంపల్లి శ్రీనివాస్, సందవేణి తిరుపతి, ఆవుల కనకయ్య, శశి, శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు...

## ఘనంగా ముత్యాల పోచమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవ వేడుకలు

మల్యాల, ప్రభాతవార్త



మల్యాల మండల కేంద్రంలోని కొత్తపేటలో గల గ్రామ దేవత శ్రీ ముత్యాల పోచమ్మ తల్లి ఆలయ ప్రథమ వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా ఉదయం అమ్మవారికి అర్చనలు అభిషేకలతో పాటు హారతి తదితర ప్రత్యేక పూజ కార్య క్రమాలను వేద పండి తులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, కాగా వార్షికోత్సవ ఉత్సవాల లో భాగంగా ఆలయ కమిటీ నిర్వాహకులు అన్నదానం నిర్వహించగా మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు, కార్యక్రమంలో ఏ ళ్లాల జనార్దన్ రెడ్డి, నేరెళ్ల భూమారెడ్డి, అల్లూరి శ్రీనివాస్ రెడ్డి తోపాటు వివిధ కుల సంఘ నాయకులు పాల్గొన్నారు

## పోలీస్ స్టేషన్ సందర్శించిన రేవెల్లి స్కూల్ విద్యార్థులు

చొప్పదండి ప్రభాతవార్త,

విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించి బాధ్యతాయుత పౌరులుగా తయారు చేసి, సత్పరులుగా తీర్చిదిద్దాలనే సాంఘిక శాస్త్ర అధ్యయన లక్ష్యాలలో భాగంగా రెవెల్లి పాఠశాల విద్యార్థులు సాంఘిక శాస్త్ర ఉపాధ్యా యులు, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముల్కల కుమార్,హెచ్ఎం ఆనందం ఆధ్వర్యంలో గురువారం చొప్పదండి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ని సందర్శించారు.ఎఫ్ఐఆర్ నమోదు,లాకప్,విచారణ, నిందితుల అరెస్ట్, బ్లూ కోర్ట్ సర్వీసెస్ వంటి పలు విషయాలపై పోలీస్ సిబ్బంది విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆకతాయిలు అమ్మాయిలను వేధించినా, గృహహింసకు గురైనా, చట్టేతర కార్యక్రమాలను నివేదించడానికి లేదా ఎలాంటి అత్యవసర పరిస్థితులలోనైనా పోలీసుల తక్షణ సహాయం కోరడానికి డయల్ 100 కి కాల్ చేయాలన్నారు.సైబర్ మోసాలకు ఎక్కువగా పాఠశాల మరియు కళాశాల విద్యార్థులే గురవుతున్నందున 1930 కి 24 గంటల లోపు ఫోన్ చేసి కంప్లైంట్ రిజిస్టర్ చేసుకోవాలని తెలిపారు.



# దేశంలో ప్రజలను విడగొట్టాలని చూస్తున్న కేంద్ర ప్రభుత్వం

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

వేములవాడ, ప్రభాతవార్త.



దేశంలో ప్రజలను విడగొట్టాలని కేంద్ర ప్రభుత్వం చూస్తుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ పట్టణంలో 7, 8 వార్డుల్లో జై బాపు, జై బీమ్, జై సంవిదాన్ పాదయాత్రను శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన దేశానికి స్వతంత్రం తెచ్చిన మహాత్మ గాంధీ, రాజ్యాంగాన్ని అందించిన అంబేద్కర్ అడుగు జాడల్లో నడుస్తూ ఈ పాదయాత్ర కొనసాగుతుందని తెలిపారు. ప్రజలను విడగొట్టాలని చూస్తున్న బిజెపి ప్రయత్నాలను ఎండ కడుతూ ప్రజలకు వివరించడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బలహీన వర్గాలకు సంబంధించి కుల గణన పూర్తి చేసి, దేశంలో ఒక రోల్ మోడల్‌గా నిలిచిందని అన్నారు. ఎస్సీ వర్గీకరణ, బిసిలకు 42శాతం రిజర్వేషన్లను కల్పించి బిల్లు ఆమోదింపజేయడం జరిగిందని, ఈ ర్యాలీ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రెండు చారిత్రాత్మకమైన బిల్లులను అసెంబ్లీ ఆమోదం తెలపడ పట్ల ధన్యవాదాలు తెలిపారు. బిజెపి ప్రభుత్వం లోక్ సభలో రెండు చట్టాలను రాజ్యాంగ సవరణ జరిపి షెడ్యూల్ 9లో చేర్చాలని, పిసిసి అధ్యక్షులు, బిసి సంక్షేమ శాఖ మంరతి పొన్నం ప్రభాకర్‌తో కేంద్ర సోషల్ జస్టిస్ మంత్రిని కలిసి వినతి అందజేసినట్లు తెలిపారు. ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద బిసి సంఘం ఆధ్వర్యంలో బిసి గర్జన నిర్వహించడం జరిగిందని, పలు పార్టీలు పాల్గొని తమ మద్ధతు తెలిపాయని, కేంద్ర ప్రభుత్వం త్వరగా రెండు చట్టాలన షెడ్యూల్ 9లో చేర్చాలని డిమాండ్ చేశారు.

# వైభవోపేతంగా రాములోరి కల్యాణం నిర్వహించేందుకు ఏర్పాట్లు

**- వేములవాడ రాజన్న ఆలయ ఈవో కె.వినోద్**

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి సన్నిధిలో వైభవోపేతంగా రాములోరి కల్యాణం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేపడుతున్నట్లు వేములవాడ రాజన్న ఆలయ ఈవో కె.వినోద్ అన్నారు. శ్రీ రామనవమి సందర్భంగా ఈ నెల 6న శ్రీ సీతారాముల దివ్య కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించేందుకు ఆలయ చైర్మన్ గెస్ట్ హౌస్‌లో ఆలయ ఈవో కె.వినోద్ ఆధ్వర్యంలో ఉద్యోగులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీ రామ నవమి రోజున రాజన్న ఆలయంలో శ్రీ సీతారాముల కల్యాణం అశేషంగా భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఆలయ ఉద్యోగులక సూచించారు. ఈ నేపథ్యంలో ఆలయ ఈవో వినోద్ మాట్లాడుతూ వచ్చే భక్తులకు మంచినీటి సరఫరా, క్యూలైన్‌లో ఏర్పాట్లు, పారిశుద్ధ్య పనులు, తాత్కలిక మరుగుదొడ్లు, కల్యాణ వేదిక లాంటి ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. సిబ్బందికి కేటాయించిన విధులను విజయవంతం నిర్వహించాలని కోరారు. ఈ నెల 6న ఆదివారం ఉదయం 11.55 నిమిషాల నుంచి శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దివ్య కల్యాణ మహోత్సవం, తదుపరి పూర్ణాహుతి,



సాయంత్రం రథోత్సవం, రాత్రి డోలోత్సవంతో కార్యక్రమం ముగస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో ఆలయ ఈఈ, డిఈలు, ఏఈఓలు, పర్యవేక్షకులు, ఎస్పీఎఫ్, ఎఎస్ఐ, సీనియర్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో విద్యా విధానంలో సమూల మార్పులు

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

వేములవాడ, ప్రభాతవార్త.



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వంలో విద్యా విధానంలో సమూల మార్పులు తెచ్చినట్లు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ బాలికల హైస్కూల్, కేరళ మోడల్ స్కూల్‌లో వార్షికోత్సవ వేడుకలు జరిగాయి. ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో వంద శాతం హాజరు ఉన్న విద్యార్థులను సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ఐటిఐలను ఎటిసిలుగా మార్చడం జరిగిందని, 42 కోట్లతో మన ప్రాంతంలో రుద్రంగి మండల కేంద్రంలో ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల పరిపాలన ఒక్క టీచర్ ఉద్యోగం నింపలేదని, కానీ 15 నెలల ప్రజా ప్రభుత ్వంలో 12వేల పై చిలుకు ఉపాధ్యాయ పోస్టులతో డీఎస్సీ వేయడం జరిగిందని అన్నారు. పేద, మధ్య తరగతి విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి విద్యను అందించాలనే లక్ష్యంతో సిఎం రేవంత్ రెడ్డి ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నారని అన్నారు.

# రాజన్న ఆలయంలో ప్రత్యేక పూజలు

వేములవాడ, ప్రభాతవార్త.

శ్రీ సీతారాముల కల్యాణం నేపథ్యంలో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి సన్నిదానంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి సంవత్సరం శ్రీ సీతారాముల కల్యాణం వేములవాడ రాజన్న సన్నిధానంలో ఘనంగా నిర్వహిస్తారు. శ్రీ రామనవమి ఉత్సవంలో భాగంగా శ్రీ లక్ష్మి సమేత అనంత పద్మనాభ స్వామివారికి పంచోపనిషద్ ద్వారా మహాభిషేక పూజ, శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామివారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేక పూజ, పుణ్యావచనం, అంకురార్పణ, యాగ శాల ప్రవేశం, మూలమంత్ర హవనం కార్యక్రమాలు చేసినట్లు అర్చకులు తెలిపారు. రాత్రి ప్రదోష కాల పూజ, గ్రామ సేవ కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు.



# ఏర్పాట్లను పరిశీలించిన వేములవాడ ఎస్పీ

వేములవాడ, ప్రభాతవార్త.

శ్రీ రామనవమి సందర్భంగా వేములవాడ రాజన్న ఆలయంలో శ్రీ సీతారామ చంద్ర స్వామివారి దివ్య కల్యాణ మహోత్సవ్వానికి సంబంధించి ఏర్పాట్లను వేములవాడ ఎఎస్పీ శేషాద్రిని రెడ్డి ఆలయ ఈవో వినోద్‌లతో కలిసి శుక్రవారం పరిశీలించారు. కల్యాణ మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో వచ్చే నేపథ్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, తొక్కిసలాంటివి జరగకుండా చూడాలని సిఐకి సూచించారు. పటిష్టమైన బారికేడ్లు ఏర్పాటు చేయాలని ఆలయ ఈవో వినోద్, ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. వీరి వెంట స్థానిక సిఐ వీర ప్రసాద్, ఆలయ డిఈ మహిపాల్ రెడ్డి, ఏఈ రామకృష్ణా రావు, ఏఈవో జి.అశోక్ కుమార్ తదితరులున్నారు.






# రాజన్నను దర్శించుకున్న అనంతపురం శృంగేరి విరూపాక్ష మఠం పీఠాధిపతి

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని అనంతపురం శృంగేరి విరూపాక్ష మఠం పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విద్యా నృసింహ భారతి స్వామి శుక్రవారం దర్శించుకున్నారు. అనంతరం పీఠాధిపతికి స్వామివారి కల్యాణ మండపంలో ఆలయ అర్చకులు పాద పూజ చేసి ఆశీర్వచనం పొందారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు బ్రహ్మన్న గారి శ్రీనివాస్, జి.అశోక్ కుమార్, పర్యవేక్షకులు శ్రీకాంతాచార్యులు, ఇతర ఉద్యోగులు ఉన్నారు.

# గ్రంథాలయానికి పట్టిన గ్రహణం

**- మిట్ట మధ్యాహ్నం అయిన తెరుచుకోని వైనం**

కొనరావుపేట, ప్రభాతవార్త.




కొనరావుపేట మండల కేంద్రంలోని జిల్లా గ్రంథాలయానికి శుక్రవారం గ్రహణం పట్టింది. మిట్ట మధ్యాహ్నం 12గంటలు అయినప్పటికీ కూడా గ్రంథాలయ తలుపులు తెరుచుకోలేదు. ప్రతీ ఒక్కరిలో మేధస్సును పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గ్రంథాలయాలను ఏర్పాటు చేసింది. పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే విద్యార్థులు, పుస్తక ప్రియులు ఇలా ఎంతో మంది తమ మేధస్సును పెంపొందించుకునేందుకు ఈ గ్రంథాలయాన్ని సందర్శిస్తుంటారు. అయితే శుక్రవారం మధ్యాహ్నం 12గంటలు అయినప్పటికీ కూడా గ్రంథాలయాన్ని తెరవకపోవడంతో గ్రంథలయాన్ని సందర్శించేందుకు వచ్చిన పలువురు వెనుదిరిగారు. మిట్ట మధ్యాహ్నం 12గంటలు అవుతున్నప్పటికీ కూడా గ్రంథాలయాన్ని తెరకపోవడంపై విమర్శలు గుప్పించారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో సమావేశం

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మండలంలోని గొల్లపల్లి, కొలనూర్ గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల లబ్ధిదారులతో శుక్రవారం అధికారులు సమావేశం నిర్వహించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు అవగాహన కల్పించి, త్వరలోనే ఇందిరమ్మలు ఇల్లు నిర్మాణం పనులను ప్రారంభించాలని అన్నారు. ఈ సమావేశంలో హౌసింగ్ డిఈ, ఎంపిడిఓ శంకర్ రెడ్డి, సెక్రటరీ మమత, ఇందిరమ్మ కమిటీ మెంబర్లు, లలబ్ధిదారులు తదితరులున్నారు.

# పేదల సంక్షేమం కోసమే ప్రభుత్వం కృషి

**ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**
ధర్మపురి ప్రభాతవార్త:


పేదల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం

కృషి చేస్తుందని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.ప్రభుత్వం రేషన్ కార్డులపై లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేసే కార్యక్రమంలో భాగంగా ధర్మపురి మండల కేంద్రంలోని 1 వ రేషన్ డీలర్ షాప్ లో సన్న బియ్యం పంపిణీ చేసే కార్యక్రమానికి హాజరై జిల్లా అదనపు కలెక్టర్ లతతో కలిసి బియ్యాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేయలేని సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. సన్న బియ్యం పంపిణీ తో ధర్మపురి మండలంలోనే 52 వేల మందికి పైగా పేదలకు లబ్ధి చేకూరుతుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో నిరుపేదలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ 500 గ్యాస్ సిలిండర్, ఉచిత కరెంటు తదితర సంక్షేమ పథకాలు అమలు చేయడం కేవలం కాంగ్రెస్ ప్రభుత్వానికి సాధ్యమైందని పేర్కొన్నారు. గత పాలకులు నిరుపేదల పట్ల నిర్లక్ష్యం వహించారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణ చైతన్య, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ చిలుముల లావణ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

# షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

-ఎస్సీ, ఎస్టీ ప్లాన్ నిధులు పక్కదారి పట్టడానికి వీలు లేదు
-ఆసుపత్రిలో అత్యధిక ప్రసవాలు విజయవంతంగా నిర్వహించడం అభినందనీయం
-రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

సిరిసిల్ల బ్యూరో, ఏప్రిల్ 04, ప్రభాతవార్త



జిల్లాలో షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. శుక్రవారం రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గీతే, ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్, కొంకటి లక్ష్మీనారాయణ, కుశ్రము నీలాదేవి, రేణిగుంట్ల ప్రవీణ్, జిల్లా శంకర్ లతో కలిసి జిల్లా అధికారులతో సమీక్షించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాకు వచ్చిన ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ , సభ్యులు ఉదయము వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఐ.డి.ఓ.సి వద్ద కలెక్టర్ సాదరంగా స్వాగతించారు. పోలీసు వారి చే గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం జిల్లాలో వివిధ శాఖల ద్వారా అమలు చేస్తున్న ప్రభుత్వ కార్యక్రమాల వివరాలను, విద్య, వైద్యం సంక్షేమ రంగంలో ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రజలకు అందిస్తున్న సదుపాయాలను కలెక్టర్ వివరించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ... సిరిసిల్ల జిల్లాలో 4 వేల 313 ఎకరాలకు సంబంధించి 6029 మంది రైతులు పోడు పట్టాల కోసం దరఖాస్తు చేసుకోగా 1614 మంది రైతులకు 2860 ఎకరాలను పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. పెండింగ్ ఆర్.ఓ.ఎఫ్.ఆర్ సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, అర్హులైన ఎస్టీ రైతులందరికీ పట్టాలు అందాలని 10 రోజులలో సమస్య పరిష్కారం కాకపోతే సంబంధిత అటవీ శాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని సిఫార్సు చేస్తామని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య గణనీయంగా పెరిగిందని, ఎటువంటి మరణాలు లేకుండా మాతా శిశు ఆసుపత్రిలో ప్రసవాలను విజయ వంతంగా నిర్వహిస్తున్న వైద్య బృందానికి ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ అభినందనలు తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఎస్సీ ఎస్టీల సంక్షేమానికి జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ వహించి చర్యలు తీసుకుంటున్నారని ఆయన అభినందించారు.ప్రభుత్వ పాఠశాలలు, హాస్టల్స్ లలో విద్యార్థిని విద్యార్థుల రక్షణ కై, కుక్కలు, కోతుల సమస్య పరిష్కారం కోసం కు సోలార్ ప్యానల్ ఫెన్సింగ్ ఏర్పాటు ప్రతిపాదనలు 7 రోజుల్లో సిద్ధం చేయాలని, అవసరమైన నిధులు ప్రభుత్వం నుంచి విడుదల అయ్యేలా కృషి చేస్తామని అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో గత మూడు సంవత్సరాలుగా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ పై 233 ఫిర్యాదులు రాగా 233 ఎఫ్.ఐ.ఆర్ లు నమోదు చేశామని, 136 చార్జి షీట్ దాఖలు చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలో పెండింగ్ ఉన్న ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. కోర్టులలో పెండింగ్ ఉన్న కేసులు శిక్ష వచ్చేలా సాక్ష్యాలను ప్రవేశ పెట్టాలని అన్నారు. ఎస్సీ ఎస్టీ సమస్యలను పరిష్కరించి బాధితులకు సత్వరమే న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులలో ఎఫ్.ఐ.ఆర్ నమోదైన కేసులో 116 మందికి, చార్జి షీట్ దశలో 57 మందికి మొత్తం కోటి 28 లక్షల 87 వేల 500 రూపాయల పరిహారం చెల్లించడం జరిగిందని, మిగిలిన 194 బాధితులకు చెల్లించాల్సిన కోటి 45 లక్షల 30 వేల రూపాయలు త్వరగా మంజూరు చేసేలా జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. పోలీస్ కేసులకు సంబంధించి కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు కొరకు తహసీల్దార్ ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద ఎస్సీ ఎస్టీలకు 100!! పని దినాలు కల్పించాలని, వేసవి దృష్ట్యా పని ప్రదేశాలలో చల్లని త్రాగునీరు, నీడ, ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు.ఎస్సీ,ఎస్టీ గురుకులాలు, సంక్షేమ హాస్టల్స్ లలో ప్రభుత్వం రూపొందించిన డైట్ మెన్యూ ను తూచ తప్పకుండా పాటించాలని అన్నారు. స్టడీ సర్కిల్ లో విద్యార్థులకు అవసరమైన వస్తువులు కల్పించాలని అన్నారు. స్వయం ఉపాధి కల్పన పథకం కింద రాజీవ్ వికాసం ద్వారా ఎస్సీ ఎస్టీ యువతకు అర్హత మేరకు రుణాలు అందేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ,ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్, సభ్యుల సూచనలు, ఆదేశాలను అధికారులు తూచా తప్పకుండా పాటించాలని అన్నారు. సభ్యులు వివిధ అంశాల పై కోరిన సమాచారాన్ని, ప్రతిపాదనలను నిర్దిష్ట సమయంలో అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ఏ.ఎస్పీ. శేషాద్రిని రెడ్డి, రెవెన్యూ డివిజన్ అధికారి రాధా భాయి, డి.ఎస్పీ. చంద్ర శేఖర్ రెడ్డి,జిల్లా అధికారులు, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు,వివిధ కుల సంఘాల నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటియుసి బ్రాంచ్, ఫిట్ కమిటీ పరిచయం

మైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:

సింగరేణి ఓసిపి 3 ప్రాజెక్ట్ ఆఫీసర్గా బాధ్యతలు స్వీకరించిన ఉదయ్ హరిజన్‌కు ఏఐటియుసి ఆర్జీ 2 బ్రాంచ్, ఓసిపి 3 ఫిట్ కమిటీని శుక్రవారం పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఏఐటియుసి నాయకులు, ఫిట్ కమిటీ సభ్యులు, కార్మికులు పాల్గొని నూతన ప్రాజెక్ట్ ఆఫీసర్‌కు స్వాగతం పలికారు. కేంద్ర ఉపాధ్యక్షులు ప్రకాష్ మాట్లాడుతూ ఓసిపి 3 ప్రాజెక్టును కంపెనీ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలపడానికి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ పూర్తి మద్దతు తెలుపుతుందని, అలాగే కార్మికుల సమస్యల పరిష్కరించడంలో యూనియన్‌కు సహకరించి సింగరేణిలో ఓసిపి 3ని అత్యుత్త ప్రాజెక్టుగా నిలుపుదామని అన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ ప్రకాష్, సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ రాజారత్నం, బ్రాంచ్ ఉపాధ్యక్షులు అన్నారావు, బ్రాంచ్ అసిస్టెంట్ సెక్రెటరీ గంధం సాంబశివరావు, ఆవుల రవికుమార్, వెంకటేశ్వర్లు, పిట్ సెక్రెటరీ మోటపలుకుల మహేందర్, సదయ్య, శ్రీనివాస్, రవీందర్, రమేష్, ఇమ్రాన్, వెంకటేష్, కుమారస్వామి, సాంబశివరావు, శాంసన్, పాషా, వేణు, పోచన్న, గట్టయ్య, కుమార్ తదితరులున్నారు.



మంథని వార్త

# మంత్రికి వినతి పత్రం అందజేత

రామగిరి ప్రభాతవార్త:



లొంక కేసారం గ్రామ అభివృద్ధి కొరకై రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు వీరగోణి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. గ్రామానికి సంబంధించిన రోడ్లు, ఆర్వో వాటర్ ప్లాంట్, సోలార్ విద్యుత్ దీపాలతో పాటు తదితర అంశాలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు.లొంక కేసారం గ్రామాన్ని మరింత అభివృద్ధి పరిచి రోల్ మోడల్ గా తీర్చిదిద్దాలని వినతి పత్రంలో కోరారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించి నిధులు మంజూరు చేస్తానని తెలిపినట్లు వారు పేర్కొన్నారు. సందీప్, రమేష్ కన్న ,ఇరుగురాళ్ల రవి పాల్గొన్నారు

## జైబాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ జడ్పిటిసి చొప్పరి సదానందం
- మూడు గ్రామాల్లో జైబాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్

ముత్తారం, ప్రభాతవార్త:



జైబాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ జడ్పిటిసి చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ పిలుపునిచ్చారు. ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి, జిల్లెల్లపల్లి, రామకృష్ణాపూర్ గ్రామాల్లో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు పాదయాత్ర నిర్వహించారు. గ్రామాల్లోని వీధుల్లో తిరుగుతూ జైబాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ సందేశాన్ని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మ గాంధీ, అంబేద్కర్, భారత రాజ్యాంగాన్ని గౌరవించుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య, కాంగ్రెస్ మండల మహిళా అధ్యక్షురాలు గోవిందుల పద్మ ఆనంద్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గాదం శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు బియ్యాని శివ కుమార్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బక్కతట్ల వినీత్ తదితరులున్నారు.

## హన్మాజీ పేటలో హనుమాన్ పల్లకి సేవ

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ హన్మాజీ పేట గ్రామం లో హనుమాన్ స్వాముల ఆధ్వర్యం లో హనుమాన్ పల్లకి సేవ ఊరేగింపు కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా హనుమాన్ పటాన్ని పల్లకి లో గ్రామం లో నలుమూలల ఊరేగించారు హనుమాన్ పటానికి గ్రామస్థులు పూజలు నిర్వహించి దర్శించుకున్నారు ఈ కార్యక్రమం లో హనుమాన్ స్వాములు గ్రామస్థులు పాల్గొన్నారు

# సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్, కలెక్టర్

ధర్మారం ప్రభాతవార్త:



ధర్మారం మండలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ పథకం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజున ధర్మారం మండలంలోని కటికెనపెల్లి, మేడారం రేషన్ దుకాణాల్లో ఏర్పాటు చేసిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, మరియు అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సన్నబియ్యాన్ని పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ. గత 10 సంవత్సరాల బి.ఆర్.ఎస్ పాలకుల అరాచక పరిపాలనకు చరమ గీతం పడే విధంగా రాష్ట్ర ప్రజలు మార్పు కోరుకోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం జరిగిందని, రాష్ట్ర ప్రజల ఆశాలు ఆకాంక్షలకు అనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలనను కొనసాగించడం జరుగుతుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏ బియ్యమైతే తింటున్నారో రాష్ట్ర ప్రజానీకం కూడా అదే బియ్యం తినాలన్న సంకల్పం తో ఒక్కో రేషన్ కార్డు పైన ఎంత మంది ఉంటే అంత మందికి ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున ఉచితంగా సన్నబియ్యాన్ని అందించడం జరుగుతుందని, ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, మంత్రివర్యులు ఉత్తం కుమార్ రెడ్డి కి, రాష్ట్ర ప్రభుత్వనికి ధన్యవాదాలు తెలిస్తున్నామని, రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్, 500 గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేయడం జరిగిందని, గత ప్రభుత్వంలో పాలకులు ప్రజలకు సన్నబియ్యం అందించాలన్న ప్రయత్నం కూడా చేయలేదని, మన ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి పేదవారికి రేషన్ కార్డులు అందించడం జరుగుతుందని, బట్టి విక్రమార్కకి ధర్మారం మండలం పర్యటనలో కూడా సోలార్ ప్రాజెక్టు ఏర్పాటు మేడారం గ్రామంలో ఏర్పాటు చేయాలని చెప్పడం జరిగిందనీ, మేడారం గ్రామ అభివృద్ధికి నా శాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏఎంసీ చైర్మన్ రూప్లా నాయక్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ కు అంబేద్కర్ చిత్రపటం అందజేసిన శ్యామ్

గొలపల్లి ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, సభ్యులు జగిత్యాల జిల్లాకు రాగా వారిని మర్యాదపూర్వకంగా కలిసి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని జిల్లా డిక్కీ సమన్వయకర్త నల్ల శ్యాం అందజేశారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లాలో షెడ్యూల్డ్ కులాలు వారి సమస్యలను, విన్నపాలను వినతి పత్రం ద్వారా కమిషన్ చైర్మన్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో చిత్తారి ప్రభాకర్ ,నర్ర రాజేందర్, నగ్మాల నరేందర్, దేవయ్య, షేర్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## 50 వేల ఎల్ఓసి మంజూరు చేయించిన ప్రభుత్వ విప్ అడ్లూరి

ఎండపల్లి, ప్రభాతవార్త:

మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన ఎనగందుల మనోజ్ కుమార్ తండ్రి గంగయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా, మెరుగైన వైద్యం, శస్త్ర చికిత్స కోసం డబ్బులు అవసరం ఉన్నదని, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లిన వెంటనే , తక్షణమే 50,000 రూపాయల ఎల్ ఓ సి బాధిత కుటుంబానికి ఇప్పించడం జరిగింది, కాగా గత మూడుసార్లు మొత్తంగా సుమారుగా నాలుగు లక్షల వరకు మంజూరు చేయించిన ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు పిసిసి కార్యవర్గ సభ్యులు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి కి బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## రామాలయానికి బోర్వెల్ మంజూరు

### ప్రభుత్వ విప్ కు కృతజ్ఞతలు తెలిపిన ఆలయ కమిటీ సభ్యులు

గొల్లపల్లి ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని శ్రీ కళ్యాణ రామచంద్రస్వామి ఆలయ నీటి అవసరం నిమిత్తం ప్రభుత్వ విప్ ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ బోర్వెల్ మంజూరు చేపించారు. మండల కేంద్రంలోని శ్రీ కళ్యాణ రామచంద్రస్వామి ఆలయంలో నీటి సౌకర్యం లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్న విషయాన్ని స్థానిక నాయకులు ప్రభుత్వ విప్ కు తెలిపారు. వెంటనే స్పందించిన ఆయన రామాలయం వద్ద శుక్రవారం రోజున బోర్వెల్ పంపించి వేపించారు ఈ సందర్భంగా అడగగానే స్పందించిన ప్రభుత్వ విప్ కు ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కునీ శాంత్ రెడ్డికి, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్

ఎండపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని తహశీల్దార్ కార్యాలయం నుండి రాజారంపల్లి వరకు, మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్ర చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు గాను , కాంగ్రెస్ పార్టీ దేశ వ్యాప్తంగా జై బాపు , జై భీమ్ జై సంవిధాన్ ప్రచారం ప్రారంభించిందని తెలిపారు.,ఈ కార్యక్రమం ద్వారా టిఆర్ఎస్ బిజెపి లు, అంబేద్కర్‌ను అవమానిస్తూ, రాజ్యాంగాన్ని కించపరిచేలా, ఏవిధంగా వ్యవహరిస్తున్నాయో ప్రజలకు తెలియజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ డైరెక్టర్ రియాజ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి పిసిసి కార్యవర్గ సభ్యులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శైలేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అభిమానులు పాల్గొన్నారు.

## డా॥అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవ కమిటీ ఏర్పాటు

గొల్లపల్లి ప్రభాతవార్త:



మండల కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్, ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీని ఏర్పాటు చేశారు. ఉత్సవ కమిటీ కన్వీనర్ మాజీ ఎంపీపీ నక్క శంకరయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తామనీ మహనీయుల ఆశయాలను యావత్తు ప్రజానీకానికి తెలియ చేసేలా జయంతి వేడుకలు నిర్వహిస్తామన్నారు. అందరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల నుండి దళిత బహుజన నాయకులు ఉత్సవ కమిటీలో పాల్గొన్నారు

# ధర్మపురి వార్త



## అంగన్వాడి కేంద్రాలలో సామూహిక శ్రీమంతం..అన్నప్రాసన

గొల్లపల్లి ప్రభాతవార్త:



మండలం లోని ఇబ్రహీంనగర్ అంగన్వాడి సెక్టార్ పరిధి లోని రాఘవపట్నం, రాపల్లి, శంకర్రావుపేట, వేణుగుమట్ల ఇబ్రహీం నగర్, ఇశ్రాజపల్లి, బొంకూరు, బి బి రాజుపల్లి, గొల్లపల్లి సెక్టార్ పరిధిలోని చిలువకోడూర్ అంగన్వాడి కేంద్రాలలో గర్భవతులకు శ్రీమంతాలు, పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సిడిపిఓ వీరలక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తల్లులు సరైన పోషణ పోషకాహారం తీసుకోవడం వల్ల పిల్లలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఆరు నెలలు నిండిన పిల్లలకు అనుబంధ పోషకాహారం అందించాలని తల్లులకు సూచించారు. అంగన్వాడి కేంద్రాలకు పిల్లలను ప్రతి నెల తీసుకవచ్చి బరువు, ఎత్తులను సరి చూసుకోవాలని తల్లులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపర్వైజర్లు జ్యోతి, జానకి అంగన్వాడీ టీచర్లు వి. రమాదేవి, ఎస్ రమాదేవి, జలజ, స్వప్న ,రాజేశ్వరి, లక్ష్మి, కందుకూరి విజయలక్ష్మి, టి రమాదేవి ,హేమలత ,పద్మ, సత్యమ్మ, విజయ, సాయి లత, సునీత, శాంత, శ్యామలత, గుండె లక్ష్మి తల్లులు పిల్లలు పాల్గొన్నారు.

## అక్షర పాఠశాలలో ఉత్సాహంగా వార్షికోత్సవ వేడుకలు

ఎండపల్లి, ప్రభాతవార్త:

మండలంలోని రాజారాం పల్లి గ్రామంలోని అక్షర పాఠశాలలో , పాఠశాల వార్షికోత్సవం విద్యార్థులు తల్లిదండ్రులతో ఎంతో ఉత్సాహంగా శుక్రవారం



జరిగింది. విద్యార్థులు వివిధ రకాల డాన్సులు, పాటలతో, వేషాలతో, కోలాటాలతో అలరించారు. పాఠశాల కరస్పాండెంట్ ఆశి రెడ్డి, ప్రధానోపాధ్యాయులు అనంతరెడ్డి మాట్లాడుతూ పాఠశాల వార్షికోత్సవం వేడుకను విద్యార్థులతో జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. పిల్లలకు ఇలాంటి కార్యక్రమాలతో ఎంతో ఉత్సాహంగా తయారవుతారని అన్నారు. తమ పాఠశాలలో ఎల్‌కేజి నుంచి 10వ తరగతి వరకు తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. తల్లిదండ్రులు మాట్లాడుతూ ఇలా వార్షికోత్సవ వేడుకలు పాఠశాల యాజమాన్యం నిర్వహించడం వల్ల విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా, ఉల్లాసంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శ్రీరామనవమికి ఘన ఏర్పాట్లు

గోదావరిఖని, ప్రభాతవార్త:

గోదావరిఖనిలోని కోదండ రామాలయంలో శ్రీరామనవమి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు పాలక మండలి ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేపట్టినట్లు కాంగ్రెస్ కార్పొరేషన్ అధ్యక్షుడు బొంతల రాజేష్, ఆలయ చైర్మన్ గట్ల రమేష్ తెలిపారు. కోదండ రామాలయం ఆవరణలో శుక్రవారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ శ్రీ కోదండ రామాలయం చైర్మన్‌గా గట్ల రమేష్, కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందజేశారు.

# ఆరు సంవత్సరాల లోపు పిల్లలను అంగన్వాడీల్లో చేర్పించాలి

**-మహిళలందరికీ వైద్య పరీక్షలు పూర్తి చేయాలి**

**-కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:





ఆరు సంవత్స రాలలోపు పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తల్లిదండ్రులకు సూచించారు. తిమ్మాపూర్ మండలం పర్లపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పాల్గొని మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో చదువుతోపాటు ఆరోగ్యం పై శ్రద్ధ వహిస్తారని అన్నారు. నూతన సిలబస్ తో, ప్రత్యేక శిక్షణ పొందిన టీచర్లతో అంగన్వాడీల్లో బోధిస్తున్నామన్నారు. పిల్లలు ఎత్తుకు తగిన బరువుతో ఆరోగ్యంగా ఉండేలా అంగన్వాడీల్లో శ్రద్ధ తీసుకుంటారని తెలిపారు. పిల్లలందరిని అంగన్వాడీలకు పంపించాలని సూచించారు. ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని పర్లపెల్లి గ్రామంలోని మహిళలందరూ ఉచిత వైద్య పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. ఆరోగ్య మహిళ కార్యక్రమం ద్వారా 50 రకాల వైద్య పరీక్షలు ఉచితంగా చేస్తారని తెలిపారు. ఇదివరకే ఈ గ్రామంలో రెండు సార్లు మెడికల్ క్యాంపులు నిర్వహించామని, వచ్చే నెలలో మరో సారి క్యాంపు ఏర్పాటు చేస్తామని అన్నారు. ఉచిత వైద్య పరీక్షలతో పాటు మందులు అందజేసే ఈ క్యాంపును నూరు శాతం మహిళలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. బీపీ, షుగర్ వంటి వ్యాధులకు కూడా ఇక్కడ ఉచితంగా మందులు ఇస్తారని తెలిపారు. ఆరోగ్య మహిళ పరీక్ష ద్వారా ప్రమాదకరమైన వ్యాధులను ముందుగా గుర్తించి నివారించవచ్చని తెలిపారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ మహిళలు, పిల్లలకు ప్రభుత్వం ద్వారా అందుతున్న పథకాలు, సేవల గురించి శుక్రవారం సభలో తెలియజేస్తామని అన్నారు. మహిళలు తమ సమస్యలను ఈ సభలో అధికారుల దృష్టికి తీసుకురావచ్చని అన్నారు. శుక్రవారం సభ ద్వారా మహిళలు, పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలోని మహిళల్లో రక్తహీనతను నివారించగలుగుతున్నామని అన్నారు. అనంతరం గర్భిణీలకు సీమంతం, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సబిత, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి సాజిత, సిడిపిఓ పాల్గొన్నారు.

# రాజన్నను దర్శించుకున్న ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్, సభ్యులు

వేములవాడ, ప్రభాతవార్త.



రాజన్న సిరిసిల్ల జిల్లా పర్యటన సందర్భంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, సభ్యులు కుస్రం నీలాదేవి, రాంబాబు నాయక్, కొంకటి లక్ష్మీనారాయణ, జిల్లా శంకర్, రేణికుంట్ల ప్రవీణ్‌లు శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ సంప్రదాయం ప్రకారం అర్చకులు వారికి పూర్ణ కుంభ స్వాగతం పలికారు. స్వామివరిని దర్శించుకున్న అనంతరం కల్యాణ మండపంలో ఆలయ ఈవో కె.వినోద్ శేష వస్త్రం కప్పి లడ్డూ ప్రసాదం అందజేశారు. వారి వెంట తహశీల్దార్ విజయ ప్రకాష్ రావు, టౌన్ సిఐ వీరప్రసాద్, ఏఈవోలు బ్రహ్మన్న గారి శ్రీనివాస్, జి.అశోక్ కుమార్, పర్యవేక్షకులు వరి నర్సయ్య, ఆలయ ఇన్‌స్పెక్టర్ నువ్వూరి నరేందర్, ఆలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# నిధుల మంజూరుకై ఎమ్మెల్యే వినతి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



కేంద్ర పట్టణాభివృద్ధి గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి శ్రీనివాస్ ఐఏఎస్ ని వారి కార్యాలయంలో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఈతో కలిసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. ఈ సందర్భంగా జగిత్యాల పట్టణ అభివృద్ధి పనులపై చర్చించారు. జగిత్యాల పట్టణం జిల్లాగా ఏర్పడ్డ ,తర్వాత జిల్లా కేంద్రం త్వరతగతిన నలువైపులా అవృద్ధి చెందుతూ విస్తరిస్తుందని జగిత్యాల పట్టనానికి భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ అత్యంత ఆవశ్యకం గా ఉందని మురుగునీటి శుద్ధి ప్లాంటు అవసరం కూడా ఉందని 400 కోట్ల అంచనా తో డిపిఆర్(డి పి ఆర్) తయారు చేయడం జరిగిందనియు ఐ బీఎఫ్ పథకం కింద అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఎస్టిపి సీవరేజ్ ప్లాంటు కు నిధులు మంజూరు చేయాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఇప్పటికే ప్రతిపాదనలు పంపడం జరిగిందని నిధులు మంజూరుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా, బిజెపి సీనియర్ నాయకులు మోరపల్లి సత్యనారాయణ రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి, అధికారులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు సంపూర్ణంగా అందేలా చర్యలు

**సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కలెక్టర్‌తో కలిసి ప్రారంభించిన ప్రభుత్వ విప్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

పేదలకు సంక్షేమ పథకాలు సంపూర్ణంగా అందేలా చర్యలు చేపట్టామని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. శుక్రవారం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ధర్మారం మండలంలోని కటికెనపల్లి, మేడారం గ్రామాలలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి పర్యటించి రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటైన ప్రజా ప్రభుత్వం ప్రజలంతా మంచి భోజనం చేయాలనే సంకల్పంతో సన్న బియ్యం సరఫరా ప్రారంభించడం జరిగిందని ఒక వ్యక్తికి 6 కిలోల సన్న బియ్యం ఉచితంగా సరఫరా చేస్తున్నామని అన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ వంటి అనేక పథకాలను ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. నూతన రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి త్వరలోనే మంజూరు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మేడారం గ్రామంలో అవసరమైన రోడ్డు, డ్రైయిన్ వంటి మౌలిక వస్తువులు కల్పనకు చర్యలు తీసుకుంటామని అన్నారు. పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సంపూర్ణంగా అందే విధంగా తాను స్వయంగా బాధ్యత తీసుకుంటున్నానని ప్రభుత్వ విప్ తెలిపారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రేషన్ షాపులలో తెల్ల కార్డు దారులకు ఇక నుంచి ప్రతి నెల సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ధర్మారం మండలంలో 2 వేల 300 మంది రైతులకు వానాకాలంలో 7 కోట్ల బోనస్ చెల్లించి సన్న రకం ధాన్యం కొనుగోలు చేశామని, ప్రస్తుత యాసంగి సీజన్ లోను అదే విధంగా ఎటువంటి కోతలు లేకుండా బోనస్ చెల్లించి సన్న వడ్లు కొనుగోలు చేస్తామని అన్నారు. ధర్మారం మండలంలో 36 వేల



సిలిండర్ లను 500 రూపాయలకే రూ.7 కోట్ల సబ్సిడీ భరించి సరఫరా చేసామని అన్నారు. నాణ్యమైన బియ్యాన్ని ప్రభుత్వం సరఫరా చేస్తున్న ఎక్కడ క్వాంటిటీ లో తేడా రాకుండా చూడాలని కలెక్టర్ సంబంధిత అధికారులు, రేషన్ డీలర్లను ఆదేశించారు. ప్రజల కూడా ప్రభుత్వ అందిస్తున్న సందర్భంగా సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్, జిల్లా పౌర సరఫరాల అధికారి రాజేందర్, తహశీల్దార్ వకీల్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీల అభ్యున్నతి కృషి చేయాలి

**- ఎస్సీ ఎస్టీ అట్రాసికేసులు త్వరగా పరిష్కరించాలి**

**-ఎస్సీల భూముల కేసులు త్వరగా పరిష్కరించాలి**

**-తెలంగాణ రాష్ట్ర ఎస్ సి,ఎస్ టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య**

జ్యగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

అధికారులు ఎస్సి,ఎస్టీ వర్గాల ప్రజలకు మానవియ కోణం లో స్పందించి.. వారి అభ్యున్నతి కి కృషి చేయాలనీ తెలంగాణ రాష్ట్ర ఎస్ సి,ఎస్ టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. శుక్రవారం జగిత్యాల కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఎస్ సి, ఎస్ టి అభివృద్ధి సంక్షేమ పథకాలపై తెలంగాణ రాష్ట్ర ఎస్ సి, ఎస్ టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య,కమిషన్ సభ్యులు నీలాదేవి, శంకర్, రాంబాబు నాయక్, లక్షి ్మ నారాయణ లతో కలిసి సమీక్ష నిర్వహించారుఎస్టీ కమిషన్ చైర్మన్ , సభ్యులకు ఐ.డి.ఓ.సి వద్ద అడిషనల్ కలెక్టర్ బి ఎస్ లత సాదరంగా స్వాగతించారు. పోలీసు వారి చే గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జిల్లాలో వివిధ శాఖల ద్వారా అమలు చేస్తున్న ప్రభుత్వ కార్యక్రమాల వివరాలను, విద్య, వైద్యం సంక్షేమ రంగంలో ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రజలకు అందిస్తున్న సదుపాయాలనుఅడిషనల్ కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ జిల్లాలో ఎస్ సి, ఎస్ టి సబ్ ప్లాన్ నిధులు పూర్తి గా వారికే కేటాయించాలని, నిధులు పక్కదారి పడకుండా చూడాలని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో రూల్ అఫ్ రిజర్వేషన్ తప్పకుండ పాటించాలని అన్నారు ఎస్ సి, ఎస్ టి ల అభ్యున్నతి కి అధికారులు ప్రత్యేక ద్రుష్టి సారించాలని అన్నారు..ఎస్ సి, ఎస్ టి సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకి ఎలాంటి ఇబ్బందులు లేకుండా మౌళిక వసతులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎస్ సి, ఎస్ టి లకి సంబదించిన భూములపై కేస్ లు త్వరగా పరిష్కరించాలని తెలిపారు. ఎస్ సి, ఎస్ టి అట్రాసిటీ చట్టం పై అధికారులు ప్రజలకి అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రతినెల చివరి రోజున ఖచ్చితంగా పౌర హక్కుల దినోత్సవం జరిగేలా చూడాలని, హెడ్ కానిస్టేబుల్ ఆర్ ఐ ల ద్వారా నిర్వహిస్తున్నారని అలా చేయకుండా తహసీల్దార్, ఎస్ ఐ లు పౌరహక్కుల దినోత్సవం కి హాజరు అయి ప్రజలకి చట్టం పై అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లా అధికారుల వద్దకు వినతి పత్రాలతో వచ్చిన ఎస్సీ ఎస్టీ ఫిర్యాదుదారులను గౌరవించి సమస్యలను సానుకూల వాతావరణంలో పరిష్కరించేలా కృషి చేయాలని అప్పుడే సమస్యలు పరిష్కారం అవుతాయని పేర్కొన్నారు. ఫ్రెండ్లీ పోలీస్ లు బాధ్యతాయుతంగా పోలీసు విధులు నిర్వహించి తమ దృష్టికి వచ్చిన సమస్యలను కాలయాపన చేయకుండా వెంటనే పరిష్కరిస్తే ఇద్దరికీ నష్టము జరగదని పేర్కొన్నారు అధికారులు ప్రజా పాలన ద్వారా ఎస్సీ ఎస్టీలు తమ సమస్యలపై పిటిషన్ ఇవ్వడానికి వస్తే ప్రత్యేక చొరవ తీసుకొని వెంటనే పరిష్కరించాలని అప్పుడే సమస్యలు త్వరగా పరిష్కారంతో పాటు ఫిర్యాదుదారులు ఆర్థికంగా నష్టపోకుండా ఉంటారని ప్రతి అధికారి ఎస్సీ ఎస్టీలు అందజేసే పిటిషన్లను బాధ్యతగా సాధ్యమైనంత వరకు త్వరగా పరిష్కరించాలని పేర్కొన్నారుధర్మపురి శాసన సభ్యులు లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ విద్యా హక్కు చట్టాన్ని అమలు కు కమిషన్ తగిన చర్యలు తీసుకోవాలి అని అన్నారు. గదేపల్లి పరిధిలో ప్రభుత్వ భూములను కొంతమంది ఆక్రమించారాని, ఆ భూములను పరిరక్షి ంచాలని కోరారు. మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ విద్యా చట్టాన్ని తూచ తప్పకుండ పాటించాలని కోరారు. ప్రయివేట్ విద్యా సంస్థలలో పేదలకు 25 శాతం సీట్ల ను ఖచ్చితంగా కేటాయించాలని అన్నారు. విద్యా సంస్థలలో ఫీజులు నియంత్రణ తీసుకునే ఫీజులు బోర్డు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. మాజీ మంత్రి జీవన్ రెడ్డి సమస్యలు పరిష్కరించాలని ఎస్సీ ఎస్టీ చైర్మన్ వెంకటయ్య కు వినతిపత్రం అందజేశారు. అనంతరం రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ ,సభ్యులను జిల్లా అధికారులు, ఉద్యోగులు, వివిధ వర్గాల ప్రజలు ఘనంగా సన్మానించారు. అనంతరం బాబు జగ్జీవన్ రావ్ 118 వ జన్మదిన పురస్కరించు కొని పోస్టర్ ఆవిష్కరించారుఈ కార్యక్రమంలో ఎస్ పి అశోక్ కుమార్, ఆర్డీవో లు మధు సుధన్, జివాకర్ రెడ్డి, శ్రీనివాస్ , జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి రాజ్ కుమార్ డి.ఏ.సి.పిలు రఘు చందర్, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు



# అర్హులైన ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డు జారీ చేయాలి

## అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ రేషన్ కార్డుల జారీ పై టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించిన అదనపు కలెక్టర్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

అర్హులైన ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డు జారీ చేయాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ రేషన్ కార్డుల జారీ పై సంబంధిత అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ లో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మన జిల్లాలో ప్రజాపాలన, మీ సేవా, ఇతర మార్గాల ద్వారా రేషన్ కార్డుల జారీ కోసం వచ్చిన 30 వేల 977 దరఖాస్తులను ఆన్ లైన్ లో ఎంటర్ చేయడం జరిగిందని అన్నారు. రేషన్ కార్డు దరఖాస్తుల పై క్షేత్ర స్థాయిలో విచారణ ప్రారంభించాలని అన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ఆధారంగా తయారుచేసిన రేషన్ కార్డు లేని కుటుంబాల జాబితాను జిల్లా కలెక్టర్ లకు పంపారని, మనకు వచ్చిన దరఖాస్తులను స్క్రూటినీ చేసి అర్హులైన వారితో ముసాయిదా జాబితా రూపొందించాలన్నారు . గ్రామస్తుల నుంచి అభ్యంతరాలు తీసుకుని వాటిని పరిష్కరించి తుది జాబితా గ్రామసభల ద్వారా ఆమోదింప చేసుకుని రేషన్ కార్డు జారీ చేయాలని అన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఆహార భద్రత



కార్డు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. రేషన్ కార్డులో మార్పులు చేర్పులకు అవకాశం ఇవ్వాలని అదనపు కలెక్టర్ తెలిపారు. రేషన్ కార్డుల జారీ కోసం వచ్చిన దరఖాస్తుల ధ్రువీకరణ ప్రక్రియ వెంటనే ప్రారంభించి, ప్రభుత్వ మార్గదర్శకాలు ప్రకారం అర్హులను మాత్రమే ఎంపిక చేయాలని అనర్హులకు ఎట్టి పరిస్థితుల్లో రేషన్ కార్డు జారీ కావద్దని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారి రాధా భాయి, డి.సి.ఎస్.ఓ. వసంత లక్ష్మి , అన్ని మండలాల తహసిల్దార్లు, సంబంధిత ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# యువకుడు ఆత్మహత్య

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త

జిల్లా కేంద్రంలోని అంబికా నగర్ కు చెందిన చింతకుంట దుర్గా ప్రసాద్(25) అనే వ్యక్తి ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఇటీవల డిగ్రీ పూర్తి చేసి పై చదువులకు, గ్రూప్ పరీక్షలకు సన్నద్ధం అవుతున్నాడని తెలిపిన తండ్రి శ్రీనివాస్ తెలిపాడు. ఇటీవల జరిగిన ఉద్యోగ పరీక్షలకు కూడ హాజరైనాడని తెలిపాడు. మృతునికి తల్లి లత, శ్రీనివాస్ అన్న రాజులు వున్నారు. ఈ సంఘటన పై పోలీసులు కేస్ నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. బోరున విలపిస్తున్న కుటుంబ సభ్యులు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న పోలీసులు.

# చల్లటి త్రాగేనీటి కొరకు కాలి కుండలు

ప్రభాత వార్త వీర్నపల్లి

మండలంలోని గర్జనపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహం బస్టాండ్ ఆవరణలో గర్జనపల్లి గ్రామ పంచాయతీ వారు ప్రయాణికులు పాదాచారుల కొరకు ఎండ వేడిలో వచ్చిన వారి దాహార్తి తీర్చడం కోసం ఏర్పాటు చేసిన చలివేంద్రంలో రెండు రోజులకే కాలి కుండలు దర్శనం ఇస్తున్నాయి ఇప్పటికైనా గ్రామపంచాయతీ కార్యాలయం వారు చలివేంద్రం ద్వారా ప్రజలకు చల్లటి త్రాగునీరు అందించాలని గ్రామ ప్రజలు పాదాచారులు కోరుతున్నారు

# ముదిరాజ్ ఆత్మీయ సమ్మేళనం విజయవంతం

## ముదిరాజులను డి నుంచి ఏ గ్రూపులోకి మార్చాలి

.ముస్తాబాద్ ఏప్రిల్ 04 ప్రభాతవార్తాజన్న

సిరిసిల్ల జిల్లా : ముస్తాబాద్ మండల కేంద్రంలోని ముదిరాజ్ సంక్షేమ సంఘం శాఖ ఆధ్వర్యంలో ముదిరాజ్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం మాతృశ్రీ గార్డెన్ లో అంగరంగ వైభవంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముదిరాజ్ నీలం మధు మెదక్ ఎంపీ కంటెంట్.హాజరై రాష్ట్ర జిల్లా ముదిరాజ్ సభ్యులు. సావిత్రి జ్యోతిరావు పూలే చిత్రపటాలకు పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముదిరాజ్ అందరు కలిసి తెలంగాణ దేశం కోసం పోరాడిన సమరయోధులు అంబేద్కర్. రాజీవ్ గాంధీ.స్వామి వివేకానంద తెలంగాణ తల్లి. సాకలి ఐలమ్మ వివిధ విగ్రహాలకు పూలమాల వెలిసి. జై ముదిరాజ్ అంటూ రాలి నిర్వహించారు.. ఈ సందర్భంగా ముదిరాజ్ సభ్యులు మాట్లాడుతూ...ముదిరాజ్ కులానికి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు కేటాయిస్తున్నట్లుగానే ప్రత్యేక పథకాన్ని ప్రకటించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ముదిరాజ్‌లకు సీట్లు కేటాయించాలన్నారు. ముదిరాజులకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని



కోరారు. రాష్ట్రంలో 70లక్షల జనాభా ఉన్న ముదిరాజ్‌లను పలుపార్టీలు చిన్నచూపు చూస్తున్నాయన్నారు. ముదిరాజ్‌లను డీ నుంచి ఏ గ్రూపులోకి మార్చాలని డిమాండ్ చేశారు. ముదిరాజ్‌ల హక్కుల సాధనకు పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంక్షేమ శాఖ సంఘం నాయకులు రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మండల నాయకులు.. కుల బాంధవులు గ్రామ శాఖ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సీతారాముల ఆశీస్సులు ప్రజ లపై ఉండాలి

ఇల్లంతకుంట,ప్రభాత వాం

సీతారాముల ఆశీస్సులు మండల ప్రజలపై ఉండాలని రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వి హనుమంతరావు పేర్కొన్నారు. మండలంలోని రామోజీపేటలో ఉన్న శ్రీ సీతారాముల ఆలయాన్ని శుక్రవారం దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కళ్యాణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా భక్తుల సంఖ్య పెరుగుతుందని తెలిపారు. దేవుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని మొక్కులు తీర్చుకున్నానని అన్నారు. రామరాజ్యం కావాలని, సామాజిక న్యాయం కావాలని రాహుల్ గాంధీ కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు భారత్ జోడో యాత్ర చేశారన్నా రు. ఎస్సీ, బీసీ, మైనారిటీలకు న్యాయం జరగాలని రాహుల్ గాంధీ ఆకాంక్షి ంచారన్నారు. రాహుల్ గాంధీ ఆశయాన్ని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నెరవేర్చాలని ఆకాంక్షి ంచారు. బీసీ కులగణన ఒక చారిత్రాత్మక నిర్ణయం అన్నారు. లోకల్ బాడి ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని సూచించారు. అన్నీ రాష్ట్రాల్లో తిరుగుతూ కులగణన కోసం పోరాడుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిపాశం రాజేందర్ రెడ్డి, పీసీసీ కో ఆర్డినేటర్ సంగీతం శ్రీనివాస్, పీసీసీ నాయకుడు గంప మహేందర్, సిరిసిల్ల పద్మశాలి సంఘం అధ్యక్షుడు గోలి రామ్మోహన్, కేశవ్, ఏఎంసి డైరెక్టర్ కేతిరెడ్డి వెంకట్ రెడ్డి ఉన్నారు.

# లబ్ధిదారులకు సబ్సిడీ విడుదల చేయాలి

## బీఎస్పీ మండల అధ్యక్షులు గజ్జెల ప్రశాంత్

వీర్నపల్లి ప్రభాత వార్త

గత 202021 వ వార్షిక సంవత్సరం నుంచి వీర్నపల్లి మండల వ్యాప్తంగా పెండింగు లో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కార్పొరేషన్ , ట్రైకార్ నిధులు విడుదల చేయాలని బీఎస్పీ మండల అధ్యక్షులు గజ్జెల ప్రశాంత్ శుక్రవారం రోజు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వమని చెప్పుకుంటూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఎస్సీ,ఎస్టీ,బిసి,మైనారిటీ లను పట్టించుకున్న దాఖలే లేవన్నారు గత ప్రభుత్వం మీద కక్ష గట్టినట్టు అప్పటి లబ్దిదారులకు మొండి చెయ్యి చూపడం సరైన పద్ధతి కాదని అన్నారు. ఒక వైపు ప్రజా సంక్షేమం అంటూనే ప్రజలకు ఒరగ బెట్టింది ఏమి లేదాని అన్నారు గత ప్రభుత్వం దగా చేస్తే ఈ ప్రభుత్వం న్యాయం చేస్తాదేమో అనుకుంటే ఇంకా దగా చేసిందాని అన్నారు. 202021 ఆర్థిక సంవత్సరం నుంచి వివిధ కార్పొరేషన్ల ద్వారా గ్రౌండింగ్



పూర్తి చేసి వారికి నియామక పత్రాలు జారీ చేశారు. అటు వైపు బ్యాంక్ వారు కూడా కన్సెంట్ లెటర్ ఇచ్చారు కూడా ప్రస్తుతము అన్ని రకాల కోర్పోరేషన్లు కలిపి తీసుకువచ్చిన రాజీవ్ యువ వికాసం ఒకవైపు ఆహ్వానించదగ్గదే అయినప్పటికీ పాత బకాయిల ఉన్న వారి యొక్క అప్లికేషన్లు రిజెక్ట్ చేయడం సరికాదు అని అన్నారు వెంటనే బకాయిలు విడుదల చేసి నిరుద్యోగ యువతను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నియోజక వర్గ కార్యదర్శి ఇసంపల్లి కొమురయ్య, గిరిజన నాయకుడు బానోత్ ప్రవీణ్ నాయక్, మాట్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటికి రోడ్డెక్కిన కాలనీవాసులు

గంభీరావుపేట, ప్రభాతవార

:తాగునీటి సౌకర్యం కల్పించాలని కోరుతూ గంభీరావుపేట మండల కేంద్రంలోని 9వ వార్డు కాలనీ వాసులు శుక్రవారం రోడ్డెక్కి ఖాళీ బిందెలతో ధర్నా నిర్వ హించారు. గత కొద్దిరోజులుగా మిషన్ భగీరథ నీరు రాకపోవడం, మరోవైపు కాలనీలో బోరు పనిచేయక పోవడంతో పలు అవస్థలు పడుతున్నట్లు పలువురు మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీలో నీరు రావడంలేదని పలుమార్లు పంచాయతీ సిబ్బందికి విన్నవించిన తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని వారి తీరుపై మండిపడ్డారు. ఎండలు మండుతున్న దృశ్య తక్షణము కాలనీలో తాగునీటి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న స్థానిక పోలీస్ సిబ్బంది సమస్య పరిష్కారానికి అధికారుల దృష్టికి తీసుకెళ్తామని కాలనీవాసులు శాంతింప చేశారు. విషయం తెలుసుకున్న పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్ సంఘటన స్థలానికి చేరుకొని మంచినీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాలనీకి చెందిన పలువురు మహిళలు పాల్గొన్నారు.

# జాబ్ మేళాలో 45 మంది ఎంపిక

గంభీరావుపేట,ప్రభాతవార్త

:గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన జాబ్ మేళాలో 45 మంది విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ విజయలక్ష్మి తెలిపారు. మ్యాజిక్ బస్సు వారి సౌజన్యంతో మెగా జాబ్ మేళా నిర్వహించినట్లు వెల్లడించారు. క్వెస్ కార్పొరేషన్ క్యాప్ స్టాన్, ముత్తూట్ ఫైనాన్స్, టెక్ మహేంద్ర కంపెనీలకు చెందిన ప్రతినిధులు ఇంటర్వ్యూ నిర్వహించినట్లు వెల్లడించారు. జాబ్ మేళా లో కళాశాలకు చెందిన 120 మందికి పైగా విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు వివిధ కంపెనీలకు చెందిన ప్రతినిధులు బి. సంపత్, జి.నరేష్, సిహెచ్. రమేష్ మరియు రమేష్ ఇంటర్వ్యూస్ నిర్వహించారు. ఇంటర్వ్యూలలో 45 మందిని సెలెక్ట్ చేసి నియామక పత్రాలని అందజేశారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రభాకర్, ధర్మపురి, వాణి, డాక్టర్ ఆంజనేయులు, డాక్టర్.ఆదివిష్ణు,మనోహర్, శ్రీనివాస్, డాక్టర్. బిక్షమయ్య , కృష్ణ ప్రసాద్,మహేష్, శైలజ, దీపిక, భార్గవి, మహేష్, జగన్నాథం బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



# పురుడు పోసిన 108 సిబ్బంది తల్లి బిడ్డ క్షేమం

. ముస్తాబాద్ ఏప్రిల్ 04 ప్రభాత వార్త

ముస్తాబాద్ మండలం నామపూర్ గ్రామానికి చెందిన స్రవంతి గర్భిణి పురిటి నొప్పులు రాగా ఆశా వర్కర్ గంగవ్వ 108 కు ఫోన్ చేయగా హుటా హుటిన 108 అంబులెన్స్ లో సిరిసిల్ల ఏరియా ఆస్పత్రికి తరలించే క్రమంలో వెంకటాపూర్ మార్గ మధ్యలో గర్భిణి పురిటి నొప్పులు ఎక్కువ రావడం వలన ప్రధాన



రహదారి పైన ప్రక్కన ఆపి ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ మహేష్ ఆశ వర్కర్ డెలివరీ చేయగా తల్లి బిడ్డ ఇద్దరు క్షేమంగా ఉన్నారు స్రవంతి మగ బిడ్డకి జన్మనిచ్చింది. 108 సిబ్బందిని ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ మహేష్ వైద్యులు కుటుంబ సభ్యులు అభినందించారుఈ కార్యక్రమంలో పైలెట్ మహేష్ ఆశా వర్కర్ గంగవ్వ. సిబ్బంది ఉన్నారు

## స్వాతంత్ర సమరయోధుడు తానిపర్తి కాంతారావు మృతి

### సంతాపం తెలిపిన పలువురు

ప్రభాతవార్త ఎలిగేడు

దేశ స్వాతంత్రం కోసం పోరాడిన స్వాతంత్ర సమరయోధుడు ఎలిగేడు మండలం సుల్తాన్పూర్ గ్రామానికి చెందిన తానిపర్తి కాంతారావు శతాధిక వృద్ధుడు శుక్రవారం మృతి చెందాడు ఈ సందర్భంగా పలువురు సంతాపం వ్యక్తం చేసి నివాళులర్పించారు అనంతరం పలువురు మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటం అనంతరం సుల్తాన్పూర్ గ్రామంలో 25 సంవత్సరాలు సర్పంచిగా పనిచేసి గ్రామాన్ని అభివృద్ధి దిశగా నడిపిన కాంతారావు సేవలను పలువురు కొని ఆడారు సుల్తాన్పూర్ జిల్లా పరిషత్ పాఠశాలకు కాంతారావు సర్పంచిగా ఉన్నప్పుడే పునాదిరాయి పడినట్లు గ్రామస్తులు తెలిపారు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించి మండల ప్రజలకు సుపరిచితుడు స్వాతంత్ర సమరయోధుల పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడిగా ఉంటూ స్వాతంత్ర సమరయోధుల సమస్యల పరిష్కారానికి కృషి చేశాడు అన్నారు శనివారం సుల్తాన్పూర్ గ్రామంలో అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు సుల్తాన్పూర్ మాజీ సర్పంచి హర్షణ పెల్లి వెంకటేశ్వరరావు మాజీ ఎంపీపీ తానిపర్తి స్రవంతి మోహన్రావులతో పాటు నాయకులు గ్రామస్తులు ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు

## ఎలిగేడులో అంతర్జాతీయ సహకార సంవత్సర ర్యాలీ

ప్రభాతవార్త ఎలిగేడు



అంతర్జాతీయ సహకార సంవత్సర అవగాహన ర్యాలీని శుక్రవారం ఎలిగేడు సహకార సంఘం చైర్మన్ గొప్పు విజయ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో సంఘ భవనం నుండి ఎలిగేడు అంబేడ్కర్ చౌరస్తా వరకు అవగాహన ర్యాలీని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సహకార సంఘం ద్వారా రైతులకు స్వల్పకాలిక దీర్ఘకాలిక రుణాలను అందిస్తూ రైతులకు వెన్నుదన్నుగా సహకార సంఘం ఉంటుందన్నారు సబ్సిడీ ద్వారా ఎరువులు పనిముట్లు అందించి రైతుల ఎదుగుదలకు సహకార సంఘాలు తోడ్పాటును అందిస్తున్నాయి అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి శ్రీ మాల మానిటరింగ్ అధికారి వెంకటేశ్వర్లు డైరెక్టర్లు ఏలేటి వెంకట్ రెడ్డి కనకయ్య సుధాకర్ రెడ్డి తిరుపతి గౌడ్ లతోపాటు సీఈవో లు విక్రమ్ రవీందర్ రెడ్డిలతో పాటు సిబ్బంది రైతులు పాల్గొన్నారు

## ఫాస్ట్ ట్రాకోర్టు ద్వారా నిందితులను శిక్షించాలి

ప్రభాత వార్త ఎలిగేడు:




ప్రేమించిన పాపానికి కక్షగట్టి ఎంతో భవిష్యత్తు ఉన్న ఎలిగేడు మండలం ముప్పిరి తోట గ్రామానికి చెందిన పూరెల్ల సాయికుమార్ గౌడును ఇదే గ్రామానికి చెందిన ముత్యం సదయ్య అత్యంత దారుణంగా గొడ్డలితో దాడి చేసి చంపడం అత్యంత హేయమైన చర్య అని కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి సావిత్రిబాయి పూలే మహిళా సంఘం తీవ్రంగా ఖండిస్తుందన్నారు శుక్రవారం ముప్పిరి తోటలో కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ నిందితులను ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి శిక్షి ంచాలన్నారు బాధిత కుటుంబానికి 50 లక్షల ప్రకటించాలని గత ప్రభుత్వంలో ఇలాంటి ఘటనలపై చర్యలు తీసుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా కఠిన చట్టం తెచ్చి కుల అహంకార ధన అహంకార హత్యలు జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో జే చక్రవర్తి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి గన్నారపు సరోజన సావిత్రిబాయి పూలే మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు చైతన్య భారతి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోవిందు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర మోహనకృష్ణ నాయకులు ఆరెపల్లి క్రాంతి వినోద్ కుమార్లు పాల్గొన్నారు

## రాచర్ల శంకర్ కుటుంబానికి 43 వేలు అందజేసిన మిత్రబృందం

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండల కేంద్రం లో ఇటీవల బ్రెయిన్ డెడ్ తో చనిపోయిన రాచర్ల శంకర్ కుటుంబ సభ్యులను తన ఎస్ ఎస్ సి 2001 2002 బ్యాచ్ మిత్రబృందం శంకర్ కుటుంబ సభ్యులను పరామర్శించి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించిన క్లాస్ మెంట్స్ ఈ సందర్భంగా తన క్లాస్మేట్స్ తమవంతు గా 43000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలోఎం సతీష్, ఐలి స్వామి, గోపతి మహేందర్, తీర్థాల తీర్థాల కుమార్ దాసరి రవీందర్, ఏంబాడీ రాజేష్, బుద్దే సతీష్ , ఎం సాయి, జి సీను ఆర్ రవి ఎస్ తిరుపతి పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న ఏఎస్ఐ సుధాకర్ ను సన్మానించిన ఎస్సై రమేష్

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండలం లోని పొత్కపల్లి పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐ సుధాకర్ బదిలీపై లక్షెట్టి పేటకు వెళ్తున్న సుధాకర్ను ఎస్సై దీకొండ రమేష్ ఘనంగా సన్మానించినారు ఈ సందర్భంగా ఎస్సై రమేష్ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ గా తన బాధ్యతలను చక్కగా నిర్వహించి ప్రజలకు ఎంతో చనువుగా మెదిలి న వ్యక్తి సుధాకర్ అని వారిని కొనియాడారు ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఐ లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం

### ప్రభుత్వ విప్ అడ్లూరి

గొల్లపల్లి ప్రభాతవార్త :



గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. మండలంలోని వెనుగుమట్ల ,బొంకూర్ గ్రామాల సరిహద్దులో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి వెళ్లటానికి ఎంఎన్ఆర్ఇజిఎస్ పథకం నిధులు 30 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు రోడ్డును శుక్రవారం రోజున ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయానికి వెళ్లడానికి అలాగే ఒక గ్రామం నుండి గ్రామానికి వెళ్లడానికి రహదారి సరిగా లేకపోవడంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడ్డారని వారి ఇబ్బందులను గమనించి సీసీ రోడ్డును మంజూరు చేయడం జరిగిందన్నారు.పల్లెలను అభివృద్ధి చేయడం తోపాటు ప్రజా సంక్షేమానికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. అనంతరం శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్నారు వారికి ఆలయ కమిటీ సభ్యులు ,అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు అనంతరం ఆలయంలో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలు అందజేసి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ భీమ సంతోష్ ,వైస్ చైర్మన్, పురపాటి రాజిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షులు ఎల్లాల రాంగోపాల్ రెడ్డి,నాయకులు రాజేశ్వరరావు, మాజీ సర్పంచులు చిర్ర గంగాధర్,రెవెల్ల సత్తయ్య,సరసాని తిరుపతి రెడ్డి,సతీష్,శ్రీనివాసరావు,మాజీ ఉప సర్పంచ్ ఆవునూరు శ్రీధర్, ఎల్లాల లింగారెడ్డి, ముల్కల శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## జగిత్యాల మానస స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో "వైబ్రన్స్ 2కే 25"

### దేశభక్తికి అద్దం పట్టిన సాంస్కృతిక ఉత్సవం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రముఖ విద్యాసంస్థ మానస స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన వార్షిక సాంస్కృతిక మహోత్సవం 'వైబ్రాన్స్ 2కే 25" ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం లో విద్యార్థుల సాంస్కృతిక ప్రతిభను ప్రతిబింబించడమే కాకుండా, సంప్రదాయాలకు, దేశభక్తికి అంకితమై ఉండి, వేలాదిమంది ప్రేక్షకులను అలరించింది.ఈ వేడుక లో చిన్నారులు ప్రదర్శించిన శాస్త్రీయ సంగీతం !! శ్లోక స్తుతి ప్రేక్షకులను భావావేశంలో ముంచెత్తింది. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన జనపద నృత్యాలు గ్రామీణ తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించాయి. దేశాన్ని ప్రేమించే భావనను నింపే ఆర్మీ స్టైల్ నృత్యాలు ప్రేక్షకుల హృదయాలను హత్తుకున్నాయి...ప్రత్యేక ఆకర్షణలు:.. ..పులి వేషధారణతో, ....డప్పు చప్పుల.. మధ్య ఆకట్టుకునే ప్రదర్శన ..పోతరాజు విన్యాసాలతో కూడిన ఎల్లమ్మ నృత్యం.. – ఆధ్యాత్మిక ఉత్సాహానికి ప్రతిరూపం ..కొయ గీతాలు, ....లంబాడి నృత్యాలు.. – గిరిజన జీవన శైలిని ప్రతిబింబించిన అద్భుత ప్రదర్శనలు ..వెస్టర్న్ డాన్స్ లు.. – ఆధునికతను చాటిచెప్పిన ఆకర్షణీయ ప్రదర్శనలు ప్రతి ప్రదర్శన శ్రమ, నైపుణ్యం, మరియు సంకల్పానికి అద్దం వేసింది. విద్యార్థులు తాము ఎంతగానో అభివృద్ధి చెందారని ఈ కార్యక్రమం ద్వారా రుజువైంది.పాఠశాల ప్రిన్సిపాల్ రజితరావు మాట్లాడుతూ..."వైబ్రన్స్ 2కే 25 మాదిరి సాంస్కృతిక కార్యక్రమాలు పిల్లల్లో సృజనాత్మకతను, బహుళ అభివృద్ధిని ప్రోత్సహిస్తాయి. విద్యతో పాటు వారు తమ సంస్కృతిని అర్థం చేసుకొని, ప్రపంచ స్థాయిలో తమ కీర్తిని చాటుకునేలా తయారవుతారు. మా టీచర్లు, విద్యార్థులు, మరియు వారి తల్లిదండ్రులకు ప్రత్యేక ధన్యవాదాలు," అని తెలిపారు. "వైబ్రేన్స్ 2కే 25" విజయవంతంగా ముగిసింది – ఒక స్ఫూర్తిదాయక అనుభూతిగా మిగిలిపోయింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ఛైర్మన్ మంజుల రామదేవి, ప్రిన్సిపాల్ రాజితారావు, డైరెక్టర్లు శ్రీధర్ రావు, హరిచరణ్ రావు, మోనికా రావు, సుమన్ రావు మరియు సీనియర్ పాత్రికేయుడు సిరిసిల్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## నిర్దేశిత లక్ష్యాలను సమష్టి కృషితో సాధించాం

### సిహెచ్‌పి, బేస్ వర్క్‌షాప్ ఉద్యోగులను అభినందనలు

### సింగరేణి ఆర్జీ 3 జిఎం నరేంద్ర సుధాకర రావు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:

నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సమష్టి కృషితో సాధించామని ఆర్జీ 3 జిఎం నరేంద్ర సుధాకర రావు అన్నారు. 202425 ఆర్థిక సంవత్సరానికి గాను ఆర్జీ 3 ఏరియాకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించిన సందర్భంగా శుక్రవారం ఓసిపి 1 ఉపరితల గనిలోని సిహెచ్‌పి, బేస్ వర్క్ షాప్‌లలో ఏర్పాటు చేసిన అభినందన సభకు జిఎం ముఖ్య అతిథిగా హాజరై అధికారులకు, ఉద్యోగులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 202425 ఆర్థిక సంవత్సరానికి యాజమాన్యం ఆర్జీ 3 ఏరియాకు నిర్దేశించిన 62.50 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యానికి గాను 104 శాతంతో 65.11 లక్షల టన్నుల బొగ్గును ఉత్పత్తి చేయడమే కాకుండా, 77.53 లక్షల టన్నుల బొగ్గును రవాణా చేసినందుకు, అలాగే ఒకే రోజు సుమారు 31 వేల టన్నుల బొగ్గును రవాణాచేసి రికార్డు సృష్టించినందుకు గాను సిహెచ్‌పి. అధికారులకు, ఉద్యోగులకు అభినందనలు తెలియజేశారు. వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా బొగ్గు రవాణా చేయడంలో సిహెచ్‌పి, ఉద్యోగులు కీలక పాత్ర పోషించారని అన్నారు.అనంతరం బేస్ వర్క్ షాప్‌లో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో మాట్లాడుతూ ఉత్పత్తి లక్ష్యాలను సాధించడంలో భాగంగా ఎప్పటికప్పుడూ భారీ యంత్రాలను మరమ్మతులు చేసి, అందుబాటులో ఉంచేందుకు కృషి చేసిన బేస్ వర్క్ షాప్ ఉద్యోగులకు అభినందనలు తెలియజేశారు. బొగ్గు ఉత్పత్తి చేయడంలో భారీ యంత్రాల వినియోగం, వాటిని మరమ్మతులు చేసి, అందుబాటులో ఉంచడం చాలా ముఖ్యమని అన్నారు. ఇందుకు కృషి చేసిన కాంట్రాక్టర్లకు, కాంట్రాక్ట్ ఉద్యోగులకు కూడా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్రారెడ్డి, కోట రవీందర్ రెడ్డి, డిజిఎం కాశీ విశ్వేశ్వర రావు, అధికారులు జివి సత్య నారాయణ, నజీర్ అహ్మద్, ఫిట్ సెక్రటరీలు జి.శ్రీనివాస్, కిషన్ నాయక్, పూర్ణాకర్, జె.దామోదర్ రావు తదితరులున్నారు.

# సీతారాముల కళ్యాణానికి ఆలయాల ముస్తాబు

## చలువ పందిళ్లు వేసి, విద్యుత్ దీపాల అలంకరణ

గొల్లపల్లి ప్రభాతవార్త :





శ్రీరామనవమి ని పురస్కరించుకుని ఈనెల ఆరవ తేది ఆదివారం నిర్వహించే సీతారాముల కళ్యాణ మహోత్సవానికి వేదికలను సిద్ధం చేసి అంగరంగ వైభవంగా కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించడానికి గొల్లపల్లి మండలంలోని ఆలయాలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ముస్తాబు చేశారు.మండల కేంద్రంలోని శ్రీ కళ్యాణ రామచంద్రస్వామి ఆలయం, రాఘవపట్నం కోదండ రామాలయం, భీమ్రాజ్ పల్లె శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయం, ఇస్రాజ్ పల్లె త్రికుటాలయం, మల్లన్న పేట రామాలయాల లో సీతారాముల కళ్యాణ మహోత్సవానికి ఏర్పాట్లు పూర్తి చేశారు.ఆలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు కళ్యాణ మహోత్సవానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా చలువ పందిళ్లు వేసి త్రాగునీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు ఆదివారం రోజున కళ్యాణ మహోత్సవం అనంతరం భక్తులకు దాతలచే అన్నదానం అందించనున్నారు.మండల కేంద్రంలోని శ్రీ కళ్యాణ రామచంద్రస్వామి ఆలయంలో సీతా రాముల కళ్యాణ మహోత్సవాన్ని ఐదు రోజులపాటు ఘనంగా నిర్వహిస్తారు ఆదివారం పుణ్యాహవాచనం అనంతరం అర్చకులు శ్రీ సత్యనారాయణ చార్యుల వేద మంత్రోచ్చారణ మధ్య సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహిస్తారు ఏడవ తేదీ నిత్యావనం , బలిహరణం ,తీర్థ ప్రసాదం,వేద సదస్సు నిర్వహిస్తారు, 8వ తేదీ ఎడ్లబండ్ల పోటీలు, 9వ తేదీ లక్షీ ్మ కుంకుమార్చన అనంతరం సీతారాముల ఉత్సవ విగ్రహాలతో గ్రామంలో శోభాయాత్ర నిర్వహిస్తారు, పదవ తేదీ నిత్య పూజలు ఉద్వాసన కార్యక్రమాలు నిర్వహించటంతో ఉత్సవాలు ముగు స్తాయి.గొల్లపల్లి లో ధ్వజస్తంభ పునః ప్రతిష్టమండల కేంద్రంలోని శ్రీ కళ్యాణ రామచంద్రస్వామి ఆలయం 1991లో గొల్లపల్లి మాజీ సర్పంచ్ ముస్కు రాజిరెడ్డి ఆధ్వర్యంలో ఆలయాన్ని నిర్మించగా ఆలయ ధ్వజస్తంభం శిథిలమవడంతో శుక్రవారం రోజున వేద పండితుల మంత్రోచ్చారణలతో ధ్వజస్తంభం పునః ప్రతిష్ట చేశారు అనంతరం హోమం నిర్వహించి భక్తులకు అన్నదానం చేశారు. పునః ప్రతిష్ట,సీతారాముల కళ్యాణ మహోత్సవానికి భక్తులు పెద్ద ఎత్తున విరాళాలు అందజేసి ఆలయ అభివృద్ధికి సహకరిస్తున్నారు. దాతలకు ఆలయ ధర్మకర్త అనంతుల భూమయ్య అభివృద్ధి కమిటీ సభ్యులు,గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. బింరాజపల్లి లో మొదటి సారి సీతారాముల కల్యాణం మొదటిసారి నిర్వహిస్తుండగా బి బి కే ట్రస్ట్ ఆధ్వర్యంలో సనాతన ధర్మ ప్రచారకురాలు డాక్టర్ శిల్పాదీదీ చే భక్తులకు ప్రవచనాలు వినిపిం చనున్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రామాలయంలో శిల్పా దీదీ వాల్ పోస్టర్ ను గొల్లపల్లి ఎస్ఐ సతీష్ చేతుల మీదుగా ఆవిష్కరించారు ప్రవచనాలను మారుమూల ప్రాంతాలకు విస్తరించేలా చేసే అవకాశం దొరకడం అదృష్టంగా భావిస్తున్నానని బి బి కే ట్రస్ట్ చైర్మన్ బొమ్మెన కుమార్ అన్నారు.

## తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ సెక్రటరీ గా బోగోజీ ముకేశ్ ఖన్నా నియామకం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్‌సెక్రటరీగా నియమిం చినట్లు ఆల్ ఇండియా కాంగ్రెస్ సేవదల్ చీఫ్ ఆర్గనైజర్ లాల్జీ దేశాయ్ శుక్రవారం ప్రకటనలు పేర్కొన్నారు2007నుండి కాంగ్రెస్ విద్యార్థి విభాగం ఎన్ ఎస్ యు ఐ నుండి గుర్తింపు జగిత్యాల నుండి కాంగ్రెస్ లో రాష్ట్ర స్థాయి పదవి వరించడంతో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు వర్షం వ్యక్తం చేస్తున్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు

చందుర్తి ఏప్రిల్ 3 ప్రభాతవార్త:



ప్రభాతవా సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అలాగే గంజాయి, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు అన్నారు,చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామంలో శుక్రవారం రాత్రి పోలీస్ మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామంలోని శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు, యువత గంజాయికి దూరంగా ఉండాలన్నారు, రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలన్నారు, మైనర్లకు వాహనాలు ఇస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు, వాహనాలు నడిపేవారు తప్పకుండా డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్ ధరించాలన్నారు, గ్రామాల్లో ఏమైనా నేరాలు జరిగితే డయల్ 100 కు ఫోన్ చేయాలన్నారు, ఈ కార్యక్రమంలో ఎస్సై అంజయ్య పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అగ్గి తెగులు నివారణకు చర్యలు తీసుకోవాలి

చందుర్తి, ఏప్రిల్ :4 ప్రభాతవార్త:



వరి పంటలో అగ్గి తెగులు నివారణకు రైతులు చర్యలు తీసుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారి రమ్య అన్నారు. చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో వరి పంట పొలాలను వ్యవసాయ విస్తరణ అధికారి రమ్య శుక్రవారం సందర్శించారు. ఈ సందర్బంగా వరిలో అగ్గి తెగులు ఉధృతిని గమనించి, వెన్నులు వేసే దశలో ఈ తెగులు ఆశించినట్లయితే తెగులు లక్షణాలు కంకుల మెడలపై కనిపిస్తాయన్నారు. గొలుసు మెడపై నల్లటి మచ్చలు ఏర్పడి ఆ తర్వాత ఎండిపోవటం వలన కంకులు విరిగిపోయి వ్రేలాడుతుంటాయన్నారు. ఈ దశలో వెన్నులోని గింజలు తాలుగ మారుతాయని, తెగులు నివారణకు ఐసోప్రోథయోలిన్ 320 మి. లీ ఎకరానికి లేదా మిశ్రమ శిలీంధ్ర నాశినిలైన టెబ్యుకొనజోల్ + ట్రైఫ్లాక్సీస్ట్రోబిన్ 80 గ్రాములు ఎకరానికి లేదా అజాక్సీస్ట్రోబిన్ +టెబ్యుకొనజోల్ 200 మి. లీ పిచికారీ చేయాలన్నారు. తెగులు ఉధృతి అధికంగా ఉన్నట్లయితే మందు మార్పు చేసి 7నుండి 10రోజుల వ్యవధిలో రెండవ సారి పిచికారీ చేయాలని సూచించారు.

## నాగం పేటలో సన్న బియ్యం పథకం ప్రారంభం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్య పథకాన్ని శుక్రవారం గంభీరావుపేట మండలం నాగంపేట గ్రామంలో ప్రారంభించారు. గ్రామీణ ప్రాంత నిరుపేదలకు సన్నబియ్యము అందించాలని లక్ష ్యంతో ప్రతి ఒక్కరికి సన్నబియ్యము పంపిణీ చేస్తున్నట్లు పలువురు నాయకులు ఈ సందర్భంగా తెలిపారు. దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వము సన్న బియ్యము పంపిణీ చేయడం చరిత్రత్మకమని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మేర్గు నాగభూషణం, గ్రామ అధ్యక్షుడు పుల్లూరి సంతోష్, పార్టీ సీనియర్ నాయకులు గద్దల గణేష్, నర్ర తిరుపతి రెడ్డి, మద్దుల ఎల్లారెడ్డి, నర్రా పద్మరెడ్డి, శనిగరపు రమేష్, రేషన్ డీలర్ నర్ర రాజురెడ్డి, నాగుల సాయికృష్ణ, పొందుర్థి సత్యం, కొంగరి రాజు లతోపాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు. అదేవిధంగా మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో సన్నబియ్య పథకాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ, తహసిల్దార్ మారుతి రెడ్డిలు కలిసి ప్రారంభించారు.

## ప్రజలకు వ్యాధులపై అవగాహన కల్పించాలి

చందుర్తి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:



ప్రజలకు వ్యాధులపై అవగాహన కల్పించాలి రాష్ట్ర ఎన్ సిడీ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డాక్టర్ సత్యేంద్రనాథ్ అన్నారు. చందుర్తి మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ రజిత ఆధ్వర్యంలో డాక్టర్ సత్యేంద్రనాథ్ ఎన్సిడి ప్రోగ్రాం ను శుక్రవారం ఆకస్మికగా తనిఖీ చేసి, వైద్య సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించినారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రొమ్ము క్యాన్సరు, ఓరల్ క్యాన్సరు, గర్భాశయ క్యాన్సర్లు, రక్తపోటు, మధుమేహం, గుండె సంబంధిత వ్యాధులపై అవగాహన కల్పిస్తూ, 100!! లక్ష్యాలు సాధించాలన్నారు,ఈ కార్యక్రమంలో ఎన్సిడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ సంపత్ కుమార్, సి హెచ్ ఓ లు సత్యనారాయణ, బాలచంద్రం, వైద్యాధికారి వేదా చారి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## వరంగల్ 2 డిపోలో కార్మికులకు మజ్జిగ, ఓఆర్ఎస్, టవల్స్ పంపిణీ

### వరంగల్ 2 డిపో మేనేజర్ వెల్దండి జ్యోత్స్న

ఏప్రిల్ 4, ప్రభాతవార్త హన్మకొండ టౌన్ :

వరంగల్ టు డిపోలో కార్మికులకు శుక్రవారం మజ్జిగ, ఓఆర్ఎస్, టవల్స్ పంపిణీ చేసినట్లు స్థానిక ప్రభాతవార్తకు డిపో మేనేజర్ వెల్దండి జ్యోత్స్న తెలియజేశారు. వేసవి కాలంలో ఎండలు తీవ్రంగా ఉన్నందున ముఖ్యంగా డ్రైవర్, కండక్టర్లు బస్సులలో విధులు విధులు నిర్వహిస్తున్న సందర్భంలో ఎండ దెబ్బ తగలకుండా వారికి ప్రతిరోజు మధ్యాహ్నం విధుల్లో ఉన్న డ్రైవర్ కండక్టర్లకి యాజమాన్యం ఆదేశాల ప్రకారం మజ్జిగ పంపిణీ చేస్తున్నామని తెలియజేశారు. అలాగే డి ఎం హెచ్ ఓ వారి ద్వారా డ్రైవర్ కండక్టర్ లకు ప్రతిరోజు ఓఆర్ఎస్ పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. అలాగే వరంగల్ టు డిపోలో కండక్టర్ గా పని చేస్తున్న సంపత్ తన కుమారుడు భూపాలపల్లి లో ఏ ఈ గా పనిచేస్తున్నందున అతని స్పాన్సర్ ద్వారా డిపోలోని కార్మికులందరికీ టవల్స్ పంపిణీ కూడా చేయడం జరిగిందని డిపో మేనేజర్ వెల్దండి జ్యోత్స్న తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ట్రాఫిక్ జోష్ణ తో పాటు ఏడీసీలు, సూపర్వైజర్లు, సెక్యూరిటీ సిబ్బంది, కండక్టర్లు, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.